ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 175 పేజీలు : 10+4 వెల : 6.50

29న హైదరాబాద్‌కు అమిత్‌షా రాక 2లో

డిజిపి కార్యాలయం ముట్టడించిన కానిస్టేబుల్ అభ్యర్థులు 3లో


సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లో జలమయమైన రోడ్లు

# తెలంగాణకు రెడ్ అలర్ట్

## వాయుగుండంగా అల్పపీడనం
## నేటి నుండి 3 రోజులు అత్యంత భారీ వర్షాలు

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** తెలంగాణకు వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన మరింత బలపడి వాయుగుండంగా మరింది. దీని ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు అతి భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఇందులో భాగంగా ఈ నెల 25, 26, 27 తేదీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు పడనున్ననేపథ్యంలో రెడ్ అలర్ట్‌ను ప్రకటించింది. ఇదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ నాగరత్న వెల్లడించారు. కాగా రాష్ట్రంలో వానలు దంచి కొడుతున్నాయి. తెలంగాణలోని పెద్దపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10.4 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను సగటున 13.2 మిల్లీ మీటర్లు నమోదైంది.

రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో 32.6 మిల్లీ మీటర్లు, ఆసిఫాబాద్‌లో 19.7 మిల్లీ మీటర్లు, మంచిర్యాలలో 61.3 మిల్లీ మీటర్లు, నిర్మల్‌లో 13.8 మిల్లీ మీటర్లు, జగిత్యాలలో 41 మిల్లీ మీటర్లు, పెద్దపల్లిలో 70.8 మిల్లీ మీటర్లు, భూపాలపల్లిలో 36.6 మిల్లీ మీటర్లు, కరీంనగర్‌లో 27 మిల్లీ మీటర్లు, సిరిసిల్లాలో 27.1 మిల్లీ మీటర్లు, వికారాబాద్‌లో 16.2 మిల్లీ మీటర్లు, ములుగు జిల్లాలో 18.5 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది.



## పార్లమెంట్‌ను కుదిపేస్తున్న మణిపూర్

### మళ్లీ ఉభయ సభలు వాయిదా

**న్యూఢిల్లీ, జులై24:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అంశంపై ప్రధాని ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తుండటంతో ఈ వర్షాకాల సమావేశాల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. దీనిపై చర్చకు తాము సిద్ధమేనని కేంద్రం ప్రకటించినప్పటికీ చర్చకు ముందే ప్రధాని ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. సోమవారం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే విపక్ష పార్టీలు లోక్‌సభలో ప్లకార్డులతో దర్శనమిచ్చాయి. ఇండియా ఫర్ మణిపుర్, మణిపుర్‌పై ప్రధాని ప్రకటన చేయాలి అంటూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనల మధ్యే ఉభయ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. రూల్ 176 కింద చర్చ జరపాలని 11 నోటీసులు, రూల్ ≫2

ఇక వీఆర్ఏలు

# ప్రభుత్వ ఉద్యోగులే

## వారందరికి పేస్కేల్ వర్తింపు

### జెఎసి నేతలకు ఉత్తర్వులు అందించిన సిఎం కెసిఆర్


సోమవారం సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై24:** తాతల తండ్రుల కాలం నుంచి తరతరాలుగా గ్రామాల్లో సహాయకులుగా పనిచేస్తున్న విఆర్ఏలకు పే స్కేలు అమలు పరుస్తూ,వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేస్తూ ఆదివారం నాడు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి సోమవారంనాడు సచివాలయంలో జీవో కాపీని విఆర్ఏల జేఏసీ నేతలకు అందజేశారు. ఫ్యూడల్ వ్యవస్థకు అవశేషంగా, ప్రజాకంటకంగా విఆర్ఏ వ్యవస్థ కొనసాగిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. గ్రామాల్లో తరతరలుగా,అతి తక్కువ జీతంతో రైతుల కల్లాల దగ్గర దానం అడుక్కునే పద్ధతిలో ఎన్నో తరాలుగా వీరంతా పని చేస్తూ వచ్చారని సిఎం తెలిపారు. మహారాష్ట్రలో కూడా చాలా తక్కువ జీతంతోని విఆర్ఏలు పనిచేస్తున్నారని మహారాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. విఆర్ఏల క్రమబద్ధీకరణను వీరంతా అభినందిస్తున్నారని సిఎం అన్నారు. ఈ సందర్భంగా కొత్త ఉద్యోగాలు చేపట్టనున్న విఆర్ఏల అందరికీ సిఎం శుభాభినందనలు తెలిపారు. 10వ తరగతి అర్హత కలిగిన వారు 10,317 మంది నీటిపారుదల,మిషన్ భగీరథ విభాగాల్లో పనిచేస్తారని,ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన 2,761 మంది రికార్డు అసిస్టెంట్ హోదాతో, డిగ్రీ ఆపై విద్యార్హత కలిగిన 3,680 మంది జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తారని సిఎం స్పష్టం చేశారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఈ పోస్టులకు అప్రూవల్ ఇచ్చిందని తెలిపారు. మరో కేటగిరీలో 3,797 మంది 61 సంవత్సరాలు దాటిన వారికి,వారు ఇంతకాలం సమాజానికి చేసిన సేవకుగాను, మానవీయ కోణంలో ఆలోచించి,వారు కొనసాగుతున్న క్వాలిఫికేషన్‌తోనే వారి పిల్లలకు ఉద్యోగాలిస్తామని సిఎం స్పష్టం చేశారు. విఆర్ఏల జేఏసీ ఎంత తొందరగా లిస్ట్ ఇస్తే అంత తొందరగా వారికి ఆర్డర్ లిస్తామని, ఈ ఆర్డర్‌లోనే ఈ విషయాలను పొందుపరిచినట్లు సిఎం తెలిపారు. 'వారు వారి పిల్లలను తీసుకొని వస్తే వారివిద్యార్హతలను బట్టి ప్రభుత్వం తదుపరి చర్యలు చేపడుతుంది. విఆర్ఏలు ఇకనుంచి పేస్కేల్ ఉద్యోగులు' అని సిఎం స్పష్టం చేశారు. మీరందరూ ఆయా డిపార్ట్‌మెంట్లలో మంచి పేరు తెచ్చుకోవాలని,ఇంకా చదవి ప్రమోషన్లు కూడా తెచ్చుకోవాలని కోరుతున్నానని సిఎం వారికి సూచించారు. మంత్రి కెటిఆర్ ఈ ప్రక్రియ తొందరగా పూర్తయ్యేలా, మీదగ్గరకు చేరేలా చొరవ తీసుకున్నందుకు కెటిఆర్ జన్మ దినం సందర్భంగా ఈ రోజు ఉత్తర్వులిస్తే బాగుంటుందని సూచించి, సిఎస్ శాంతికుమారి, రెవెన్యూ శాఖమ ప్రిన్సిపల్ సెక్రటనీ నవీన్ మిట్టల్ ఈ రోజే ఉత్తర్వులు వచ్చే విధంగా కృషి చేశారని సిఎం తెలిపారు. ఈ ప్రక్రయలో ఎలాంటి లీగల్ సమస్యలు తలె త్తకుండా జీవోను రూపొందించినందుకు వారికి సిఎం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**ఉత్తర్వులోని వివరాలు ఇవే..** విఆర్ఏ ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వ జారీచేసిన ఉత్తర్వులలో ఇవి పూర్తిగా సూపర్ న్యూమరరీ ఉద్యోగాలుగా పేర్కొన్నారు. వివిధ శాఖల్లో సర్ధుబాటు చేసిన ఉద్యోగులు పదవి విరమణ పొందడంతోనే ఆ పోస్టులు అబాలిష్ అవుతాయి. తెలంగాణలో మొత్తంగా 20,555 మంది విఆర్ఏ పనిచేస్తున్నారు. ఇందలో 61 ఏళ్ళు నిండిన 3,797కి వారి వారసులకు ఉపాధి కల్పిస్తారు. 16,758 మంది 61 ఏళ్ళ లోపువారిని 5,073 మందిని నీటిపారుదల శాఖలో లష్కర్లు, సహాకులుగా, ఎంఏయుడి లో 1,000 మందిని వార్డు ఆఫీసర్లు, మిషన్‌భగీరథ్‌లో పంపు ఆపరేటర్లుగా 3,372 మంది, రైతువేదికలో 2,600, ఆఫీస్ సబార్డినేట్స్‌గా1,700 మందిని అదే విధంగా పంచాయితీరాజ్, ఆరోగ్యశాఖ, గురుకులాలలో, ఉన్నత విద్య స్కూల్ ఎడ్యుకేషన్‌లలో 3,016 మందిని సర్ధుబాటు చేశారు. పదవ తరగతి లోపు విద్యార్హత కలిగిన వారికి 10,317 పోస్టులు క్రియేట్ చేశారు. వీరికి లాస్ట్‌గ్రేడ్ పేస్కేల్ రూ.19, 000-58,850 వర్తింపచేస్తారు. పది నుంచి ఇంటర్మీడియట్ లోపు విద్యార్హత కలిగిన వారు 2,761 మంది ఉన్నారు. వీరికి రికార్డు అసిస్టెంట్ రూ. 22,240-67,300 పేస్కేల్ ఇస్తారు. 3,680 మంది డిగ్రీ విద్యార్హత కలిగిన వారికి జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ రూ.24,280-72,850 పేస్కేల్ ఇస్తారు.

## బిజెపి మహాధర్నా వాయిదా

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** ఇందిరా పార్కు వద్ద బిజెపి మంగళవారం తలపెట్టిన మహాధర్నా వాయిదా పడింది. భారీ వర్షాల కారణంగా ధర్నాను వాయిదా వేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ తెలిపారు. తిరిగి ధర్నాను ఎప్పుడు నిర్వహించేది అతి త్వరలో ప్రకటిస్తామన్నారు. రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు వద్ద చేపట్టిన బిజెపి మహా ధర్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. మంగళవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ధర్నా చేపట్టాలని బిజెపి నిర్ణయించింది కూడా. బిజెపి ధర్నాకు పోలీసులు అనుమతి ఇచ్చేందుకు నిరాకరించారు. దీంతో బిజెపి నేతలు సోమవారం హైకోర్టులో లంచన్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి అత్యవసర విచారణ జరిపారు. విచారణ అనంతరం ఇందిరా పార్కు వద్ద మంగళవారం బిజెపి చేపట్టనున్న ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇతరులు ధర్నాలు చేస్తే అనుమతి ఇస్తున్నారు. కానీ బిజెపి ధర్నాకు ఎందుకు అనుమతి ఇవ్వడంలేదని హైకోర్టు ప్రశ్నిం చింది. బిజెపి నేతలు ధర్నా ≫2

జంట నగరాలు మినహా

## బడి వేళల్లో మార్పులు



### ఉ.9.30 నుంచి సా.4.15 వరకు ప్రాథమిక పాఠశాలలు

### విద్యాశాఖ ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై24:** తెలంగాణలో పాఠశాలల పనివేళల్లో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది. పాఠశాలలు ఉదయం 9.30 గంటల నుంచి ప్రారంభమయ్యేలా మార్పులు తీసుకొచ్చింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం... ఇకపై ఉదయం 9.30 గంటల నుంచి 4.15 గంటల వరకు ప్రాథమిక పాఠశాలలు, ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు ఉన్నత పాఠశాలలు పనిచేయనున్నాయి. జంట నగరాల(హైదరాబాద్-సికింద్రాబాద్) పరిధిలో మినహా రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల వేళల్లో మార్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇందుకు సంబంధించిన ఉత్వర్వులను రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీఈవోలు,ఆర్‌జేడీఎస్‌లకు విద్యాశాఖ పంపించింది. వారి పరిధిలోని ఎంఈవోలు,హెడ్‌మాస్టర్లు,పాఠశాల యజమాన్యాలకు సమయాల్లో మార్పులకు సంబంధించిన సూచనలు చేయాలని విద్యాశాఖ అదేశించింది. పాఠశాలలు చేసిన మార్పులు తక్షణమే అమల్లోకి వస్తాయని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రంలోని పాఠశాలల సమయాల్లో కొన్ని మార్పులు చేయాలని గత కొంతకాలంగా పాఠశాల విద్యాశాఖ ఆలోచనలు చేస్తోంది. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, ఉన్నత పాఠశాలలు 9.30 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లో కొంత ముందుగా మొదలవుతాయి.ఎప్రాథమిక పాఠశాలల్లో చదివవేది చిన్నారులైనందున వారు ఉదయం త్వరగా నిద్ర లేవరు. అందువల్ల వారికి ఉదయం 9.30 గంటలకు తరగుతులకు మొదలు కావాలి. ఉన్నత పాఠశాలల్లో ఉండేది పెద్ద పిల్లలైనందున 9 గంటలకు మొదలు కావాలి. ప్రస్తుతం అందుకు విరుద్ధంగా బడి సమయాలు ఉన్నాయి' అని కొందరు ప్రజాప్రతినిధులు విద్యాశాఖ దృష్టికి తెచ్చారు. అందువల్ల అన్ని పాఠశాలలను ఉదయం 9.30 లేదా 9.45 గంటలకు ప్రారంభించాలని సూచించారు. ఈ క్రమంలో పాఠశాలల సమయాల్లో మార్పులు చేస్తూ తాజాగా రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ≫2

## 2 లక్షల ఎకరాల్లో పంట నష్టం



### వరద ముంపులో పొలాలు


### కొట్టుకు పోయిన వరి నాట్లు, పత్తి మొక్కలు

### పంట చేలల్లో బురద, ఇసుక మేటలు

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** రుతుపవనాలు, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు అన్నదాతలకు కన్నీటీని మిగుల్చుతున్నాయి. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వరద ముంపునకు గురయ్యాయని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. తెలంగాణలో ఇప్పటి వరకూ సుమారు 60 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. ప్రధానంగా మొక్కల దశలో ఉన్న పంటలు వర్షాలకు నీట మునగడంతో రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లడం, రిజర్వాయర్ల నుండి నీటిని విడుదల చేయడం, చెరువులు అలుగుపారడం వంటి వాటితో పంట పొలాలను వరద నీరు చుట్టుముట్టింది. కొన్ని చోట్ల కాలువలకు గండ్లు పడ్డాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని సంగారెడ్డి, ఆదిలాబాద్, వికారాబాద్, నారాయణ్‌పేట్, కామారెడ్డి, ఆసిఫాబాద్, మెదక్, సిద్దిపేట్, నిర్మల్ తదిర జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్నాయి. ఆయా జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరద నీటికి వివిధ ప్రాంతాల్లో వరి నాట్లు కాస్తా కొట్టుకుపోయాయి. చేలల్లో నీరు నిలిచి వరి, పత్తి, మిర్చి, సోయా, మొక్కజొన్న, కూరగాయలు తదితర మొక్కలు కుళ్లిపోతున్నాయి. కంది, సోయా చిక్కుడు చేలు నీటిపాలయ్యాయి. నదులు, వాగులు, వంకలు, చెరువులు, కుంటలకు ఆనుకుని ఉన్న వ్యవసాయ క్షేత్రాలు దెబ్బతిన్నాయి. అంతేకాకుండా వరద ప్రవాహానికి పంట పొలాల్లో ఇసుకు మేటలు వేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏకధాటిగా కురిసిన వర్షాలతో పంటల పొలాల్లో విత్తన విత్తనాలు సైతం వర్షాలకు కొట్టుకుపోయాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 70 వేల ఎకరాల్లో పత్తి, సోయా, పెసర, వరి, కూరగాయలు వంటి పంటలు వరద నీటి పాలయ్యాయి. పత్తి, సోయా, పెసర చేలు మునిగిపోవడంతో రైతులు పంట నష్టాలను అంచనా వేయాలని కోరుతున్నారు. ఇదే జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వరదలు పత్తి, సోయా మొక్కలను ప్రభావితం చేసేలా పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. ప్రధానంగా జిల్లాలోని ఇంద్రవెల్లి, నసూర్, గడేగూడ, ఆదిలాబాద్, కెరమెరి, జైనూర్, సిరికొండ, లింగపూర్, సిర్పూర్, బోత్ మండలాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ఉట్నూరు మండలం హీరాపూర్ పరిధిలో 200 ఎకరాల పత్తి, సోయా పంటలు నీట మునిగాయి. అలాగే భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలో సుమారు 20 వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానతో వాగులు, వంకలు పొర్లడంతో పెసర, కంది, సోయా, పత్తి తదితర పంటలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 25,900 ఎకరాల్లో వరి, పత్తి ≫2

పేపర్ లీక్ స్కాం నిందితులు

# 100 మంది పైనే!




### రెండో ఛార్జిషీటు దాఖలుకు సిట్ రెడీ
### సిట్ అధిపతి, డిసిపిల బదలీతో దర్యాప్తుపై ప్రభావం

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో రెండవ ఛార్జిషీట్ దాఖలు చేసేందుకు ఈ కేసును విచారిస్తున్న సిట్ సన్నద్ధమవుతోంది. ఈ కేసులో ఇప్పటికే మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసిన సిట్ ఆ తరువాత జరిగిన అరెస్టులు, వెలుగు చూసిన గోల్‌మాల్ కార్యకలాపాల నేపథ్యంలో రెండవ ఛార్జిషీట్‌పై ఆసక్తి నెలకొంది. అయితే ఇదే సమయంలో ఈ కేసును పర్యవేక్షిస్తున్న సిట్ అధిపతి నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఏ.ఆర్ శ్రీనివాస్‌తో పాటు ఆయనకు డిప్యూటీగా వున్న సిసిఎస్ డిసిపి శబరీష్‌ను సర్కారు ఇటీవలే బదిలీ చేయడంతో టిఎస్‌పిఎస్‌పి పేపర్ లీక్ స్కాంను తదుపరి ఎవరు విచారిస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. గత మార్చి నెలలో వెలుగు చూసిన ఈ స్కాంలో టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగులు ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డిలు కీలకంగా వ్యవహరించగా ఆ తరువాత వారితో సంబంధాలు కలిగివున్న కొందరు సర్కారు ఉద్యోగులు, బయటి వ్యక్తులు 90 మంది అరెస్టయ్యారు. ఈ కేసులో అరెస్టుల పర్వం ఇంకా కొనసాగుతూనే వుంది. తాజాగా ఇద్దరు దంపతులు లొంగిపోగా మరి కొందరు ≫2

డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం

# రాష్ట్రమంతా బిజెపి ధర్నాలు

**హైదరాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి నేతలు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా చేపట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. జోగులాంబ గద్వాలలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, నల్గొండ జిల్లాలో మురళీధర్, హనుమకొండలో ఈటల రాజేందర్, ఖమ్మంలో పొంగులేటి సుధాకర్, నారాయణపేటలో జితేందర్‌రెడ్డి, నిజామాబాద్‌లో ధర్మపురి అరవింద్, జనగామలో గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కామారెడ్డిలో రఘునందన్‌రావు, సంగారెడ్డిలో బాబు మోహన్, వికారాబాద్‌లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలు, సూర్యాపేటలో రవీందర్‌నాయక్, ≫2



సోమవారం స్వచ్ఛతా కార్యక్రమంలో భాగంగా సిద్దిపేటలోని ముర్కి కాలువలో చెత్తను తొలగిస్తున్న మంత్రి హరీష్‌రావు

# నాకన్నా దొడ్డుగా ఉన్నోళ్లు సిఎంలుగా పనిచేశారు

## ధరణి తీసేస్తే రైతుబంధు ఎలా జమ అవుతుంది?: సిఎం కెసిఆర్

## యాదాద్రిలో కాంగ్రెస్‌కు షాక్, కారెక్కిన అనిల్‌కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై24:** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి భారత్ రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్)లో చేరారు. సోమవారం ఉదయం భువనగిరి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఆయన కీలక సమావేశం ఏర్పాటు చేశారు. భువనగిరి నియోజకవర్గంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేస్తున్నది తప్పని అనిల్‌కుమార్‌రెడ్డి బహిరంగంగానే ఆరోపణలు చేశారు. తన అనుచరులతో సమావేశం నిర్వహించిన అనంతరం అనిల్‌కుమార్‌రెడ్డి నేరుగా ప్రగతి భవన్‌కు వెళ్లారు. అక్కడ సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. అనిల్‌కుమార్‌రెడ్డి చేరిక సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడారు. తెలంగాణలో రైతుల పరిస్థితి మెరుగుపడిందని చెప్పారు. ధరణి పోర్టల్ తెచ్చి భూములను డిజిటలైజేషన్ చేశామని వివరించారు. ధరణి ద్వారా యజమానులు మాత్రమే భూమి ఇతరులపైకి మార్చగలరన్నారు. అలాంటి ధరణిని తీసేస్తే రైతుబంధు నిధులు ఎలా జమ అవ్వాలి? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాకముందు విద్యుత్ లేక పొలాలు ఎండిపోయేవని సిఎం కెసిఆర్ గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేనివిధంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్నారు. 3 గంటల విద్యుత్ అంటే కాంగ్రెస్‌ను రైతులు తిట్టుకుంటున్నారని,24 గంటలు ఇస్తే ఎవరికి అవసరమైనప్పుడు వారు వాడుకుంటున్నారని చెప్పారు. అనేక అవమానాల తర్వాత తెలంగాణ సాధించామని, నా కన్నా దొడ్డుగా ఉన్నోళ్లు సిఎంలుగా పనిచేశారు. ఏనాడైనా వాళ్లు కరెంట్ గురించి ఆలోచించారా? మేము 24 గంటల కరెంట్ ఇస్తున్నాం అని చెప్పారు. 24 గంటల కరెంట్ ఇవ్వాలంటే విల్ పవర్ కావాలి అని చెప్పారు. రూ.80వేల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కడితే దాని బాకీ ఎప్పుడో తీరిపోయిందని ప్రస్తావించారు. ధరణి ద్వారా భూమి హక్కును మార్చే అధికారం ఎవరికీ ఉండదని, సమస్యలు ఉంటే ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనిల్‌కుమార్‌రెడ్డి రాజకీయ భవిష్యత్‌కు నాది జిమ్మేదారి అని సిఎం కెసిఆర్ హామీ ఇచ్చారు. అనిల్‌కుమార్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి చెరో పదవి తీసుకుని పనిచేయండని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం మూడు పంటలు పండుతున్నాయని, రోడ్డుకు ఇరువైపులా ధాన్యపు రాశులే కనిపిస్తున్నాయని, రాష్ట్రంలోని రైసు మిల్లులన్నీ ధాన్యంతో నిండిపోయాయన్నారు. రైతు బాగుంటేనే పదిమందికి అన్నం పెడతామన్నారు.

29న హైదరాబాద్‌కు

## అమిత్‌షా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై24:** కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 29న హైదరాబాద్ రానున్నారు. పార్టీలోని వివిధ విభాగాల నేతలతో ఆయన సమావేశం కానున్నారు. సంస్థాగత అంశాలపై సమీక్షించనున్నారు. కిషన్‌రెడ్డి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమిత్‌షా మొదటిసారి తెలంగాణకు వస్తున్నారు. ఈ ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఆయన పర్యటనను బిజెపి శ్రేణులు వినియోగించనున్నారు. మరోవైపు ఈనెల 29న జరిగే అమిత్ షా టూర్‌లో మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. ఖమ్మం బహిరంగ సభను రద్దు చేసుకుని.. అదే సమయంలో హైదరాబాద్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొనేలా షెడ్యూల్ మార్చారు. సీటీలో కొంత మంది మేధావులతో భేటీ కావాలని నిర్ణయించినట్లు సమాచారం.

## పంట నష్టం

>> తదితర పంటలు దెబ్బతిన్నట్లు అంచనా. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గత మూడు రోజులు నుండ కురుస్తున భారీ వర్షాలతో పంట పొలాలు నీట మునుగుతున్నాయి. ఈ జిల్లాల్లో దాదాపు 18 వేల ఎకరాల్లో వివిధ పంటలు నీటి పాలయ్యాయి. సంగారెడ్డి, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాల్లో కుండపోత వర్షాలకు దాదాపు 50 వేల ఎకరాల్లో వరి, పత్తి, మిరప, సోయాబీన్, కూరగాయల పంటలు నీట మునిగాయి.

## పోలవరానికి నిధులు విడుదల

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు తొలి దశలో మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అదనంగా రూ.12,911 కోట్లు విడుదల చేస్తున్నట్లు కేంద్ర జలశక్తి సహాయమంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. ఇందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం ఆమోదం తెలిపినట్లు తెలిపారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగా జవాబు ఇచ్చారు.పోలవం ప్రాజెక్ట్ తొలిదశ కింద చేపట్టిన నిర్మాణాల్లో మిగిలిన పనులు పూర్తి చేసి 41.15 మీటర్లువరకునీటినినిలువ చేసేందుకు రూ.10, 911.15కోట్లు, వరదల కారణంగా దెబ్బతిన్న నిర్మాణాల మరమ్మత్తులుకోసం మరో రూ.రెండు వేల కోట్లు విడుదల చేయడానికి తమకు అభ్యంతరం లేదని ఆర్థిక మంత్రిత్వశాఖలోని వ్యయ విభాగం గత జూన్ 5న తెలిపిందన్నారు.



సోమవారం మంచిర్యాలలో డబుల్‌బెడ్ రూం ఇళ్లకోసం ధర్నా చేస్తున్న బిజెపి కార్యకర్తలు

# రాష్ట్రమంతా బిజెపి ధర్నాలు

>> మంచిర్యాలలో రమేష్ రాథోడ్, భువనగిరి జిల్లాలో భూరనర్సయ్యగౌడ్, నిర్మల్‌లో మహేశ్వర్‌రెడ్డి, సిరిసిల్లాలో ఎన్‌వివిఎస్‌ఎస్ ప్రభాకర్, జయశంకర్‌భూపాలపల్లిలో రామకృష్ణారెడ్డిలు ధర్నాలలో పాల్గొన్నారు. మంగళవారం ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని, ఈకార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొంటారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు.

## బిజెపి మహాధర్నా వాయిదా

>> పేరుతో సచివాలయం ముట్టడించే అవకాశం ఉందన్ని ప్రభుత్వ తరుపున న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు. వెయ్యి మందికిపైగా ధర్నాకు వస్తున్నారని అందుకే అనుమతి ఇవ్వడం లేదని తెలిపారు. వెయ్యి మందిని కంట్రోల్ చేయకపోతే పోలీసులు ఎందుకు ఉన్నారంటూ న్యాయస్థానం ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసే ధర్నాలవల్ల లా అండ్ ఆర్డర్ సమస్యల రావడం లేదా అంటూ ప్రశ్నించింది. ఇరుపక్షాల వాదనలు హైకోర్టు షరతులతో కూడిన అనుమతిని మంజూరు చేసింది. 500 మందికి మాత్రమే ధర్నాలో పాల్గొనాలని సూచించింది.

ఈ మేరకు పోలీసులకు లిఃతపూర్వక హామి ఇవ్వాలని బిజెపికి హైకోర్టు సూచించింది. అదేవిధంగా ధర్నాకు హాజరయ్యే ముఖ్యనేతల వివరాలను పోలీసులకు సమర్పించాలని తెలిపిన ధర్మాసనం ర్యాలికి అనుమతి ఇవ్వాలని హైదరాబాద్‌కు సిపిని హైకోర్టు ఆదేశించింది. జూలై 20న బాటసింగారం డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించేందుకు వెళ్తున్న కేంద్ర మంత్రితో పాటు పలువురు నేతలను అడ్డుకున్నారని పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు. కేంద్ర మంత్రులు కూడా ధర్నాలో పాల్గొంటారని పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

## జంట నగరాలు మినహా బడి వేళల్లో మార్పులు

>>అధిక వర్షాలు కురవడంతో ఇప్పటికే ప్రభుత్వం స్కూల్‌కి ఆదివారంతో కలిసి నాలుగు రోజులు సెలవులు ఇచ్చింది. కాగా ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలను ఉదయం 9.00 బదులు 9.30 గంటలకు ప్రారంభించటం అశాస్త్రీయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షుడు కె.జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి అభిప్రాయపడ్డారు. పని వేళలు మార్చాలంటే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థులు,తల్లిదండ్రులు తదితర భాగస్వాములు(స్టేక్‌హోల్డర్స్) అభిప్రాయాలను సేకరించి నిర్ణయించాల్సి ఉందని పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన సందర్భంలో ఆ విధంగా చర్చించి నిర్ణయించిన ప్రస్తుత పనివేళలను ఏమాత్రం చర్చ లేకుండానే మార్పు చేయటం విచారకరమని పేర్కొన్నారు. ఈ మార్పు కొద్దిమంది ఉపాధ్యాయులకు ఉపయోగపడవచ్చునేమో కానీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు.




సోమవారం మేఘాలయ సిఎం ఆఫీస్‌పై జరిగిన రాళ్లదాడిలో గాయపడిన భద్రతా సిబ్బంది

# మేఘాలయ సిఎం ఆఫీస్‌పై రాళ్లదాడి

## భద్రతా సిబ్బందికి గాయాలు

**షిల్లాంగ్, జులై 24:** మేఘాలయ సిఎం కన్రాడ్ సంగ్మా కార్యాలయం వద్ద సోమవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తురాలో శీతాకాల రాజధాని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు ఆందోళనకారులు సిఎం కార్యాలయాన్ని ముట్టడించారు. నిరసన కారుల దాడిలో అయిదుగురు భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. సిఎం కన్రాడ్ సంగ్మా క్షేమంగానే ఉన్నారు. వందలాది మంది ఆందోళనకారులు రోడ్డును బ్లాక్ చేయడంతో ఆయనతో పాటు ఓ మంత్రి కార్యాలయంలోనే ఉండిపోయినట్లు సమాచారం. తురాలో శీతాకాల రాజధాని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గారో హిల్స్‌కు చెందిన పౌర సమాజ సంఘాలు నిరాహార దీక్ష చేపట్టాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు సాయంత్రం ముఖ్యమంత్రి కార్యాలయం వెలుపల వందలాది మంది గుమిగూడారు. ఆ సమయంలో కొందరు సిఎం కార్యాలయంపై రాళ్లు రువ్వడంతో ఘర్షణ మొదలైనట్లు సమాచారం. ఈ దాడిలో అయిదుగురు భద్రతా సిబ్బందికి గాయాలు కావడంతో వారిని సిఎం కార్యాలయంలోకి తీసుకెళ్లారు. ప్రస్తుతం అక్కడి పరిస్థితి అదుపులోనే ఉన్నప్పటికీ ఉద్రిక్తంగా ఉందని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు టియర్‌గ్యాస్ ప్రయోగించారు. ఈ హింసాత్మక ఘటనకు ముందు దాదాపు మూడు గంటలపాటు సిఎం సంగ్మా రాజధాని ఏర్పాటు అంశంపై పౌర సంఘాల ప్రతినిధులతో శాంతియుతంగా చర్చిస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అయితే రాళ్లు రువ్విన వ్యక్తులు పౌరసంఘాలతో సంబంధం లేనివారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆగస్టు 8 లేదా 9 తేదీల్లో షిల్లాంగ్‌లో చర్చలకు రావాలని పౌరసంఘాల ప్రతినిధులను సిఎం ఆహ్వానించారు.



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన ఎంపి బండి సంజయ్

# కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సంజయ్ భేటీ

**హైదరాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కరీంనగర్‌ఎంపి బండి సంజయ్ భేటి అయ్యారు. సోమవారం పార్లమెంటులోని హోంమంత్రి కార్యాలయంలో భేటి అయ్యారు. రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్ దిగిపోయినన తరువాత అమిత్ షాను బండి సంజయ్ కలవడం ఇదే తొలిసారి. కాగా ఈ భేటి ప్రాధాన్యత సంతరించుకుని ఈ భేటిలో రాష్ట్రానికి సంబంధించిన పలు రాజకీయాలను చర్చించుకున్నట్లు సమాచారం. తాజా రాజకీయ పరిణామాలను అమిత్‌షాకు సంజయ్ వివరించినట్లు తెలుస్తుంది. బండి సంజయ్ తనను కలిసిన విషయాన్ని అమిత్ షా ట్వీట్ చేశారు.

## వారం - వర్జ్యం

**25-7-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
సప్తమి ఉ.09-44; చిత్త రా.07-54
వర్జ్యం రా.01-42 ల 03-21
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**మిథునం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** ఆర్థికంగా బాగుంటుంది. అనుకున్న పనులు సకాలంలో పూర్తి.

**సింహం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**కన్య:** సామాన్య ధన లాభం. అన్ని వ్యవహారాల్లో విజయం లభిస్తుంది.

**తుల:** రుణాలు లభిస్తాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**వృశ్చికం:** సమస్యలు తీరి మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రయాణ సూచన.

**ధనుస్సు:** శ్రమ అధికం. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఉద్యోగులకు ఆర్థిక లాభం.

**కుంభం:** ధన యోగం. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలన సూచనలున్నాయి.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

## కుదిపేస్తున్న మణిపూర్

>> 267 కింద చర్చ జరపాలని 27 నోటీసులు అందాయని రాజ్యసభ ఛైర్మన్ జగదీస్ ధన్‌ఖడ్ వెల్లడించారు. అలాగే పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో చెలరేగిన హింసపై చర్చించాలంటూ బిజెపి ఎంపిలు నోటీసులు ఇచ్చారు. ఈ క్రమంలో ఎగువ సభ సభ్యులను ఉద్దేశించి ధన్‌ఖడ్ మాట్లాడుతుండగా విపక్ష ఎంపిలు వారి సీట్లలో నుంచి లేచి నిలబడ్డారు. దీనిపై ధన్‌ఖడ్ మాట్లాడుతూ డెరెక్ ఒబ్రెయిన్ దయచేసి మీరు సీట్లో కూర్చోండి. మీరు ఛైర్మన్ కుర్చీకే సవాలు విసురుతున్నారు అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొనడంతో సభ వాయిదా పడింది. సభ కార్యకలాపాలకు ముందు అధికార, ప్రతిపక్ష పార్టీలు గాంధీవిగ్రహం ముందు నిరసన తెలిపాయి. ఇరు పార్టీల ఎంపిలు మహిళలపై జరుగుతోన్న నేరాల గురించి చర్చించాలని డిమాండ్ చేశాయి. రాజస్థాన్‌లో మహిళలపై జరుగుతోన్న నేరాలపై పార్లమెంట్‌లో చర్చించాలని, వెంటనే అశోక్ గెహ్లాట్ ప్రభుత్వాన్ని సస్పెండ్ చేయాలని ఆ రాష్ట్ర బిజెపి ఎంపిలు గాంధీ విగ్రహం చెంత నిరసన వ్యక్తం చేశారు. మణిపూర్ వైరల్ వీడియోపై ఎన్సీపి ఎంపి సుప్రియా సూలే మాట్లాడుతూ ఇది మహిళలకు సంబంధించి అంశం. రాష్ట్రాల మధ్య పోటీకి సంబంధించిన అంశం కాదు. అలాంటి ఘటనలు ఎక్కడ జరిగినా నేరమే అని అన్నారు. మణిపూర్ అంశంపై అంతర్జాతీయంగా చర్చ జరుగుతున్నా దేశంలో మాత్రం చర్చించే పరిస్థితి లేదు అంటూ ఎస్పీ ఎంపి జయాబచ్చన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 100 మంది పైనే!

>> ఇదే బాటలో వున్నారని తెలిసింది. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో నిందితుల సంఖ్య వంద దాటే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కేసును మొదటి నుంచి సిట్ అధిపతిగా వున్న ఏ.ఆర్ శ్రీనివాస్ విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఈ కేసుకు గురించి పూర్తి అవగాహన వుంది. కాగా ఏ.ఆర్ శ్రీనివాస్‌ను ఉన్న పళంగా ఎసిబి డైరక్టర్‌గా బదిలీ చేయగా ఆయన ఇంకా రిలీవ్ కాలేదు. ఇదే సమయ ంలో సిసిఎస్ డిసిపిగా వున్న శబరీష్ కూడా బదిలీ అయ్యారు. సైబరాబాద్‌లోని మేడ్చల్ డిసిపిగా ఆయన బదిలీ కాగా ఆయన రిలీవ్ అయి కొత్త ఉద్యోగంలో చేరారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరిని నియమించక పోవడంతో సైబర్ క్రైం డిసిపిగా వున్న స్నేహ మెహ్రా ఇంఛార్జిగా వ్యవహరిస్తున్నారు. మొత్తం మీద టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం విచారణ చివరి దశకు చేరిన వేళ ఈ కేసును విచారిస్తున్న ఇద్దరు ఐపిఎస్ అధికారులు హఠాత్తుగా బదిలీ కావడం గమనార్హం. ఇదే సమయంలో సిసిఎస్‌లో వీరికి సహాయకులుగా వున్న ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు కూడా బదిలీ కాగా వారి స్థానాల్లో కొత్తవారు చేరారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 143586
2nd Prize Rs.7000/- 31590
3rd Prize Rs.3500/-
17228 31640 33624 34520 42063
65540 68982 72677 92044 94397
4th Prize Rs.200/-
1504 1953 3164 3486 3757 4424 5563
6749 7940 7948
5th Prize Rs.100/-
0028 2092 3037 3828 4467 7383 7584
9493 9744 9921
6th Prize Rs.50/-
0023 1264 2716 4400 5501 7404 9329
0123 1354 2809 4451 5546 7915 9428
0262 1552 2844 4472 5756 8007 9522
0446 1609 2911 4614 5805 8064 9551
0593 1755 3041 4857 5872 8079 9585
0703 1977 3181 4925 5931 8370 9703
0780 2071 3191 4969 6226 8638 9735
0816 2121 3323 5046 6324 8798 9777
0821 2132 3349 5057 6453 8811 9799
0934 2312 3766 5225 6513 8839 9999
0945 2321 3797 5252 6531 8845
0962 2341 3812 5411 6832 8867
1135 2406 3863 5480 6915 8896
1203 2597 4119 5486 6975 8949
1218 2612 4287 5495 7287 9206

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 149327
2nd Prize Rs.7000/- 18285
3rd Prize Rs.3500/-
05933 07403 18038 39486 39855
43777 45054 45779 83557 87226
4th Prize Rs.200/-
3839 3852 4000 4995 6062 6070 6525
8480 8497 9818
5th Prize Rs.100/-
2401 3390 6006 6471 6932 7694 7762
7770 8517 9796
6th Prize Rs.50/-
0012 1635 2891 4147 5767 7224 8546
0031 1725 2938 4264 5772 7227 8676
0100 1811 2957 4653 5817 7448 8841
0139 1961 3087 4687 6064 7665 8937
0231 2074 3269 4725 6182 7703 8968
0287 2156 3435 4750 6461 7715 9019
0342 2179 3538 4798 6721 7862 9045
0657 2269 3552 4818 6748 7880 9107
0664 2483 3656 4933 6820 7900 9207
0708 2569 3706 5180 6860 7908 9812
0710 2689 3759 5194 6880 8110
1303 2701 3781 5251 6912 8203
1357 2705 3834 5339 7001 8303
1367 2769 3949 5410 7154 8438
1430 2776 4049 5691 7209 8527

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 825300
2nd Prize Rs.7000/- 56040
3rd Prize Rs.3500/-
08177 18694 22857 32799 52543
67949 69935 83289 95665 98507
4th Prize Rs.200/-
2145 2303 2604 2759 4870 5980 7741
7878 8786 9820
5th Prize Rs.100/-
1834 2839 3187 3663 3669 5847 8406
8444 8711 8896
6th Prize Rs.50/-
0022 1776 3157 4852 6210 7797 8551
0128 1861 3274 4897 6241 7845 8602
0322 2065 3383 5045 6333 7870 8631
0438 2164 3454 5216 6361 8083 8791
0480 2233 3564 5257 6420 8173 8809
0508 2300 3752 5340 6499 8242 8864
0545 2327 3765 5473 6562 8261 9035
0951 2396 4053 5494 6621 8275 9737
1175 2412 4212 5651 6859 8349 9793
1223 2462 4463 5747 6948 8390 9953
1463 2474 4529 5856 6985 8416
1490 2515 4650 6002 7196 8435
1541 2535 4659 6024 7509 8452
1561 2831 4743 6134 7535 8463
1580 2844 4798 6176 7664 8520

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 279148
2nd Prize Rs.7000/- 39695
3rd Prize Rs.3500/-
02051 06738 15509 24134 47050
48896 59551 70835 79759 87512
4th Prize Rs.200/-
1836 2258 3099 3654 4822 4833 6579
7667 8635 8868
5th Prize Rs.100/-
0933 1668 3221 5280 5939 6052 6292
6322 6735 9927
6th Prize Rs.50/-
0031 1304 2602 4278 5674 7349 8971
0089 1363 2611 4299 5761 7509 9021
0109 1394 2865 4364 5819 7583 9032
0139 1498 2944 4370 5888 7721 9119
0156 1600 3136 4483 5904 7740 9261
0186 1664 3372 4527 5953 7842 9617
0291 1775 3374 4568 6063 7909 9663
0414 1816 3386 4977 6148 7929 9682
0452 1876 3564 5096 6559 7943 9768
0519 1905 3591 5307 6655 8074 9976
0522 2038 3660 5370 6687 8168
0661 2111 3771 5420 6720 8406
1034 2175 3992 5461 6854 8560
1041 2519 4018 5539 7094 8637
1118 2600 4175 5596 7330 8954

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 782695
2nd Prize Rs.7000/- 39165
3rd Prize Rs.3500/-
12852 22097 34098 55606 61339
64170 65383 67158 69830 99429
4th Prize Rs.200/-
0358 1570 1750 2159 3428 3889 5307
6148 6620 8640
5th Prize Rs.100/-
1762 3218 3621 4146 4426 5114 5596
7020 7769 7982
6th Prize Rs.50/-
0189 1926 2905 4678 6591 7999 9449
0257 2011 2919 4692 6616 8199 9555
0604 2181 2971 4808 6687 8219 9617
0653 2211 2979 4830 6765 8225 9639
0694 2218 3333 4861 6807 8261 9659
0746 2257 3363 4942 7108 8317 9787
0839 2318 3485 4952 7220 8446 9811
1236 2346 3613 5058 7286 8574 9837
1506 2560 3634 5172 7392 8759 9904
1519 2567 3646 5218 7448 8901 9980
1532 2598 3873 5577 7525 9181
1667 2706 3892 5760 7661 9265
1668 2750 4114 6053 7791 9319
1683 2883 4481 6366 7963 9360
1687 2903 4659 6512 7993 9370

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 612634
2nd Prize Rs.7000/- 70804
3rd Prize Rs.3500/-
02219 03063 38961 40912 58789
72525 77449 80021 81073 96330
4th Prize Rs.200/-
0339 1012 1984 2856 3447 4016 7126
7670 8829 9794
5th Prize Rs.100/-
0274 0287 0901 2948 2968 3540 3936
4244 6276 8035
6th Prize Rs.50/-
0182 1253 2379 3886 5230 7812 9031
0307 1263 2401 3890 5489 7872 9210
0361 1381 2498 3897 5681 7907 9423
0559 1470 2583 3955 5713 8025 9436
0583 1533 2635 4223 5735 8182 9686
0597 1594 2757 4301 5858 8300 9770
0622 1620 2922 4352 6002 8385 9778
0661 1704 2927 4450 6363 8417 9827
0693 1891 3244 4526 6464 8447 9862
0815 1892 3282 4548 7042 8531 9977
0834 1954 3369 4778 7219 8570
0847 2109 3378 4898 7403 8884
1054 2137 3506 4964 7464 8920
1161 2345 3674 5112 7606 8980
1236 2371 3782 5114 7713 9027

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 638937
2nd Prize Rs.7000/- 08654
3rd Prize Rs.3500/-
06500 07045 16477 20108 23977
55709 64475 73775 88587 98838
4th Prize Rs.200/-
0344 1945 4103 4761 6193 6637 7146
7296 9296 9705
5th Prize Rs.100/-
0856 1487 2920 5618 5839 7366 8014
8692 9008 9266
6th Prize Rs.50/-
0012 0879 2522 3699 5414 7500 8662
0050 0889 2558 3803 5773 7521 8764
0112 1068 2602 3852 5806 7534 8792
0147 1281 2687 4398 5869 7543 9011
0231 1342 2743 4493 5878 7548 9061
0287 1939 2971 4591 5950 7734 9228
0313 1947 2990 4723 6026 7827 9362
0318 2032 3094 4779 6123 8020 9514
0354 2062 3218 4911 6192 8064 9553
0406 2068 3373 4947 6221 8224 9801
0499 2121 3441 5019 6665 8233
0571 2186 3474 5065 6897 8426
0642 2228 3586 5220 7037 8435
0688 2376 3644 5240 7429 8489
0831 2436 3669 5347 7463 8562

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 136592
2nd Prize Rs.7000/- 70556
3rd Prize Rs.3500/-
09759 25793 27329 32274 34761
50053 53383 61728 77141 78284
4th Prize Rs.200/-
0887 0936 1661 3477 4012 4129 6803
7184 7837 8116
5th Prize Rs.100/-
0182 1333 2547 2565 2639 3438 4876
6808 8130 8313
6th Prize Rs.50/-
0149 1526 2979 3997 6160 7196 9123
0273 1604 2980 4213 6362 7299 9151
0280 1824 2990 4242 6590 7371 9251
0406 2022 3026 4258 6702 7408 9685
0423 2108 3225 4477 6710 7421 9830
0584 2112 3237 4800 6716 7532 9879
0724 2194 3322 4818 6783 7696 9889
0729 2225 3392 5012 6796 7757 9903
0773 2319 3488 5041 6893 7786 9955
0826 2390 3584 5060 6941 7960 9979
0881 2548 3673 5318 6977 8060
1030 2727 3750 5399 7132 8161
1165 2734 3918 5476 7170 8211
1401 2741 3925 6129 7177 8337
1478 2858 3973 6142 7194 8833

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 838147
2nd Prize Rs.7000/- 24891
3rd Prize Rs.3500/-
01992 02894 10034 26973 44360
67256 79387 81551 85019 91126
4th Prize Rs.200/-
1509 2809 4057 4579 5875 6954 9047
9194 9200 9636
5th Prize Rs.100/-
2878 3851 6941 7467 7729 7900 8624
9407 9758 9775
6th Prize Rs.50/-
0009 1710 3099 4365 5665 7118 8117
0113 2063 3121 4378 5695 7123 8394
0410 2099 3361 4390 5700 7182 8618
0411 2168 3394 4474 5731 7232 8860
0426 2269 3507 4501 5881 7262 9430
0460 2381 3613 4520 5932 7348 9553
0801 2392 3793 4566 5968 7469 9588
0855 2417 3843 4751 6177 7572 9625
0882 2423 3900 4806 6284 7620 9683
0995 2437 4088 5054 6325 7625 9918
1065 2666 4142 5141 6328 7666
1094 2719 4156 5357 6530 7816
1140 2782 4188 5427 6737 7924
1205 2800 4258 5440 6873 8036
1390 2801 4266 5567 6903 8091

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 957613
2nd Prize Rs.7000/- 43347
3rd Prize Rs.3500/-
09683 12140 44947 46473 48090
60869 64371 85796 87210 96083
4th Prize Rs.200/-
0316 2472 2548 5762 6115 6371 8010
8516 8684 8823
5th Prize Rs.100/-
0403 2008 4129 4606 5553 6484 6533
7184 7219 8021
6th Prize Rs.50/-
0338 1429 2517 3843 5726 6701 8381
0386 1432 2571 3865 5730 6843 8563
0421 1519 2622 3981 5788 7024 8757
0486 1592 2700 4145 5791 7050 8952
0515 1636 2728 4209 6026 7202 8983
0580 1709 2751 4222 6077 7253 9306
0625 1720 2852 4577 6164 7309 9572
0697 1765 2887 4621 6224 7347 9688
0799 1832 3004 4681 6292 7396 9760
0843 1885 3191 4790 6460 7681 9871
0978 1932 3420 4988 6518 7783
1075 2035 3453 5132 6530 7838
1172 2298 3570 5278 6538 8056
1189 2439 3759 5305 6561 8212
1305 2467 3774 5515 6582 8303

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 913960
2nd Prize Rs.7000/- 79911
3rd Prize Rs.3500/-
13226 24441 35519 46313 57220
68135 68710 79416 81323 92612
4th Prize Rs.200/-
0235 0258 1698 1832 2276 4633 6430
7769 7801 8532
5th Prize Rs.100/-
0081 1087 1096 2553 4396 5355 6248
8777 8797 9756
6th Prize Rs.50/-
0052 1039 2751 4892 5957 7636 8987
0156 1193 3158 5089 6039 7688 9044
0211 1233 3177 5154 6074 7712 9181
0215 1433 3317 5159 6282 7843 9274
0348 1578 3343 5229 6383 7979 9344
0379 1594 3377 5244 6601 8042 9377
0406 1623 3520 5580 6629 8197 9389
0608 1694 3865 5593 6643 8317 9426
0813 1763 3934 5642 6681 8407 9723
0820 1786 4238 5647 6717 8418 9941
0838 1811 4316 5764 6744 8455
0899 1812 4330 5765 6899 8566
0996 1823 4403 5889 7121 8740
1003 1910 4476 5915 7307 8752
1014 1925 4582 5950 7328 8977

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 256876
2nd Prize Rs.7000/- 45123
3rd Prize Rs.3500/-
12766 23321 23801 34595 45620
56367 67749 78558 89718 91514
4th Prize Rs.200/-
0312 2676 3017 3154 3170 4568 4761
6215 8568 9192
5th Prize Rs.100/-
0897 1048 2663 3499 6389 6677 8261
9115 9369 9711
6th Prize Rs.50/-
0057 0988 3102 5054 6719 7527 9547
0105 1136 3113 5081 6727 7571 9620
0161 1383 3503 5271 6809 7579 9629
0195 1701 3520 5511 6815 8238 9678
0228 1778 3616 5534 6842 8328 9736
0260 1854 3891 5879 6899 8684 9787
0395 1896 3928 5995 6950 8708 9844
0457 1918 4103 6006 6953 8727 9898
0468 2013 4441 6113 7010 8733 9936
0544 2110 4528 6203 7147 9083 9982
0676 2260 4611 6226 7148 9127
0690 2271 4763 6549 7169 9235
0697 2356 4788 6561 7234 9249
0836 2532 4909 6573 7274 9401
0847 2647 4986 6619 7387 9451

## డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన కానిస్టేబుల్ అభ్యర్థులు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** పోలీసు కొలువులకు ఎంపికైన అభ్యర్థులు జిఓ నంబర్ 46ను రద్దు చేయాలని కోరుతూ సోమవారం నాడు డిజిపి కార్యాలయాన్ని ముట్టడించారు. లోకల్ అభ్యర్థులకు అన్యాయంగా వున్న ఈ జిఓ వల్ల అన్ని జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. 200 మంది వరకు ఆందోళనకారులు డిజిపి కార్యాలయం వద్దకు వున్నట్లుండి తరలిరావడం తో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా కొందరు అభ్యర్థులు డిజిపి కార్యాలయంలోనికి బలవంతంగా వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు.

అనంతరం ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి సైఫాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ 2022 నోటిఫికేషన్‌లోనే జిఓ నంబర్ 46ను సర్కారు తీసుకువచ్చిందని తెలిపారు. దీనిని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంతకు ముందు వున్న పద్ధతిలోనే కానిస్టేబుల్ పోస్టుల ఎంపిక జరగాలని వారు కోరారు. కొత్త పద్ధతి వల్ల గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం తమ ఆందోళనను అర్థం చేసుకోవాలని వారు కోరారు.

## ఎంపి ధర్మపురికి సోషల్ మీడియా బాధ్యతలు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్‌కు సోషల్ మీడియా బాధ్యతలు అప్పగించాలని బిజెపి నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించుకోవాలని కమలం పార్టీ నిర్ణయించింది. ఈ క్రమంలో సోషల్ మీడియా బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కెసిఆర్ సర్కార్ అవినీతిని ఎంపి అరవింద్ సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకుని వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన చందా లింగయ్య దొర

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** హైదరాబాద్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేను ఆ పార్టీ మాజీ జడ్పీచైర్మన్ చందా లింగయ్య దొర సోమవారం కలిశారు. ఠాక్రేకు మర్యాదపూర్వకంగా శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి లింగయ్య దొరసత్కారం చేశారు. పినపాక నియోజకవర్గంలోని సమకాలిన రాజకీయ పరిస్థితులు వివరించారు. ప్రజలు గత తొమ్మిది ఏళ్ళుగా నిర్లక్ష్యంకు గురవుతున్నారని ఠాక్రేకు వివరించారు. క్షేత్రస్థాయి సమస్యలపై కాంగ్రెస్ శ్రేణులు స్పందించి వారితో కలిసి పోవాలని ఈ సందర్భంగా ఠాక్రె ఆయనకు హితబోద చేశారు. పినపాక నియోజకవర్గం టిపిసిసి సభ్యుడు డా.చందా సాంతోష్ కుమార్ కూడా ఆయన వెంట వున్నారు.

## థర్మల్ పవర్‌ప్లాంట్లకు సరిపడా బొగ్గు నిల్వలు

### బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడి

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** దేశంలోని థర్మల్ పవర్ ప్లాంట్లకు (టిపిపి) సరిపడా బొగ్గు లభ్యత ఉందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటి వరకూ 33.46 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వ ఉన్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇది గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి ఉన్న బొగ్గు నిల్వతో పోలిస్తే 28 శాతం ఎక్కువ.

గనుల నుండి అన్ని ప్రదేశాల్లో అందుబాటులో ఉన్న బొగ్గు లభ్యత, రవాణా, నిల్వల తోపాటు, థర్మల్ పవర్ ప్లాంట్లలో గత ఏడాది 76.85 మిలియన్ టన్నులు ఉండగా, ఇప్పుడది 103 మిలియన్ టన్నులుగా ఉందని వివరించింది. ఇది గత ఏడాది కంటే 34 శాతం ఎక్కువ. ఈ నెలతో బొగ్గు ఉత్పత్తిని గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉందని పేర్కొంది.

దీంతో పాటు, అదనంగా, బొగ్గు కంపెనీలు ఎగువ సీమ్‌ల నుండి బొగ్గును వెలికితీయాలని ప్రణాళికలు వేశాయని వెల్లడించింది. ఫలితంగా ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ బొగ్గు ఉత్పత్తి గత సంవత్సరం 236.69 మిలియన్ టన్నుల నుండి 258.57 మిలియన్ టన్నులుగా ఉందని తెలిసింది. అదే సమయంలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు బొగ్గు పంపకాలు 233 మిలియన్ టన్నులుగా ఉన్నాయని పేర్కొంది.

### జూపార్కు గంధం చెట్ల నరికివేత కేసులో

## నలుగురు సెక్యూరిటీ గార్డులు తొలగింపు

**హైదరాబాద్ (చార్మినార్), జులై 24, ప్రభాతవార్త :** నెహ్రూ జూలాజికల్ పార్కులో ఈ నెల 20వ తేదీన గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి ఏడు గందం చెట్లు నరికి వేసి గంధం చెక్కలను తీసుకెళ్లిన సంఘటనలో జూపార్కులో విధులు నిర్వహిస్తున్న నలుగురు సెక్యూరిటీ గార్డులను జూ అధికారులు విధులు నుంచి తొలగించారు. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులోని ఏడు గంధం చెట్లను గుర్తు తెలియని దొంగలు నరికి వేసి గంధం చెక్కలను తీసుకెళ్లిన విషయం విధితమే. కాగా జూపార్కు క్యూరేటర్ ప్రశాంత్ బాజీరావు పాటిల్ జూపార్కులో పనిచేస్తున్న నలుగురు సెక్యూరిటీ గార్డులను విధి నిర్వాహణలో ఆలసత్వం వహించినందుకు విధులు నుంచి తొలగించారు. జూపార్కులో గంధం చెట్లు నరికి వేసిన కేసును పోలీసులు విచారిస్తున్నారు.

## ఎన్టీపిసిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

### ఆగస్టులో అందుబాటులోకి రెండో యూనిట్

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) నిర్మిస్తున్న తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు (టీఎస్‌టీపీపీ)లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టులోని 800 మెగావాట్ల ఒకటవ యూనిట్‌లో సోమవారం తెల్లవారు జాము నుండి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేపట్టారు. ప్రాజెక్టులోని రెండో యూనిట్ అగస్టు నెల నుండి అందుబాటులోకి వచ్చి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కాగా మార్చి 25వ తేదీన సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఒకటో యూనిట్ నిర్మాణం పూర్తికాగా అప్పటి నుండి ఇక్కడ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. అయితే సాంకేతిక సమస్యలతో ప్రారంభించిన వారం రోజుల తర్వాత విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది.

ఈ సాంకేతిక సమస్యలను గూర్తించిన అధికారులు మూడు నెలల తర్వాత ఈ నెల 19వ తేదీన బాయిలర్‌ను వెలిగించి విద్యుత్ ఉత్పత్తిని తిరిగి ప్రారంభించేందుకు ట్రయల్‌రన్‌ను నిర్వహించారు. ఈ క్రమంలో సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని ఒకటో యూనిట్‌లో పూర్తి స్థాయిలో ఇప్పుడు విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికార్లు, సిబ్బంది సంబరాలు చేసుకున్నారు. ప్రాజెక్ట్ సీజీఎం కేదార్‌రంజన్‌పాండ్ సిబ్బంది, ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. పూర్తి స్థాయి కమర్షియల్ డిక్లరేషన్‌ను ఈ నెల 28వ తేదీ లోపు చేసేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

# తెలంగాణలో అధికారమే బిజెపి లక్ష్యం

### ● పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్

**హుస్నాబాద్, జులై 24, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో కాంగ్రెస్‌పార్టీ, తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇద్దరూ తోడుదొంగలేనని దొందూదొందేనని బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ నిర్వాహణకమిటీ అధ్యక్షుల, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ విరుచుకుపడ్డారు. సోమవార నాడు హుస్నాబాద్ పట్టణంలోని శుభంగార్డెన్‌లో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి ఆత్మీయసమ్మేళన కార్యక్రమానికి ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ కుటుంబపాలనకు దోపిడీ విధానలకు స్వస్తిపలికేలా బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛమైన పాలనను తీసుకురావాలనే కసితో దేశంలోని ప్రధాని మోదీ సీరియస్‌గా యోచిస్తున్నారని రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ ఓటు వేస్తే అధి ఖచ్చితంగా బిఆర్ఎస్ పార్టీకే వెళుతుందని రాజేందర్ స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను గద్దెను దింపడమే లక్ష్యంగా కమలం శ్రేణులు తీవ్రంగా కష్టించి పనిచేయాలని వరంగల్ సభావేదికపై నరేంద్రమోదీ, జెపినడ్డాలు పిలుపునిచ్చిన విషయాన్ని రాజేందర్ ఊటంకించారు.

తెలంగాణ రాష్ట్రం బాగుకోసం తాను 14ఏళ్ళు కష్టించి పనిచేసినా అర్థంలేని ఆరోపణలో తనను ఇంటికి పంపారని బిఆర్ఎస్ పార్టీ తీరుపై ఈటెల రాజేందర్ దుమ్మెత్తిపోశారు. తమది రైతుల, సంక్షేమపాలన అని చెప్పుకునే కెసిఆర్ పేదలకోసం నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించి శిథిలావస్థకు చేరుకుంటున్నా అవి ఇంతవరకు పేదలకు అందించిన దాఖలాలు లేవని తీవ్రంగా మండిపడుతూ ప్రశ్నించారు. బిజెపి అధికారంలోకి రాగానే ఒక ఇంటిలో ఇద్దరు వృద్ధులు ఉన్నా వారికి ఇరువురికి ఫించన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధరను అందిచాల్సిన ప్రభుత్వం మార్కెట్‌లో తరుగు పేరిట రైతాంగాన్ని దోచుకుతింటున్నారని మండిపడ్డారు. ధనిక రాష్ట్రంగా చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం అసలు రైతుల రుణమాఫీని ఎందుకు ఇస్తలేదని ప్రశ్నించారు. ఈ మారు కూడా బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే పేదల బతుకులను ఆగం చేస్తాడని ప్రజలు గమనించి తగిన రీతిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు ఈటెల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం రాష్ట్రకార్యవర్గసభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలొడ్డి పోరాడిన యువతకు ఉపాధి అవకాశాలు లేక అన్నమో రామచంద్రా అంటూ బిక్కచచ్చిపోతున్నారని యువతను ఆదుకునేందుకు తనకు హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పిస్తే యువతకు ఉపాధి అవకాశాలకోసం ముందస్తుగా వచ్చే మాసంలో జాబ్‌మేళాను నిర్వహిస్తానని సురేందర్‌రెడ్డి ప్రకటించారు. నియోజకవర్గంలోని ప్రతీ పేదింటి ఆడబిడ్డకు ఆడశిశువును జన్మిస్తే తాను స్వయంగా వారికి జెఎస్ఆర్ మహాలక్ష్మి కానుక పేరిట 5వేల 116 రూపాయలను డిపాజిట్ చేస్తానని ప్రకటించారు. అలాగే నియోజకవర్గంలోని జర్నలిస్టులకు 20లక్షల రూపాయలను వెచ్చించి ప్రమాదభీమా సౌకర్యాన్ని కల్పిస్తానని జన్నపురెడ్డి సేరేందర్ ప్రకటించారు. అలాగే హుస్నాబాద్ ప్రాంతానికి గోదావరి నీటిని తెప్పించి ఆడబిడ్డల కాళ్ళు కడుగుతానని ప్రకటించుకున్న శాసనసభ్యులు సతీష్‌కుమార్ గౌరవెల్లి ప్రాజెక్టులోకి 8.4టిఎంసిల నీటిని నింపితేనే రాబోయే ఎన్నికల్లో నామినేషన్ వేయాలని లేనిపక్షంలో పోటీనుండి తప్పుకోవాలని సవాల్ విసిరారు. ఒకవేళ 8.4నీటిని గౌరవెల్లి ప్రాజెక్టులో నీటిని నింపితే తాను



హుస్నాబాద్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న హుజురాబాద్ శాసనసభ్యుడు ఈటల రాజేందర్

సతీష్‌కుమార్‌ను హీరోగా ప్రకటించి తాను శాసనసభకు రంగంలో ఉండనని ప్రకటించారు. అసలు నిజం చెప్పాలంటే వొడితెల సతీష్‌కుమార్ ఎలా స్థానికుడు అవుతాడో నిరూపించాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, కోమటి సత్యనారాయణ, ఖమ్మం వెంకటేశం, లక్కిరెడ్డి తిరుమల, బత్తుల శంకర్‌బాబు, చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, గొల్లపల్లి వీరాచారి, దొడ్డి శ్రీనివాస్, బొప్పిశెట్టి భీమేశ్వర్, ఆయా మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# దిగనంటున్న టమాట.. ఘాటెక్కిన మిర్చి

### కూరగాయల ధరలకు రెక్కలు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** సామాన్యులు ఏమీ కొనేటట్టు, తినేటట్టు లేకుండా పోయింది. గత కొంత కాలంగా కూరగాయల ధరలు ప్రజలకు చుక్కలు చేపిస్తున్నాయి. బియ్యం నుండి పప్పులు, కూరగాయల వరకూ సమాన్యులకు అందనంత దూరంలో ఉన్నాయి. ప్రధానంగా కూలీనాలీ చేసుకుని బతికే బడుగు జీవులు, అరకొర వేతనాలతో బతుకుబండి ఈడ్చుతున్న ఉద్యో గులు, సమాన్యులు ఇలా వివిధ వర్గాల ప్రజలు పెరిగిన ధరలతో అల్లాడుతున్నారు. రాష్ట్రంలోని రైతు బజార్లలోనే కూరగాయల ధరలు భారీగా ఉండగా, ఇక బయట మార్కెట్ల పరిస్థితి చూస్తే అమ్మో అనే స్థాయికి చేరుకున్నాయి. రైతు బజార్లు, మార్కెట్లలో కిలో టమాట 140 నుండి 160 రూపాయలు, మిర్చి 100 నుండి 140 రూపాయలు, వంకాయలు, బెండకాయలు 50 నుండి 60 రూపాయలు, కాకరకాయిలు 60 నుండి 80 రూపాయలు, బీరకాయలు 100 రూపాయల నుండి 120 రూపాయలు, కాలీఫ్లవర్, క్యారెట్ 60 నుండి 80 రూపాయలు, దొండకాయలు, బంగాళాదుంపలు 40 నుండి 50 రూపాయలు, గోరుచిక్కుడు 60 రూపాయలు, చిక్కుడు కాయలు 70 నుండి 80 రూపాయలు, సొరకాయ 50 నుండి 60 రూపాయలు ఇలా ప్రతీ కూరగాయల ధర సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయి.

ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలకు తోడు తర్వాత రుతుపవనాలు వచ్చినా వానలు లేక ఉష్ణోగ్రతలు పెరగడం వంటి ప్రతికూల పరిస్థి తుల నేపథ్యంలో తెలంగాణలో కూరగాయల దిగుబడి తగ్గి పోయింది. దీంతో వ్యాపారులు కర్నాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి కూరగాయలను తీసుకువచ్చి ఇక్కడ అమ్ము తున్నారు. దూర ప్రాంతాలనుండి కూరగాయలను తీసుకువస్తుండటంతో రవాణా, ఇతర చార్జీల వంటి వాటిని వేసుకుని కూరగాయల ధరలను విపరీతంగా వ్యాపారులు పెంచేశారు.

# వెలుగులు చిమ్ముతున్న విద్యుత్ రంగం

### సిఎం కెసిఆర్ పాలనాదక్షతకు నిదర్శనం

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** 'తెలంగాణలో విద్యుత్ రంగం వెలుగులు చిమ్ముతోంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దార్శనికత, పాలనా దక్షతకు ఇది నిదర్శనమని చెప్పొవచ్చు. నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరాతో తెలంగాణ వ్యవసాయ రంగంలో స్వర్ణయుగం ఆవిర్భవించింది' అని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో రాష్ట్రం ఏర్పడే నాటికి విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7778



మెగావాట్లు ఉండగా, ఇప్పుడది 18567 మెగావాట్లకు పెంచడం జరిగింది. థర్మల్‌లో 5156 మెగావాట్లు, సోలార్‌లో 5273 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని అదనంగా పెంచాం. సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన కాకతీయ థర్మల్, జూరాల, పులిచింతల జల విద్యుత్ కేంద్రాలను పూర్తి చేశాం. దేశంలోనే రికార్డు సమయంలో కెటిపిఎస్7 దశలో 800 మెగావాట్ల థర్మల్ కేంద్రాన్ని నిర్మించాం. దేశంలోనే తొలిసారిగా దామరచర్లలో 34,400 కోట్ల రూపాయల పెట్టుబడితో 5/500 మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి విద్యుత్ కేంద్రం నిర్మాణం పనులు శరవేగం జరుగుతున్నాయి. కాగా పూర్తిగా నిర్లక్ష్యం, వివక్షతకు గురైన విద్యుత్ వ్యవస్థలను 97,321 కోట్ల రూపాయలతో పటిష్టం చేయడం జరిగింది. విద్యుత్ సరఫరా వ్యవస్థ సామర్థ్యం 39345 ఎంవిఎకు పెంచాం. 33, 11 కెవి సబ్ స్టేషన్లు, లో టెన్షన్ విద్యుత్ పంపిణీ లైన్ల విస్తరణ భారీగా చేశాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో లోడ్ డిస్పాచ్ సెంటర్‌ను అబివృద్ధి చేసి దేశంలోనే అత్యుత్తమ విద్యుత్ సరఫరా వ్యవస్థ ఉన్న రాష్ట్రంగా తెలంగాణకు గుర్తింపు సాధించింది. ఇందువల్ల 15497 మెగావాట్ల అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను సైతం తట్టుకోవడం జరిగింది. అలాగే గ్రిడ్ విఫలమైన సమయాల్లో హైదరాబాద్ నగరానికి విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా ఉండేందుకు ఐలాండ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే విద్యుత్ అంతరాలు నివారించేందుకు 400, 220, 132 కెవిలతో రింగ్ మెయిన్ సిస్టమ్స్‌ను నెలకొల్పాం. ఈ 9 ఏళ్ల కాలంలో 8.46 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంతో వాటి సంఖ్య 27.49 లక్షలకు పెరిగింది. అన్ని రంగాలకూ కలిపి 67 లక్షల కనెక్షన్లు ఇవ్వగా మొత్తం కోటి 78 లక్షలకు చేరుకున్నాయి. కాగా తలసరి విద్యుత్ వినియోగంలో జాతీయ సగటు 1255 యూనిట్లు ఉండగా, 70 శాతం ఎక్కుతో 2140 యూనిట్ల సగటుతో తెలంగాణ దూసుకుపోతోందని ప్రభుత్వం వెల్లడించింది.

# కృష్ణానదికి వరద మొదలు

### జూరాల గరిష్ట నీటి మట్టానికి చేరిన 'భీమా'
### ఎస్సారెస్పీలో 63.109 గోదావరి టిఎంసిల నీరు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** గోదావరితో పాటు కృష్ణానదిలో జల రాశులు పరుగులు తీయడం ప్రారంభించింది. మహారాష్ట్ర కర్నాటక రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని కృష్ణాపరివాహక ప్రాంత రైతులు కూడా ఊపిరి తీసుకుంటున్నారు. ఉత్తర తెలంగాణ వరప్రదాయిని గోదావరి ప్రాజెక్టులు జలకళ సంతరించుకొని రైతాంగంకు భరోసాను నింపింది. గోదావరి నదిపై తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తొలి ప్రాజెక్టు శ్రీరామసాగర్ ప్రాజెక్టులోకి సోమవారం రాత్రి వరకు 63.109 టిఎంసిల నీరు వచ్చి చేరింది. సోమవారం ఉదయం 8 గంటలకు ఎస్సారెస్పీ కి 15777 క్యూసెక్కుల వరద మాత్రమే వస్తుండగా మధ్యాహ్నాం వరకు అదనంగా 3,945 క్యూసె క్కులు వరద కూడా జతపడినది. మొత్తంగా ఎస్సారెస్పీకి ఎగువ నుంచి19722 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వస్తున్నది. ఈ ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 90.3టిఎంసిలు ఉంది. కడెం, స్వర్ణ, శ్రీపాద ఎల్లంపల్లి, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు జలకళతో సంతరించుకొని ఉన్నాయి. గోదావరికి తోడు ఇపుడు కృష్ణా నదికి కూడా నీటి జాడలు కపడుతున్నాయి. భీమ నుంచి వస్తున్న వరదతో జూరాల నిండుకుండాల మారింది. జెన్‌కో అధికారులు అక్కడ జల విద్యుదుద్పత్తి ప్రారంభించారు. తొమ్మిది యూనిట్ల ద్వారా కరెంటును తయారు చేస్తున్నారు. మరోవైపు కృష్ణపరివాహక ప్రాంత ప్రాజెక్టుల్లోకి నీరు చేరడంతో రైతాంగంలో ఆశలు చిగురిస్తున్నాయి. ఆలమట్టి లోకి లక్ష క్యూసెక్కులకు పైగా వరదనీరు వస్తున్నది. ఆలమట్టిలో 55 టిఎంసిల నీరు ఇప్పటికే వచ్చిచేరింది అందులోకి మరో 45 టిఎంసిల వరకు నీరు వస్తే కిందకు నీటిని వదలుతారు. నిజామ్‌సాగర్‌లో 11.383 టిఎంసిల నీరు వచ్చి చేరింది. 17.802 టిఎంసిల గరిష్ఠ నీటి మట్టం ఈ ప్రాజెక్టుకు వుంది. సుమారు నెలపదిహేనురోజులు ఆలస్యంగా వర్షాలు కురిసినా దక్షిణ, ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని భారీ, మధ్య, చిన్నతరహా ప్రాజెక్టులు నిండుతుండటంతో ఖరీఫ్ సీజన్‌పై రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితులు లేకుండా పోయింది. శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాల్లోకి ఆగస్టు మొదటి వారం వరకు ఓ మోస్తారు వరదనీరు వస్తుందని ఆయకట్టురైతాంగం కోటి ఆశలతో ఆశిస్తున్నారు.

| సం. | ప్రాజెక్టు పేరు | గరిష్ట నీటిమట్టం (టిఎంసిలలో) | ప్రస్తుత నీటిమట్టం (టిఎంసిలలో) | ప్రాజెక్టులోకి వచ్చేవరద (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| 1. | అలమట్టి | 129.72 | 64.41 | 114445 |
| 2. | నారాయణపూర్ | 37.64 | 9.09 | 13675 |
| 3. | జూరాల | 9.66 | 8.15 | 26244 |
| 4. | తుంగభద్ర | 105.788 | 25.416 | 47294 |
| 5. | శ్రీశైలం | 215.81 | 34.24 | 6664 |
| 6. | నాగార్జున సాగర్ | 312,05 | 142.97 | 2682 |
| 7. | పులిచింతల | 45.77 | 18.73 | 8532 |
| 8. | శ్రీరామసాగర్ | 90.32 | 63.109 | 19773 |
| 9. | కడెం | 7.60 | 5.320 | 9477 |
| 10. | శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.54 | 47738 |
| 11. | ఎల్ఎండి | 24.07 | 12.3 | 2973 |
| 12. | సింగూర్ | 29.92 | 21.27 | 3047 |
| 13. | నిజామ్‌సాగర్ | 17.80 | 11.37 | 6230 |

## 'ఆహా నేను సూపర్' ఉమెన్ ఏంజెల్స్ అద్భుత పెట్టుబడి

### మెగా డీల్ జీతారా కంపెనీ అధినేత శ్రీదేవి సొంతం

**హైదరాబాద్, జులై 24 ప్రభాతవార్త :** ప్రతి మహిళ విజయం వెనుక ఒక మగాడు వుంటాడు అని చిన్నప్పటి నుంచి వింటూనే ఉన్నాం కానీ నిజానికి ప్రతి మగాడి విజయం వెనుక ఎంతో మంది మహిళలు కూడా వుంటారు. నిజానికి ఇంట్లో గరట తిప్పుతూనే గడపదాటి ఉద్యోగం చేస్తూ , వ్యాపారాలు చేస్తూ తన భర్తకు అండగా నిలిచే మహిళలు ఎంతో మంది ఉన్నారు. అలాంటి మహిళా వ్యాపారవేత్తలకు ఒక మంచి అవకాశం కల్పించింది ఆహా నేను సూపర్ ఉమెన్ అనే బిజినెస్ షో ద్వారా ఇలాంటి మహిళలకు అండగా నిలిచేందుకు సిద్దమైంది. జులై 21న ఈ షో ఆహాలో ప్రారంభమైంది. నేను సూపర్ ఉమెన్ గురించి చెప్పాలంటే ఇది మహిళల బిజినెస్ డ్రీమ్ కి డోర్ బెల్ అన్నమాట. అంటే ఈ స్టేజ్ మీదకి మహిళలు వచ్చి వాళ్ల బిజినెస్ ఐడియాలను ప్రజెంట్ చేస్తారు. వాళ్ళ ఐడియాలను ఎంకరేజ్ చేస్తూ



వాళ్ళ బిజినెస్ ఇన్వెస్ట్ చేయడానికి కొంత మంది ఏంజిల్స్ కూడా ఉంటారు. అయితే ఈ షో లో ఏంజెల్స్ హేమాహేమిలే వచ్చారు. సింధూర నారాయణ (నారాయణగ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్) శ్రీధర్‌గాదే (క్వాంటాలె ఐఎన్‌సి పాండ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్)దొడ్లదీప(దొడ్ల డెయిరీ ప్రమోటర్) సుధాకర్‌రెడ్డి (అభిబస్ ఫౌండర్ ఫ్రెష్ బస్ ఫౌండర్ సిఇవో) రేణుక బొడ్ల(సిల్వర్ నీడిల్ వెంచర్ వెంచర్ పార్టనర్) రోహిత్ చెన్నమనేని (డార్విన్ బాక్స్ కో ఫౌండర్ కరణ్ బజాజ్ (ఎలక్ట్రానిక్ మార్ట్ ఇండియా) ఏంజెల్స్‌గా వచ్చారు. ప్రతిమ విశ్వనాథ్-అమ్మమ్మ: అమ్మమ్మ బ్రాండ్ కింద ప్రతిమ అదిరే బిజినెస్ చేస్తున్నారు. ఇది ఎఫ్ఎంసీజీ కంపెనీ అని చెప్పుకోవచ్చు. వంద మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. పావని-వాప్రా: ఈమె వాప్రా బ్రాండ్ కింద కంపోస్ట్ బిజినెస్ నిర్వహిస్తున్నారు. ఇంట్లో చెత్తను చాలా ఈజీగా కంపోస్టు చేసి కంపోస్టర్ ప్రొడక్టులను వీరు తయారు చేస్తున్నారు. ఈమె కంపోస్టు ప్లాంట్ ఏర్పాటుకకు సింధూర నారాయణ, సుధాకర్‌రెడ్డిలు కలిసి రూ. 25 లక్షలు... 20శాతం ఈక్విటీ ఇన్వెస్ట్ అందజేశారు, నీలిమా-కోకో ట్యాంగ్: కోకో ట్యాంగ్ బ్రాండ్ ద్వారా ఎంట్రప్రెన్యూర్ నీలిమా బిజినెస్ నిర్వహిస్తున్నారు. ఈమె కొబ్బరి నీళ్ళతో కొత్తడ్రింక్స్‌ను తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తారు. వెండింగ్ మెషిన్ ద్వారా నేరుగా కస్టమర్లకు ప్రొడక్టులకు అందుబాటులో ఉంచారు. శ్రీదేవి-జితారా: ఈమె జితారా కంపెనీని నిర్వహిస్తున్నారు. ఇది రీటైల్ సర్వీసెస్ సంస్థ. యుపిఐ క్యూర్ కోడ్, కస్టమర్ రిలేషన్ మేనేజ్‌మెంట్, కస్టమర్ డేటా మేనేజ్‌మెంట్ సహ పలు రకాల సర్వీసులు అందిస్తూ వస్తోంది. దేశంలోని మొట్టమొదటి యుపిఐ కస్టమర్ ఎంగేజ్మెంటన ఫ్లాట్‌ఫారం. ఇలా ఆమె తన వ్యాపారాన్ని మరింత విస్తరించాలని చూస్తున్నారు.

## కొండపై మోస్తరుగా భక్తులు

**తిరుమల,జులై 24 ప్రభాతవార ప్రతినిధి:** వేసవిసెలవులు ముగిసిన తరువాత తాజాగా సోమ వారం తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. ఉదయం 7గంటలకు వైకుంఠంలో 20కంపార్టు మెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శ నానికి 10 గంటలు సమయం కేటాయించారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. సర్వదర్శ నానికి 8గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శ నాలకు మూడుగంటలు సమయం పడు తుంది. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా వరుసగా కురుస్తున్న వర్షాలకు తోడు వాతావరణంలో మార్పు రావడంతో కలియుగవైకుంఠం తిరుమలలో చలి తీవ్రత పెరిగింది.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ కార్యాలయం
PIU డివిజన్, నల్గొండ
సంక్షిప్త టెండర్ ప్రకటన
Lr No.D3/Tenders/07/2023-24/DP RENLG, తేదీ: 20.07.2023. పనుల సంఖ్య (15), పనుల పేరు: నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి & కేతిపల్లి, కట్టంగూర్, చిట్యాల మండలాలలో దిగువ సంతకందారుడు, మొత్తం అంచనా ధర: రూ.146.00 లక్షలు, దరఖాస్తు చివరి తేదీ: 31.07.2023, టెండర్ షెడ్యూల్స్ 01.08.2023 తేదీన జారీ చేయబడతాయి, టెండర్ స్వీకరణ మరియు తెరుచు తేదీ: 02.08.2023.
సం/- జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, PIU నల్గొండ
DIPR.No.1093-DP/CL/Advt/1/2023-24, తేదీ: 24.07.2023

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఇ-టెండర్ నోటీసు
టెండర్ నోటీస్ నం.ఇ-ప్రొక్యూర్‌మెంట్ నం: 54/23-24/CE/Civil/TSTransco/D.No.149/23, తేదీ: 11.07.2023. పని పేరు: హైదరాబాద్, విద్యుత్ సౌధలో B బ్లాక్ క్రీడల అధికారి రూమ్‌లో, రూమ్ నం.512, 513/A, 514, 515, 516, 317, 318, మరియు A బ్లాక్‌లో రూమ్ నం.406, 407, 408, 409, 411, 463, 523, 548 యొక్క పునర్నిర్మాణం. పని యొక్క సుమారు అంచనా విలువ: రూ.10,30,604.00. టెండర్ నిర్దిష్టతల నం: హైదరాబాద్, విద్యుత్ సౌధ చీఫ్ ఇంజనీర్/సివిల్ యొక్క 54/2023-24. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ మరియు సమయం (ఆన్‌లైన్): 20.07.2023 సా.05.00 గం. తర్వాత. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది (ఆన్‌లైన్): 01.08.2023 మ.03.30 గం. వద్ద. ఆన్‌లైన్ బిడ్ స్వీకరణకు ముగింపు తేదీ మరియు సమయం: 01.08.2023 సా.04.00 గం.వరకు. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ (ఫైనాన్షియల్ బిడ్ స్టేజ్): 01.08.2023 సా.04.30 గం.తర్వాత.
టెండర్ నోటీస్ నం.ఇ-ప్రొక్యూర్‌మెంట్ నం: 55/23-24/CE/Civil/TSTransco/D.No.150/23, తేదీ: 11.07.2023. పని పేరు: హైదరాబాద్, విద్యుత్ సౌధలో దేవాలయం వెనుక వైపు ఉన్న స్టోరేజ్ షెడ్‌ల యొక్క పునర్నిర్మాణం. పని యొక్క సుమారు అంచనా విలువ: రూ.13,62,088.00. టెండర్ నిర్దిష్ట నం: హైదరాబాద్, విద్యుత్ సౌధ చీఫ్ ఇంజనీర్/సివిల్ యొక్క 55/2023-24. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ మరియు సమయం (ఆన్‌లైన్): 19.07.2023 సా.05.00 తర్వాత. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేదీ మరియు సమయం (ఆన్‌లైన్): 28.07.2023 మ.03.30 గం. వద్ద. ఆన్‌లైన్ బిడ్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం: 28.07.2023 సా.04.00 గం. వరకు. ప్రైస్ బిడ్ తెరుచు తేది (ఫైనాన్షియల్ బిడ్ స్టేజ్): 28.07.2023 సా.04.30 గం.తర్వాత. టెండర్‌ను ఆహ్వానించు అధికారి పేరు మరియు చిరునామా: చీఫ్ ఇంజనీర్/సివిల్, TS ట్రాన్స్‌కో, విద్యుత్ సౌధ, రూమ్ నం.105, 'A' బ్లాక్, ఖైరతాబాద్, హైదరాబాద్. ఫోన్ నం.లు: 040-23396000, Extn: 3202, 3354, 3352, 3569. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
RO: 15/23 సం/- చీఫ్ ఇంజనీర్/సివిల్

వార్త

సామాన్యులకు కష్టమైన దానిని సులువుగా చేయడం సామర్థ్యం. సమర్థులకు అసాధ్యమైన దానినిచేయడం మేధ.

- అమిఎల్

# అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి!

కాలం ఎవరికీ ఎప్పుడూ ఒకేతీరుగా ఉండదు. మిట్టపల్లాలు, చీకటివెలుగు, కష్టసుఖాలు ఎన్నో ఉంటాయి. అందుకే అన్నారు ఓ కవి 'ఇంతేరా ఈ జీవితం తిరిగే రంగుల రాట్నం కలిమి నిలువదు, లేమి నిలువదు కలకాలం ఒక రీతి గడవదు'. దేశంలో కరవుకాటకాలు కొత్తకాదు. ఎన్నో కరవులను దేశరైతాంగం ఎదుర్కొన్నది. మరెన్నో వరద బీభత్సాలను చవిచూసింది. ఇలాంటి ఆటుపోట్లు ఎన్నో ఎదుర్కొంటూ జీవనయానాన్ని రైతాంగం నెట్టుకుంటూ వస్తున్నది. ఎందుకోఏమోకానీ ప్రకృతి రైతులపై పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది. ఈ పరిస్థితులను రైతులు తట్టుకోలేకపోతున్నారు. ఎప్పుడు వర్షాలు వస్తాయో, ఎప్పుడు ఆగిపోతాయో, ఎక్కడ కుంభవృష్టి కురుస్తుందో తెలియని పరిస్థితి. ఈసారి ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సకాలంలో కురుస్తాయని వాతావరణశాఖ అధికారుల అంచనాలు తలకిందులయ్యాయనే చెప్పొచ్చు. రోహిణికార్తె మేనెలలో ఆరంభంకావాల్సిన వర్షాలు జులై మధ్యనాటికి కానీ జాడకన్పించలేదు. కానీ గత వారం రోజులుగా వర్షాలు ఒక్కసారిగా విడవకుండా కురుస్తున్నాయి. ఈ వర్షాలతో పంటలకు కొంతమేలు చేకూర్చిందని రైతులు ఆనందపడినా అలాగే కొనసాగుతుండడం మరో ఐదారు రోజులపాటు వర్షాలు విజృంభించే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఎడతెరిపిలేని వర్షాలతో పంటలను ఎలా కాపాడుకోవాలో రైతులకు అర్థంకావడం లేదు. ఇటు తెలంగాణాలోకానీ,అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు పొరుగునున్న మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా భారీ ఎత్తున పత్తిసాగు చేశారు. ఈ అధిక వర్షాలతో పత్తిపంట పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. మొలకెత్తిన చేలల్లో అవసరానికి మించి నీరు నిలిచి పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో పత్తేకాదు కంది, సోయా వంటి మెట్టపంటలు చేతికి వచ్చే పరిస్థితుల్లో లేవని మరొకసారి విత్తుకోవాల్సిన అవసరం ఉందని శాస్త్రజ్ఞులు సలహాలిస్తున్నారు. తెలంగాణా వరకు తీసుకున్నా ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు దాదాపు అరవైలక్షల ఎకరాల వరకు పంటలు సాగు అయ్యాయి. వాస్తవంగా ఈ సీజన్‌లో మొత్తం సాగు విస్తీర్ణం కోటి ఇరవైఐదు లక్షల ఎకరాలు కాగా అందులో నలభైఆరు శాతం పంటలు మాత్రమే సాగు అయ్యాయి. పత్తిసాగు దాదాపు యాభై లక్షలకుపైగా సాగు చేయాలనే లక్ష్యంకాగా ఇప్పటి వరకు సుమారు నలభైలక్షల ఎకరాలుసాగు అయినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక వరి సాగు యాభై లక్షల ఎకరాలకుపైగా లక్ష్యంగా నిర్ణయిస్తే ఇప్పటివరకు కేవలం ఎనిమిది లక్షల ఎకరాల వరకే నాట్లుపడ్డాయి. ఇక పప్పుధాన్యాల లక్ష్యం తొమ్మిదిన్నర లక్షల ఎకరాలు కాగా అందులో ఇప్పటికీ సగంవరకు కూడా సాగు కాలేదు. వేసిన పంటలు కూడా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ఈ వర్షాలతో మురిగిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఇంకొకపక్క వానల వల్ల రకరకాల తెగుళ్లసోకే అవకాశాలున్నాయి. పొరుగు రాష్ట్రాల పరిస్థితి కూడా ఇందుకు విరుద్ధంగా లేదనే చెప్పొచ్చు. సాంకేతిక పరంగా ఎంత అభివృద్ధిచెందినా, మరెన్నో కొత్త విషయాలు కనుగొంటున్నా ప్రకృతి ముందు మానవుడు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నాడు. వానరాకడ ప్రాణం పోకడ తెలియదనేవారు పెద్దలు. ఈ పరిస్థితి నుంచి కొంత ముందుకు వెళ్లినా వర్షాలు, తుఫాన్‌లు, వరదలకు సంబంధించి నిర్దిష్టమైన, స్పష్టమైన సమాచారం అందించలేకపోతున్నారు. అమెరికా లాంటి పాశ్చాత్యదేశాల్లో కొంతమేరకైనా వానరాకడ, పోకడ గురించి ముందస్తుగా సమాచారం అందించడం, మనదేశంలో మాత్రం వాతావరణశాఖ అందించే సమాచారం కొన్ని సందర్భాల్లో వారిని నవ్వులపాలు చేస్తున్నది. వరదల కారణంగా ముఖ్యంగా నష్టపోయేది రైతాంగమే. మిగిలిన వర్గాలపై ఈ వదలని వానలు, తుఫాన్‌లు ప్రభావం చూపినా ప్రత్యక్షంగా కోలుకోలేని దెబ్బతగిలేది మాత్రం వ్యవసాయరంగానికే. ఇలా వ్యవసాయరంగంపై పడిన ప్రకృతి సహాయనిరాకరణ వల్ల పరోక్షంగా భారమంతా ప్రజలపై పడకతప్పదు. ప్రస్తుతం అటు ఉత్తర భారతదేశంలో వరదలు అతలాకుతలం చేస్తుండగా ఇక్కడ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో రైతాంగం ఆందోళన చెందుతున్నది. వ్యవసాయరంగానికి అదునుపదును అనేది ముఖ్యం. ఇప్పుడు వానాకాలానికి సంబంధించినంత వరకు అదును దాటిపోయిందనే చెప్పొచ్చు. ఆలస్యమయ్యే కొద్దీ ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగం ఎక్కువ అవుతుంది. అవసరం మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచినట్లు అధికారగణం పేర్కొంటున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఈసారి కూడా నకిలీ, నాసిరకం విత్తనాలు రైతులను దగాచేశాయి. వీటివల్ల రైతులకు కోలుకోలేని దెబ్బతగులుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఏపుగా పెరుగుతున్నా పంట పండే సమయానికి పూత,కాయ రాకుండా పోతుందనే అనుమానం రైతులకు నిద్రలేకుండా చేస్తున్నది. నకిలీ, నాసిరకం అమ్మేవారిపై పాలకులు కూడా అంతకఠినంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. చట్టం కూడా లోపభూయిష్టంగా ఉంది. కొత్త చట్టానికి రూపకల్పన చేసినా, దాన్ని కేంద్ర పెద్దలు అటకెక్కించారు. సమస్యల వలయంలో కూరుకొని నష్టాల ఊబిలో కూరుకుపోతున్న రైతుల్లో ఆత్మవిశ్వాసం కల్పించాలి. రైతు కన్నీరు దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

> నిజమైన స్నేహితుడు చక్కటి ఆరోగ్యం వంటివాడు. ఆరోగ్యాన్ని కోల్పోతే కాని, దాని విలువ మనకు తెలిసిరాదు.
>
> చార్లెస్ కాలెబ్ కాల్టన్



> అతిగా జాగ్రత్తపడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.
>
> సెసిల్



## ప్రజావాక్కు

### పెరిగిన బియ్యం ధరలు

బియ్యం రేటు వింటేనే గుండె గుబేల్మంటోంది. గుండెల్లో దడ పుట్టించేలా తెలుగురాష్ట్రాల్లో బియ్యంధరలు పెరిగిపోయాయి. పదులుకాదు, వందలు కాదు ఏకంగా వేలల్లో ధరలు పెరగడంతో ప్రజలు హాహాకారాలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఇవే పరిస్థితి ఇంకొంతకాలం కొనసాగితే బియ్యం కొనలేని పేద, మధ్య తరగతి ప్రజలు పస్తులతో కాలం గడపాల్సిన దుస్థితి వచ్చినా రావచ్చు. ఏరోజుకారోజు బియ్యం ధరలు పెరుగుతుండడంతో బియ్యం వ్యాపారస్తులు చెలరేగిపోతున్నారు. కృత్రిమ కొరతను సృష్టించి ప్రజలపై అధికధరలభారాన్ని నెట్టేస్తున్నారు. డిమాండ్ కంటే తక్కువ బియ్యం సరఫరా చేయడం ద్వారా కృత్రిమ కొరతను చూపిస్తున్నారు. అధికారులు తక్షణంస్పందించి మిల్లర్ల, వ్యాపారస్తులపై కొరడా ఝుళిపించాలని ప్రజలు కోరుతున్నారు. ఇక ప్రభుత్వం కూడా నిర్లక్ష్య పూరిత వైఖరి అవలంబిస్తోంది. ఎంతో ఆర్భాటంగా ధరల స్థిరీకరణ కోసం రూ.వేల కోట్ల నిధులు కేటాయించామని చెప్పిన ప్రభుత్వం బియ్యం ధరను స్థిరీకరించడానికి ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. ధరల మోతతో ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### యువతకు ఉపాధి కల్పించాలి

మనదేశంలో యువతీయువకులు ఉన్నత చదువులు చదివి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకు వెళ్లి ఉద్యోగాలుచేస్తూ అక్కడే ఉంటున్నారు. మనదేశంలో పుట్టి విదేశాలకు సేవ చేయడం సబబేనా? ఆరోజు స్వాతంత్ర్య పోరాట యోధులు బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి స్వాతంత్ర్య పోరాటం చేసి దేశం కోసం తన ధన,మానప్రాణాలు పోగొట్టుకున్నారు. మరి నేడు విదేశాలకు వెళ్లి తెల్లదొరలకు సలామ్ చేస్తూ వారికి సేవ చేయడం మంచిదేనా? పాలకులు ఈ విషయాన్ని గుర్తించి విచ్చలవిడిగా వీసాలు, పాస్‌పోర్టులు మంజూరు ఆపివేయాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### కఠిన చర్యలు తీసుకోవాలి

ఓటర్ల జాబితా తనిఖీల్లో పలువురు బిఎల్‌ఓలు, వలంటీర్లు, నిబంధనలకు వ్యతిరేకంగా విధులునిర్వహిస్తున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు, అలా నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వలంటీర్లను విధుల నుంచి తొలగించాలి. ప్రజల ఓటుహక్కు, ప్రజాస్వామ్య విలువలను అధికారులు కాపాడాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మాతృభాషలకు ప్రోత్సాహం

సిబిఎస్‌ఈ అనుబంధ పాఠశాలలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి 12వ తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధనను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించడం హర్షణీయం. మాతృభాషను బోధనా మాధ్యమంగా చేసుకుని బహుభాషా విద్యను ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేసింది. బహుభాషా విధానం చిన్నారుల ఆలోచన పరిధిని విస్తృతం చేస్తుందని కనీసం 5వ తరగతి వరకు ఈ విధానం అనుసరించాలని, 8వ తరగతి ఆ తర్వాత కూడా ఇదే విధానం మేలని జాతీయ విద్యావిధానం 2020కూడా బలంగా చెబుతుంది. నాణ్యమైన బహుభాషా పాఠ్యపుస్తకాలు లభ్యత కష్టమవుతున్న నేపథ్యంలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి పిల్లలకు 22 భారతీయ భాషల్లో కొత్త పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి రానున్నాయి. కేంద్రం తాజా నిర్ణయంతో అన్ని భాషలకు మంచి గుర్తింపు ప్రోత్సాహం లభించడమే కాక భిన్నత్వంలో ఏకత్వానికి మరింత సహాయపడుతుంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### సమస్యకు పరిష్కారమెప్పుడు?

అన్యాయానికి గురైనప్పుడు న్యాయంకోసం అభ్యర్థిస్తుంటే ఆ సమస్యను పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. డియస్సీ అభ్యర్థులు ఫలితాలొచ్చినా రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండు సంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాత పెన్షన్ కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈ మధ్య రాజకీయ కారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైనవారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలా స్పష్టమైన తీర్పునిచ్చింది సుప్రీంకోర్టుఈవిషయం తెలిపినా తెలియనట్టుప్రభుత్వం ఉంది. ఇదిన్యాయపరమైన అంశం. ఈ సమస్యకు పరిష్కారమెప్పుడు.

-సి.శేఖర్, పాలమూరు

### కఠినంగా శిక్షించాలి

మణిపూర్‌లో మహిళలపై జరిగిన దారుణ సంఘటనలు దేశ వ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. చట్టాల్లోని లొసుగులు, కేసుల దీర్ఘకాలిక విచారణ వలన నిందితులు సులువుగా తప్పించుకుంటున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలుసైతం ఉపన్యాసాలు ఇవ్వడంతప్ప బాధితులకు ఎలాంటిన్యాయం చేయడంలేదు. నిందితులకు తక్షణం ఉరిశిక్ష లాంటి కఠిన శిక్షలు విధిస్తేనే ఇలాంటి దారుణాలు తగ్గుముఖం పడతాయి. శిక్షలు లేని చట్టాలు ఎన్ని ఉన్నా ప్రయోజనం ఉండదు.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతుపక్షపాతి ప్రభుత్వం అంటే ఇదేనా?

**వ్యవసాయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడంలో కూడా వ్యవసాయ అధికారులు కీలకపాత్ర పోషిస్తారు. రైతుబంధు ద్వారా కొంత పెట్టుబడి సహాయం అందుతున్నప్పటికీ సరైన మద్దతు ధర లభించకపోవడం, ఆధునిక వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ తయారు చేయకపోవడం, వ్యవసాయరంగంలో సాంకేతిక తను జోడించడంలో విఫలమవడం, నియంత్రిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో పూర్తిగా వెనుకంజవేయడం, బ్యాంకుల్లో ఉన్న రుణాలు చెల్లించకపోవడం, లాభదాయకమైన ధరలను రైతులకు అందియడంలో విజయం సాధించలేకపోయారు. రైతు వేసిన ప్రతి పంటకు ఇన్సూరెన్స్ అవకాశం ఉన్నట్లయితే నష్టభారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది.**

**చిట్టెడి కృష్ణారెడ్డి**

ఆకలి తీర్చే అన్నదాతకు ఆకాశం కేసి చూడడం ఆగలేదు, పండించిన పంటలకు సరైన గిట్టుబాటు రావడం లేదు. పంటల భూములు సారం ఎంతుంది? ఏ పంట వేస్తే దిగుబడి వస్తుంది అని సూచనలు ఇచ్చే అధికార యంత్రాంగం అందుబాటులో లేకపోయింది. విత్తనాల ధరలు ఆకాశాన్ని అంటిపాయే. పంటలకు పట్టిన తెగుళ్లు, చీడపురుగు నివారణకు ఏ క్రిమిసంహారక మందులు వాడితే తగ్గిపోతాయో సూచనలు చేసే వ్యవసాయ నిపుణులు గ్రామగ్రామాన అందుబాటులో లేకపాయే. పండిన పంటలకు సరైన మార్కెటింగ్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకురాలేదు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో ఆన్‌లైన్‌లో పండిన పంటలను అమ్మడానికి వ్యవసాయ హబ్బులు రాలేదు. అమ్మకానికి పంటల మార్పిడి ద్వారా వచ్చే ప్రయోజనాలను విడమర్చి చెప్పే వ్యవసాయ అధికారం అందుబాటులో లేకపాయే. పెట్టుబడి సాయం కోసం ఎదురుచూసుడు తప్పులేదు. పెట్టుబడి కోసం రైతు భరోసా ఇచ్చినా అది సరిపోక ప్రైవేట్ వ్యక్తులపై ఆధారపడవలసిన అవసరం భారీగా పెరిగింది. ప్రతి సంవత్సరం బ్యాంకుల్లో తక్కువ వడ్డీ రేటుకు అప్పుతెచ్చుకొని, పంట పండిన వెంటనే ఆ రుణాన్ని తీర్చి మిగిలిన ఆ చిన్న ఆదాయంతో ఎంతో సంబరపడే రైతుకు, అప్పుల కుప్ప నిండుగా ఎప్పుడూ ఉండేటట్టు ప్రభుత్వమే చేసింది. రుణమాఫీల పేరుతో ఆశ కల్పించి, అవి సకాలంలో మాఫీ చేయకపోవడంతో తీసుకున్న అప్పులు కొండంతైపోయాయి. చక్రవడ్డీ, బారువడ్డీలు కలిపి రైతులకు ఆర్థిక భారం తడిసి మోపడయింది. రైతులను రుణ ఎగవేతదారులుగా ప్రభుత్వం చేసింది. రైతుబంధు బ్యాంకులకు బాకీలను తీర్చే బంధువైపోయింది. బ్యాంకులు రుణాలకు సంబంధించిన అకౌంట్‌లో ఏ ఇతర మార్గాల ద్వారా అకౌంట్‌లో డబ్బులు జమ అయినప్పుడు, వడ్డీ కింద వాటిని తీసుకోవడం జరుగుతుంది. దానితో రైతులు బ్యాంకింగ్ సదుపాయానికి మరింత దూరంగా వెళ్తున్నారు. ఈ పరిస్థితి కూడా రైతులను మరింత సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తుంది. సాగునీటి ప్రాజెక్టు పుణ్యమో లేక క్రమం తప్పకుండా వచ్చిన రుతువులతో సమృద్ధిగా వర్షాలు పడడంతోనో, సాగు విస్తీర్ణం పెరిగి ఉత్పత్తి పెరిగినా, ఉత్పత్తి పెరిగిన స్థాయిలో రైతుల ఆదాయాలు పెరగకపాయే. సమస్యలు తీరకపాయే. మరి రైతు రాజ్యం ఎలా అవుతుంది. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్లో అమ్మినప్పుడు నేరుగా డబ్బులు వారి బ్యాంకు ఖాతాలో వేస్తున్నారు. కానీ పంట అమ్మిన తర్వాత దాదాపుగా నెల నుంచి రెండు నెలలు సమయం తీసుకోవడంతో రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి పంట అమ్మిన ఒకటి, రెండు రోజుల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేసినట్లయితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. రైతులు పండిన ధాన్యాన్ని తూకం వేసే సమయంలో ఆ ధాన్యంలో తేమ ఉంది అని లేదా తాలు ఎక్కువగా ఉందని అనే నెపంతో రెండు నుంచి మూడు కేజీలు తరుగు కింద తీసివేస్తున్నారు. అంతేకాకుండా ఖాళీబస్తా బరువు పేరుతో మరొక కేజీని తీసి వేస్తున్నారు. ప్రభుత్వ నిర్వహణలో జరుగుతున్న మార్కెట్లను సైతం ఇలాంటివి యధేచ్ఛగా జరగడంతో సరైన మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతుకు ఈ తరుగు పేరుతో నిరంతరం దోపిడీ జరుగుతూనే ఉంది. చాలా మార్కెట్లో తూకం కొలతల్లో కూడా హెచ్చుతగ్గుల వల్ల రైతులు నష్టపోతున్నారు. గంటెడు భూమి కూడా సాగు చేయని భూస్వా



ములకి రైతుబంధు నిర్విఘ్నంగా ఇస్తున్న ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయడంలేదు. రాష్ట్రంలో ఎక్కువ శాతం భూములు కౌలు రైతుల చేతనే సాగు చేయబడుతున్నాయనేది అందరికి తెలిసిన అంశమే. కానీ కౌలు రైతుల సమస్యలను పరిష్కారంకోసం ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ వేసి, వారిని గుర్తించే విధివిధానాలు రూపొందించి, కౌలు రైతులకు ఆర్థిక సాయం చేయవలసిన అవసరంఉంది. భూస్వాములకు భూయాజమాన్య హక్కులపై ఎటువంటి ఇబ్బంది ఉండదనేభరోసా కల్పించిన రోజు కౌలు వీలునామాలు భూస్వాములు, కౌలురైతుల మధ్య స్వచ్ఛందంగా జరగడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రంలోని రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువుల పంపిణీ ప్రభుత్వం చేస్తుందని ప్రకటించినప్పటికీ, ఆ హామీ నేటికీ కార్యాచరణ దాల్చలేదు. ఆ దిశగా ఎటువంటి ప్రయత్నం సాగడం లేదు. నేడు నాణ్యమైన విత్తనాల పేరుతో రైతులు అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఒకప్పుడు వారు పండించిన పంటల్లోనే మేలు రకమైన గింజలను విత్తనాలుగా వాడేటటువంటి పరిస్థితి ఉండేది. తద్వారా విత్తనాలకు అయ్యే ఖర్చు వారి మొత్తం ఉత్పత్తి వ్యయం లేకుండా ఉండేది. గొర్రెలు, మేకలు, పశుపోషణను లాభదాయకంగా చేయడానికి అవసరమైన ప్రోత్సాహకాలను ఇచ్చినట్లయితే మాంసం, పాల ఉత్పత్తులకు ఎటువంటి డోకా ఉండదు. దానితోపాటు వీటి ద్వారా సహజమైన ఎరువుల లభ్యం అవుతాయి కాబట్టి నేల సారవంతమైనదిగా ఉండటానికి అవకాశం ఉంటుంది. కావున ఇటువంటి అంశాలపైన అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరం ఉంది. తద్వారా పంట ఖర్చు తగ్గి, దిగుబడి పెరగడంతోపాటు ఆదాయం పెరుగుతుంది. గత కొన్ని దశాబ్దాలుగా భారీ సాంకేతిక అభివృద్ధి, అవకాశాలు ప్రజల జీవితాలను మార్చేశాయి. అయితే ఈ అవకాశాలు వ్యవసాయరంగానికి గణనీయమైన ప్రయోజనం చేకూర్చలేదు. ప్రధానంగా వ్యవసాయంలో ఉత్పత్తి కేంద్రీకృత కార్యక్రమాల కోసం ఏర్పాటు చేయబడ్డాయి. ఉత్పత్తి- కేంద్రీకృత మౌలిక సదుపాయాల నుండి మార్కెట్ కేంద్రీకృత మౌలికసదుపాయాలకు మారడం, చిన్న,సన్నకారు రైతులకు మార్కెట్ యాక్సెస్ కల్పించడం అవసరం. ఇది సరైన సమయంలో సరైన మార్పు, రైతులు దీనికోసం ఎదురుచూస్తున్నారు. నేల ఆమ్లత్వం, పోషకస్థాయి, చారిత్రక దిగుబడి, ఒక క్షేత్రంలోని వాతావరణ వైవిధ్యాలను మెరుగ్గా విశ్లేషించడానికి కొత్త సాంకేతికతలను ఉపయోగిస్తున్నారు. అలాగే రైతులు వేసిన పంటలు అనివార్య కారణాల వల్ల నష్టపోయినట్లయితే వారికి పంట బీమా సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లయితే రైతులు ఇబ్బందుల నుంచి బయటపడవచ్చు. కేంద్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన ఫసల్‌బీమా యోజనా లాంటి కార్యక్రమాన్ని అన్నిరాష్ట్రాలు కూడా తీసుకురావాల్సిన అవసరం ఉంది. వర్షాలపై ఆధారపడి ఎక్కువగా పంటలు వేసే తెలంగాణ ప్రాంతంలో పంటబీమా రైతుకు ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉంటుంది. రైతుల అందరి పంట బీమాలను రాష్ట్రప్రభుత్వం చెల్లించి, పంట బీమాపై పూర్తిస్థాయి అవగాహనను ప్రతి రైతుకు వచ్చే విధంగా వివిధ కార్యక్రమాలు చేయాలి. వ్యవసాయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడంలో కూడా వ్యవసాయ అధికారులు కీలకపాత్ర పోషిస్తారు. రైతుబంధు ద్వారా కొంత పెట్టుబడి సహాయం అందుతున్నప్పటికీ సరైన మద్దతు ధర లభించకపోవడం, ఆధునిక వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ తయారు చేయకపోవడం, వ్యవసాయరంగంలో సాంకేతికతను జోడించడంలో విఫలమవడం, నియంత్రిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో పూర్తిగా వెనుకంజవేయడం, బ్యాంకుల్లో ఉన్న రుణాలు చెల్లించకపోవడం, లాభదాయకమైన ధరలను రైతులకు అందియడంలో విజయం సాధించలేకపోయారు. రైతు వేసిన ప్రతి పంటకు ఇన్సూరెన్స్ అవకాశం ఉన్నట్లయితే నష్టభారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది. ●

# దేశ ఆర్థిక పరిపుష్టికి మధ్యతరగతి బాసట!

**బి. మధుపాళీ**

భారతావనికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ల పూర్తికానున్న తరుణాన దేశ జనాభాలో 2047 నాటికి మధ్య తరగతి వర్గాల జనాభా 102 కోట్లకు చేరుతుందని, నాటి దేశ జనాభా 166 కోట్లలో 61శాతం మిడిల్ క్లాస్ వర్గాలు ఉంటారని 'పీపుల్స్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ క్లాస్ (ప్రైస్)' అనే సంస్థ విడుదల చేసిన 'ది రైజ్ ఆఫ్ ఇండియాస్ మిడిల్ క్లాస్' అనబడే నివేదిక స్పష్టం చేస్తున్నది. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతావని ఆర్థిక వ్యవస్థ సన్మార్గంలో రూపాంతరం చెందుతున్నదని, 2047 వరకు సాలీనా సగటున 6-7 శాతం అభివృద్ధి రేటు నమోదు అవుతుందని వివరించారు. ప్రైస్ సంస్థ 2014, 2016, 2021లో నిర్వహించిన సర్వేలో రెండు లక్షల కుటుంబాల వివరాలను పరిగణనలోకి తీసుకొని శాస్త్రీయ అధ్యయనం చేశారు. సాలీనా ఐదునుంచి 30లక్షల ఆదాయం నమోదు చేసిన కుటుంబాలను మధ్యతరగతి (మిడిల్ క్లాస్)గా వర్గీకరించారు. మధ్యతరగతిలో 5-15 లక్షల వార్షిక ఆదాయ కుటుంబాలను 'సీకర్స్'గా, 15-30 లక్షల ఆదాయ కుటుంబాలను 'స్ట్రైవర్స్'గా విభజించారు. ధనవంతుల్లో 30-50 లక్షల వార్షిక కుటుంబ ఆదాయం పొందే వర్గాన్ని 'నియర్ రిచ్' అని 1-2 కోట్ల ఆదాయం పొందే కుటుంబాలను 'షీర్ రిచ్' అని, 2 కోట్లకుపైగా ఆదాయం పొందుతున్న కుటుంబాలను 'సూపర్‌రిచ్' అంటూ వర్గీకరించారు. అత్యల్ప ఆదాయం పొందుతున్నవర్గాల్లో సాలీనా 1.25 లక్షల కన్న తక్కువ ఆదాయ కుటుంబాలను 'డెస్టి ట్యూట్స్' గా 1.25-5 లక్షల వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాలను 'ఆస్పైరర్స్'గా విభజించారు. దేశ ఆర్థిక రాజకీయ సంస్కరణలు ఫలిస్తే 2047 నాటికి అల్పాదాయ డెస్టిట్యూట్స్, ఆస్పైరర్స్ వర్గాల కుటుంబాలు గణనీయంగా తగ్గుతూ మధ్య తరగతి /సంపన్న కుటుంబాలు పెరుగుతాయని విశ్లేషించారు. 2047 నాటికి భారత కుటుంబ సగటు వార్షిక ఆదాయం 20 లక్షల వరకు చేరవచ్చనే శుభవార్తను వెల్లడించింది. 2016-21 మధ్యకాలంలో సంపన్నుల అభివృద్ధి రేటు 10 శాతం, మధ్య తరగతి వృద్ధిరేటు 4-7.5శాతం, పేదల్లో అభివృద్ధి రేటు 0.6 శాతం ఉంటుందని తేల్చింది. దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు క్రమంగా పెరగడం తప్పదని గ్రామీణ కుటుంబాలు ఉన్నత ఆదాయ వర్గాలకు చేరడం, పేదలు మధ్య తరగతి వర్గంలోకి, మధ్య తరగతి వర్గాలు ధనవంతుల వర్గంలోకి మారుతారని వివరించింది. 2016-21 మధ్యకాలంలో పట్టణాల్లో పేద కుటుంబాలు 7.6 శాతం పెరగనున్నట్లు అంచనా వేసింది. సంపన్న వర్గాలు పట్టణాల్లో, పేదలు గ్రామీణ భారతంలో విస్తరించారని తెలుస్తున్నది. ధనవంతుల కుటుంబాల్లో డిగ్రీ పొందిన యువత, నిరుపేదల్లో నిరక్షరాస్యులు అధికంగా ఉన్నారని నివేదిక స్పష్టం చేస్తున్నది. పేదల్లో 15శాతం పూర్తి నిరక్షరాస్యులు, 37శాతం మంది ప్రాథమిక పాఠశాల విద్య పొందిన బడుగులు ఉన్నట్లు తెలుస్తున్నది. విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆదాయం కూడా పెరుగుతున్నట్లు అధ్యయనం స్పష్టం చేసింది. ప్రైవేట్ ఉద్యోగాలు,స్వయం ఉపాధి పొందుతున్నవారిలో మధ్య తరగతి, సంపన్నవర్గాల యువత, అధికంగా ఉన్నట్లు విదితం అవుతున్నది. 2021లో పేదలు యేడాదికి సగటున 82,300 రూపాయలు ఖర్చు చేస్తున్నారని, సంపన్నుల 25రెట్లు అధికంగా రూ. 20.47 లక్షల వరకు వెచ్చిస్తున్నారని తెలుస్తున్నది. పేద వర్గాలు తమ ఆదాయంలో 67 శాతం కనీస అవసరాలకు, ముఖ్యంగా ఆహార పదార్థాల కొనుగోలుకు, మధ్యతరగతి వర్గాలు 51 శాతం, సంపన్నులు 44 శాతం ఖర్చు చేస్తున్నారని తెలిపింది. సంపన్నుల అధికంగా విలాసవంతమైన జీవన విధానాలకు (విహార యాత్రలు, ఆధునిక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, ఉన్నత విద్య లాంటి) తమ ఆదాయంలో 50 శాతం ఖర్చు చేస్తున్నారని అర్థం అవుతున్నది. దేశంలో మధ్యతరగతి వర్గాల ద్వారా ఆదాయం, వ్యయం, పొదుపు లాంటివి అధికంగా జరుగుతూ దేశ ఆర్థిక గమనానికి దోహదపడుతున్నట్లు వివరించారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల కుటుంబాలకు విద్యుత్ అందుబాటు క్రమంగా పెరుగుతున్నదని, సురక్షిత తాగునీటి లభ్యతలో మధ్యతరగతి/ సంపన్నులకు మాత్రమే లభిస్తున్నదని, పేదలు వెనుకబడి ఉన్నారని తెలుస్తున్నది. 2021లో 30 శాతంపేద కుటుంబాలకు కుళాయి నీరు లభ్యం అవుతున్నదని, 50 శాతం కుటుంబాలు టాయిలెట్స్‌కు నల్లా నీటి సౌకర్యానికి దూరంగా ఉన్నాయని తేల్చింది. డిజిటల్ అనుసంధానంలో అసమానతలు గణనీయంగా తగ్గుతున్నాయని, 85 శాతం పేదలకు సెల్‌ఫోన్ సౌకర్యం అందుతున్నట్లు, 39 శాతం పేదలు ఇంటర్నెట్ కూడా వినియోగిస్తున్నారని, 90 శాతానికిపైగా పేద కుటుంబాలు సీలింగ్ ఫ్యాన్లను వాడుతున్నారని తెలుస్తున్నది. ●

# హద్దుల్లేని హామీలతో ఖజానాపై పెనుభారం

**ఎం. ముకేశ్ వీరంటి**

రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఏర్పడినట్లు కనిపిస్తుంది. ఒకపక్క పాత పథకాలకు నిధులు లేమి, మరోపక్క కొత్త పథకాలకి నిధుల కూర్పు ఉద్యోగులకు జీతాలు, కొత్త ఉద్యోగులకు వేతనాల సర్దుబాటు, పెన్షనర్లకు పెన్షన్లు వెరసి ఒకేసారి ఖజానాపై భారం పడటంతో ప్రభుత్వ ఖజానా ఖాళీగా కనిపిస్తుండడంతో ప్రభుత్వపెద్దలకు మింగుడుపడటం లేదు. మొన్నటివరకు వర్షాలు లేక ఇబ్బందులను ఎదుర్కొన్న రైతులు పుష్కలంగా పడిన వర్షాలకు ఏరువాక సిద్ధం చేసుకుంటున్నారు. ముందస్తుగానే రైతుబంధు అందించినా గత సంవత్సరం నుంచి రైతులకు మాదిరిగా ఈయేడాది రైతుబంధు ఇవ్వలేదని రైతులు వాపోతున్నారు. సన్న, చిన్నకారు రైతులకు ఉపయోగపడేలా ఐదు ఎకరాల వరకుసాగుకు సహాయం చేస్తే బాగుండేది కానీ పథకం ప్రారంభంలో 50 ఎకరాల వరకు ఉన్న ఏమి పర్వాలేదని ధరణిలో భూస్వాములకు వ్యవసాయం చేయని వారికీ అధిక భూమిని కౌలుకు ఇచ్చిన వారికి అధికార పార్టీ నాయకులకు ఈ పథకం లబ్ధి చూకూరడంతో అసలు రైతులు సంధికాలంలో సందిగ్ధంలో పడ్డారు. ఇప్పటి వరకు కౌలు రైతులకు అందించలేదు. పోడు రైతులకు రైతుబంధు ఇస్తామన్న హామీ నేటికీ కొన్ని జిల్లాల్లో అమలు కాలేదు. ఈ పథకం కింద 2023 జూన్ 26న పదకొండో విడత రైతుబంధు పెట్టుబడిసాయం రైతుల ఖాతాల్లోకి పంపిణీ ప్రారంభమయింది. రైతులు, భూ విస్తీర్ణం పెరగడంతో ఈ సీజన్‌లో రైతుబంధు కోసం రూ. 7,720.90 కోట్లు ఖర్చు చేసి 1.54 కోట్ల ఎకరాలకుగానూ 70 లక్షల మంది రైతులకు రైతుబంధు అందించింది. అలాగే 1.5 లక్షల మంది పోడురైతులకు చెందిన నాలుగు లక్షల ఎకరాలకు కూడా రైతుబంధు సాయం అందించామని లెక్కలు చెపుతున్నా ఇంకా బ్యాంక్‌లో జమ కానీ రైతులు చాలా మందే కనిపిస్తున్నారు. అదే విధంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు కేవలం ఐదు ఎకరాల లోపల ఉన్నవారికి జమ అయ్యాయని మిగిలిన వారికి జమ కాలేదని ఇదేనిర్ణయం మొదలు తీసుకుంటే ఖజానాకు కొంచెం వెసులుబాటు దొరికేది. దీనితో ఈ పథకాన్ని వచ్చే యేడాది నుంచి కొంచెం కఠినతరం చేస్తారా అనే అనుమానాలు రాకమానడం లేదు. ఎన్నికలకోసమే ప్రారంభమైన ఈ పథకం నిజంగా దళిత సంక్షేమానికి పనికి వస్తుందనుకుంటే నిజం పొరపాటే. ఈ పథకం హుజురాబాద్ ఎన్నికలవేళ ప్రారంభించి ప్రభుత్వం ప్రెస్టేజ్‌గా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి పదిలక్షల ఆర్థిక సహాయం అందిస్తూ వారి ఆర్థిక సాధికారతకు పరిపుష్టికి దోహదపడుతున్నమని చెప్పుకుంటున్న ఈ పథకంలో లోపభూయిష్టత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. నిజంగా ఈపథకం దళిత ఉన్నతికిఇస్తే దళితబంధు కంటే ముందు దళితులకుమూడు ఎకరాల భూమి ఇవ్వాలి. దీనివల్ల దళిత కుటుంబాలకు శాశ్వత



స్థిర ఆస్తి కలిపించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. అవేవీ పట్టించుకోని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి ఇప్పుడు ఉన్న పళంగా ఖజానాపై ఈ పథకంలో భారం మోపాయి. రాష్ట్రంలో 2023 మార్చి 9 ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగినతెలంగాణ మంత్రివర్గం సమావేశంతో రెండవ విడత కింద 1,30,000 కుటుంబాలకు దళితబంధు పంపిణీకార్యక్రమాన్ని ప్రారంభించాలని, ప్రతి సంవత్సరం ఆగస్టు మాసంలో దళితబంధు వేడుకలను ఘనంగా జరపాలని నిర్ణయం జరిగింది. 1,30,000 వేల కుటుంబాలకు 10 లక్షల చొప్పున 13వేల కోట్లుఉన్న పళంగా కావాలి. దీనితో ఎన్నికల వేళ ఈ పథకానికి ప్రభుత్వం నిధులు కొరత కనిపిస్తుంది. సమాజంలో ఓట్ల శాతంలో అధిక మొత్తంలో ఉన్నా బిసిలలలో ఇతర కులవృత్తుల వారి ఓట్లను ఆకర్షించడానికి ముఖ్యమంత్రి బిసి బంధు ప్రవేశపెట్టారు. ప్రతి బిసి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించగానే జూన్ 20వ తేదీ కటాఫ్ డేట్ నిర్ణయించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలపై చిలుకు అప్లికేషన్లు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్నారు. కానీ ఒక బిసి మంత్రి గంగుల కమలాకర్ నియోజకవర్గం అయిన కరీంనగర్‌లో మాత్రమే ఈపథకం కేవలం ఒక 15మందికి ఇచ్చి మిగిలిన వారికీ నిధుల లేమి కొరతను చూపిస్తున్నారు. ఎన్నికలవేళ వరకు ఎలాగైనా పూర్తిస్థాయిలో అందరికి ఇవ్వాలని ప్రభుత్వం ఇతర మార్గాలు అన్వేషిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నా గొల్ల కుర్మలను ఆదుకోవడం లక్ష్యంగా ఏర్పడిన రెండవ విడత గొర్రెల పంపిణీలో కేంద్ర రంగ సంస్థ ఎన్ జాతీయ సహకార సంస్థ రుణసహాయం నిలిపివేయడంతో గొర్రెల పంపిణీ ఆగిపోయింది. రెండో విడతలో రూ.6085 కోట్లతో లబ్ధిదారులకు 75 లక్షల గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలనేది లక్ష్యం కానీ ఎన్సీడీసీ నుంచి 4,500 కోట్ల రుణం కోరింది. మిగిలిన రూపాయలు 1585 కోట్లకు లబ్ధిదారులకు జమచేస్తూ కొనుగోలుకు వెచ్చించాలని ప్రణాళిక. కానీ ఎన్సీడీసీ మొదట్లో హామీఇచ్చి ప్రస్తుతం చేతులు ఎత్తివేయడంతో గొర్రెల పంపిణీలో జాప్యం జరుగుతుంది. సెప్టెంబర్ నెలాఖరులోగా ఏదోవిధంగా పంపిణీచేసి ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నారు. ఇవేకాకుండా నెలవారీగా ఇవ్వాల్సిన నిధులు కార్యాలయాల భత్యాలు రెండు పడకగదులు ఇండ్ల నిర్మాణం, ఆసరా పెన్షన్లు ఉపకారవేతనాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పల్లె ప్రగతి, పంచాయతీ, ఉద్యోగుల సమ్మె, నివారణ రానున్న ఎన్నికల్లో రైతులు ఎదురు చూసే రుణమాఫీ లాంటి పథకాలకు నిధులు సేకరించడం ప్రభుత్వం వద్ద ఉన్నా ప్రధాన కర్తవ్యం. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం అసలే లోటు బడ్జెట్లో ఉండి ఎన్నికల సమీపిస్తున్న కొలది ప్రతిపక్ష పార్టీలు ఇస్తున్న హామీలకు దీటుగా మరిన్ని హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో మిగులు బడ్జెట్‌గా ఉన్న ఖజానా నేడు మూడు లక్షల కోట్ల అప్పుగా ఉందని దేశ ఆర్థిక విత్తమంత్రి సెలవిచ్చారు. ముందు ముందు ఈ అప్పు మరింత పెరిగి ప్రజలు రుణగ్రస్తులుగా మారడంతోపాటు ఖజానా లోటును పూడ్చడం దుస్సాహసంగా మారనుంది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఆలోచించకుండా అలవికాని హామీలను ఇచ్చి నేడు ఖజానాపై పెనుభారం మోపుతోంది. దీనితో ప్రజలకు అటు ప్రభుత్వానికి అప్పుల కుప్పగా మారుతుంది. ●

# జీరో ఎఫ్‌ఐఆర్‌తో మణిపూర్ పోలీసులకు కొత్త చిక్కులు



## దర్యాప్తు చేయాలంటే భయం భయం

**న్యూఢిల్లీ, జులై24:** గత కొన్ని నెలలుగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్ల కుంపటి మండుతూనే ఉంది. ఈ క్రమంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దేశ అత్యున్నత న్యాయస్థానమే దీనిని సుమోటోగా తీసుకుని విచారించింది. మరోవైపు ఇప్పటివరకు మొత్తం 7గురు మహిళలపై లైంగికదాడి జరిగినట్లు అక్కడి వర్గాలు చెబుతున్నాయి.కాగా వివిధ నేరాలపై ఆ రాష్ట్రంలో నమోదైన జీరో ఎఫ్‌ఐఆర్‌లు అక్కడి పోలీసులకు కొత్త చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 6000కు పైగా జీరో ఎఫ్‌ఐఆర్‌లు నమోదైనట్లు అక్కడి పోలీసు అధికారులు చెబుతున్నారు. వీటిని దర్యాప్తు చేసేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపాల్సి ఉండగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులతో తీవ్ర జాప్యం ఏర్పడుతోందని అంటున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే నమోదు చేసుకుంటారు. దాన్ని ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ అంటారు. ఇది నేరం ఎక్కడ జరిగితే ఆ ప్రాంతానికి సంబంధించిన పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేస్తే జీరో ఎఫ్‌ఐఆర్ నమోదు చేస్తారు. ఆ తరువాత ఆ స్టేషన్ అధికారులే ఆ కేసును సంబంధిత పోలీస్ స్టేషన్‌కి బదలీ చేస్తారు. నిర్భయ కేసు తరువాత వచ్చిన అనేక చట్టపరమైన మార్పుల్లో ఇదొకటి. జస్టిస్ వర్మ కమిటీ నివేదిక ఆధారంగా క్రిమినల్ లా సవరణ చట్టం 2013లో ఈ జీరో ఎఫ్‌ఐఆర్ ప్రక్రియను ప్రవేశపెట్టారు. మణిపూర్ అల్లర్లలో దాదాపు 50 వేల మంది నిరాశ్రయులైనట్లు అంచనా. దీంతో తమకు జరిగిన అన్యాయంపై వారంతా వివిధ పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు. వాటిని పరిశీలించిన అధికారులు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు కేసును బదలీ చేయాల్సి ఉంటుంది. ఇటీవల కుకీ తెగకు చెందిన ముగ్గురు మహిళలను మైతేయ్ వర్గానికి చెందిన కొందరు లైంగికంగా వేధించారు. ఈ ఘటన మైతేయ్ తెగ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న తౌబాల్ జిల్లాలో చోటు చేసుకుంది. దీంతో అక్కడ కేసు నమోదు చేసేందుకు భయపడిన కుకీ తెగకు చెందిన బాధితులు సైకుల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాదాపు నెల రోజుల తర్వాత కేసును సంబంధిత పోలీస్ స్టేషన్‌కు బదలీ చేశారు. ఇదే తరహా ఘటన ఇంఫాల్‌లోను చోటు చేసుకోగా సైకుల్ పోలీస్‌స్టేషన్‌లోనే ఎఫ్‌ఐఆర్ నమోదైంది. కేవలం ఈ ఒక్క పోలీస్ స్టేషన్‌లోనే 202 జీరో ఎఫ్‌ఐఆర్‌లు నమోదైనట్లు పోలీసులు చెబుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పోలీస్‌స్టేషన్‌లో ఆయా తెగల ప్రజలు జీరో ఎఫ్‌ఐఆర్ నమోదు చేస్తున్నారు. స్థానికంగా ఫిర్యాదు చేసేందుకు వెళితే అక్కడ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న తెగవారు అడ్డుకోవడమే దీనికి కారణమని తెలుస్తోంది. దీంతో తమ తెగ ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతం పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లో జీరో ఎఫ్‌ఐఆర్‌లు నమోదవుతున్నాయి. చురాచందపూర్ పోలీస్‌స్టేషన్‌లో 1,700 జీరో ఎఫ్‌ఐఆర్‌లు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాజధాని ఇంఫాల్ పరిసర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలోనే అత్యధికంగా జీరో ఎఫ్‌ఐఆర్‌లు నమోదైనట్లు సమాచారం. వీటిలో ఎక్కువ ఎఫ్‌ఐఆర్‌లు మైతేయ్ తెగకు చెందిన వారే దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులపై దర్యాప్తు చేయడం పోలీసులకు ఓ సవాలుగా మారుతోంది. ఈ రెండు తెగలకు చెందిన వారిపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌లను విచారించేందుకు పోలీసులు కూడా వెనకడుగు వేస్తున్నారు. దర్యాప్తు కోసం వారి ఇళ్లకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఒక తెగకు చెందిన పోలీసులు వస్తేనే వాళ్లు కూడా అనుమతిస్తున్నారు. లేదంటే దాడికి దిగుతున్నారు. దీంతో ఎఫ్‌ఐఆర్‌లో పేరు ఉన్న వారిని ఫోన్ ద్వారా కాంటాక్ట్ చేసి స్టేషన్‌కు రప్పించి మాట్లాడుతున్నారు. దీంతో దర్యాప్తులో తీవ్ర జాప్యం ఏర్పడుతోందని పోలీసు అధికారులు చెబుతున్నారు. మరోవైపు నెలలు గడుస్తున్నా రాష్ట్రంలోని పరిస్థితుల్లో ఏ మాత్రం మార్పు రావడం లేదు. ఎక్కడోఒకచోట ధర్నాలు, ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో వారిని అదుపు చేసి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా చూసేందుకే సమయం సరిపోతోందని, జీరో ఎఫ్‌ఐఆర్‌లపై దర్యాప్తు చేసేందుకు సమయం సరిపోవడం లేదని పోలీసులు చెబుతున్నారు.

# సూడాన్ విమానాశ్రయం వద్ద కూలిన విమానం

# నలుగురు సైనిక సిబ్బంది సహా 9 మంది మృత్యువాత

**ఖర్టోమ్(సూడాన్), జులై 24:** పోర్టు సూడాన్ విమానాశ్రయం వద్ద విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు సైనిక సిబ్బందిసహా తొమ్మిది మంది మరణించినట్లు సైన్యం తెలిపింది. ఆదివారం నాటికి సూడాన్ సైన్యానికి, పారా మిలిటరీకి మధ్య కొనసాగుతున్న యుద్ధం 100వ రోజుకు చేరుకుంది. విమానంలో తలెత్తిన సాంకేతిక కారణంగా వల్ల పోర్టు సూడాన్ విమా నాశ్రయంలో ప్రయాణికులతో వెళుతోన్న అంటోనోవ్ విమానం సోమవారం కూలిపోయిన ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో నలుగురు సైనిక సిబ్బంది కూడా ఉన్నారని సూడానీస్ సైన్యం ఆన్‌లైన్‌లో పోస్టు చేసింది. ఈ ప్రమాదంలో ఒక శిశువు మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడని సైన్యం తెలిపింది. సూడాన్ సైన్యం, పారా మిలిటరీకి చెందిన రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య గత ఏప్రిల్ 15న యుద్ధం మొదలైందని, ఆ రోజు డార్‌ఫుర్ ప్రాంతంలో రాకెట్ల దాడిలో కనీసం 16 మంది మృత్యువాత పడ్డారని అల్‌జజీరా పేర్కొన్నది. ఈ యుద్ధం దక్షిణ దార్‌ఫుర్‌లోని న్యాలా రాజధాని వద్ద మొదలైందని స్థానిక లాయర్ల సంఘం తెలిపింది. అంతేకాకుండా.. ఈ యుద్ధంలో స్నిపర్స్ పశ్చిమ డార్‌ఫుర్ ప్రజలను,చాడ్‌కు సమీపంలోని రాజధాని ఎల్-జెనెయినాను లక్ష్యంగా చేసుకున్నారు. దాంతో భీతావహులైన వేలాది మంది ప్రజలు సరిహద్దుల గుండా పారిపోతున్నారని అల్‌జజీరా తెలిపింది. పశ్చిమ డార్‌ఫుర్ ప్రాంతం నుంచి వేలాది మంది ప్రజలు సరిహద్దులకు సమీపంలో ఉన్న చాడ్‌లోకి పారిపోతూనే ఉన్నారు. అయితే చాడ్‌కు చేరుకున్న శరణార్థులతో ఘర్షణ చోటుచేకుని పెద్ద ఎత్తున హింస పెరగడాన్ని తాము గమనించామని డార్‌ఫుర్ బార్ అసోసియేషన్ పేర్కొన్నది. సూడానీస్ నగరమైన ఓమ్ దుర్మాన్‌లో నివాస ప్రాంతంలో జరిగిన వైమానిక దాడుల్లో డజన్ల కొద్దీ మరిణించారని, దాంతో సూడాన్ యుద్ధం అంచున ఉన్నట్లుయిం దని రెండు వారాల క్రితం ఐక్యరాజ్య సమితి హెచ్చరించిందని సిఎన్ఎన్ తెలిపింది. అలాగే ఈ నెల 8న జరిగిన వైమానిక దాడిలో 22 మంది ప్రాణాలు కోల్పోగా చాలా మంది గాయపడ్డారని దేశ ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపారు. దేశంలో సూడాన్ సైన్యానికి ప్రత్యర్థి సైనిక దళాలకు మధ్య అంతర్గత పోరు నెలల తరబడి కొనసాగుతున్నది. రాజధాని నగరం ఖర్తోమ్ తర్వాత ఉన్న ఓమ్ డూర్మాన్‌లోని నివాస ప్రాంతాలపై చోటుచేసుకున్న దాడి కారణంగా లెక్కలేనంత మంది గాయపడ్డారని దేశ ఆరోగ్యమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలియజేసింది. సౌదీ అరేబియాలో బుర్హాన్, దాగ్లో ప్రతినిధుల మధ్య సంధి విషయమై చర్చలు కొనసాగుతున్నాయి. అయితే సంధి విషయమై తమకు ఎటువంటి సమాచారం లేదని సూడాన్ ప్రభుత్వం తోసిపుచ్చింది.



# అమెరికా నౌకాదళానికి మొదటి మహిళా చీఫ్

**వాషింగ్టన్, జులై 24:** అమెరికా నావికా దళానికి నూతన అధిపతిగా అధ్యక్షుడు జో బైడెన్ లీసా ఫ్రాంచెట్టి పేరును ప్రతిపాదించారు. ఒకవేళ యుఎస్ సెనేట్ గనుక బైడెన్ ప్రతిపాదనను సమర్థిస్తే, అడ్మిరల్ లీసా ఫ్రాంచెట్టి అమెరికా నావికా దళాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి మహిళగా చరిత్ర సృష్టిస్తారు. జో బైడెన్ ప్రతిపాదన అయితే చేశారు కానీ అందుకు యుఎస్ సెనేట్ ఆమోదించాల్సి న అవసరముంది. అధికార యంత్రాంగాన్ని నియమించడంలో అమెరికా కాంగ్రెస్‌కు భారత పార్లమెంటు కంటే విశేష అధికారాలుంటాయి. కాకపోతే ఈ ప్రతిపాదనకు రిపబ్లికన్లు కూడా మద్దతు తెలపాల్సి ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ, లీసా ఫ్రాంచెట్టి గత 38సంవత్సరాలుగా ఆమె స్వీకరించిన ప్రతి పదవికి వన్నె తీసుకొస్తూ అమెరికా నావికా దళానికి విశేష సేవలందించారు. ప్రస్తుతం ఆమె అమెరికా నావికా దళానికి వైస్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. లీసా అమెరికా నౌకాదళంలో ఫోర్‌స్టార్ అడ్మిరల్‌గా నియమించబడిన రెండో అధికారి.

ఒకవేళ ఆమె నియామకంపై సెనెట్లో గ్రీన్ సిగ్నల్ వస్తే అమెరికా నావీకి చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన తొట్టతొలి మహిళగా నిలు స్తారన్నారు. రిపబ్లికన్లకు అమెరికా నౌకాదళం పేరు ప్రఖ్యాతలు గురించి, దాని సామర్థ్యం గురించి పరిజ్ఞానం ఉందనే అనుకుంటున్నాను. దేశఖ్యాతిని మరింతగా ఇనుమడింపజేసే విధంగా తొలి మహిళా అడ్మిరల్ నిర్ణయాన్ని వారు ఆమోదిస్తారని అనుకుంటున్నానని అన్నారు.



లీసా ఫ్రాంచెట్టి

# జ్ఞానవాపి మసీదులో సర్వేపై 26 దాకా 'సుప్రీం'స్టే

**న్యూఢిల్లీ, జులై 24:** కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వే వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు వెలువరించింది. వారణాసి కోర్టు ఇచ్చిన ఈ సర్వే ఆదేశాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. రెండు రోజుల పాటు అంటే జులై 26 సాయంత్రం 5 గంటల వరకు మసీదు ప్రాంగణంలో ఎలాంటి సర్వే చేపట్టరాదని ఆదేశించింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని వారణాసి కోర్టు గత వారం కీలక తీర్పు వెలువరించింది. కోర్టు ఆదేశాల మేరకు భారత పురావస్తు విభాగ అధికారుల బృందం సోమవారం సర్వే ప్రారంభించింది. అయితే దీన్ని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వారణాసి కోర్టు సర్వే ఆదేశాలపై స్టే విధించాలని కోరింది. ఈ పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది.

ఈ సందర్భంగా ధర్మాసనం విచారణ జరుపుతూ సర్వే సమయంలో మసీదు ప్రాంగణంలో పురావస్తు అధికారులు తవ్వకాలు చేపడతారా? అని కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనికి కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, ఒక్క ఇటుకనూ తొలగించట్లేదు. అలాంటి ప్రణాళిక కూడా లేదు. ప్రస్తుతానికి అక్కడకేవలం కొలతలు, ఫొటోగ్రఫీ, రాడార్ ప్రక్రియ మాత్రమే కొనసాగుతోంది. ఇది మసీదు నిర్మాణాలపై ఎలాంటి ప్రభావం చూపించదు' అని కోర్టుకు తెలిపారు. మసీదు ప్రాంగణంలో నిర్మాణాల తొలగింపు లేదా తవ్వకాలు చేపట్టట్లేదని ఎస్‌జి పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సిజెఐ ధర్మాసనం, సర్వేపై స్టే విధించింది. జులై 26 వరకు మసీదు ప్రాంగణంలో ఎలాంటి శాస్త్రీయ సర్వే చేపట్టరాదని స్పష్టం చేసింది. వారణాసి కోర్టు ఆదేశాలపై మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతినిచ్చింది. మొగల్ కాలంలో హిందూ ఆలయ స్థానంలో ఈ మసీదు నిర్మితమైందని, ఈ విషయాన్ని సర్వే నిర్వహించి నిర్ధారించాలని కోరుతూ నలుగురు హిందూ మహిళలు పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన వారణాసి కోర్టు, మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని కీలక తీర్పు వెలువరించింది. అయితే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీల్ చేసిన వజూఖానా ప్రాంతాన్ని మినహాయించి మసీదు ప్రాంగణమంతా కార్బన్ డేటింగ్, ఇతరపద్ధతుల ద్వారా శాస్త్రీయ సర్వే నిర్వహించాలని భారత పురావస్తు విభాగాన్ని ఆదేశించింది.



# కిమ్‌ను అదుపు చేసేందుకు మరో అణు జలాంతర్గామి రాక!

**సియోల్, జులై 24:** రోజుల వ్యవధిలోనే అమెరికాకు చెందిన రెండో అణుశక్తి జలాంతర్గామి దక్షిణ కొరియాలో లంగరేసింది. లాస్ ఏంజెల్స్ శ్రేణికి చెందిన యుఎస్ఎస్ అన్నాపోలిస్ జలాంతర్గామి జిజు ద్వీపంలో ఆగింది. ఉత్తరకొరియా క్రూయిజ్ క్షిపణి ప్రయోగాలు నిర్వహించిన కొన్ని గంటల్లోనే అమెరికా అణు జలాంతర్గామి ప్రత్యక్షం కావడం విశేషం. శత్రువుల నౌకలు, జలాంతర్గాములను ధ్వంసం చేయడానికి అమెరికా ఈ సబ్‌మెరైన్‌ను వాడుతుంది. యుఎస్ఎస్ అన్నాపోలీస్‌లో ఓ న్యూక్లియర్ రియాక్టర్ కూడా ఉంది. తాజాగా జిజు ద్వీపం నుంచి ఈ సబ్‌మెరైన్‌కు అవసరమైన నిత్యావసరాలను సేకరిస్తోంది. కానీ ఉత్తరకొరియా మాత్రం అమెరికా నౌకాదళం దక్షిణి కొరిచాకు శిక్షణ ఇస్తోందని, అందుకే ఈ జలాంతర్గామి వచ్చిందని అనుమానిస్తోంది. వారం క్రితం అమెరికా అణు క్షిపణులను ప్రయోగించే సామర్థ్యమున్న జలాంతర్గామి యుఎస్ఎస్ కెంటకీ, బుసాన్ రేవుకు వచ్చిన విషయం విదితమే. ఈ పరిణాం ఇక్కడ ఉద్రిక్తతను మరింత పెంచింది. ఈ అంశమే తాము దక్షిణ కొరియాపై అణుదాడి చేయడానికి కారణం కావచ్చుని ఉత్తరకొరియా రక్షణ మంత్రి హెచ్చరికలు జారీచేశారు. 1980ల తర్వాత ఒక ఎస్ఎస్‌బిఎన్ ఆ ప్రాంతానికి రావడం ఇదే తొలిసారి. ఓ అమెరికా సబ్ మెరైన్ దక్షిణ కొరియా జాలాల్లోకి గత వారం వచ్చింది. ఇది జరిగిన వారంలోపే మరో అణుశక్తి జలాంతర్గామి రావడం విశేషం. ఉత్తరకొరియాలోకి చొరబడి అక్కడి దళాలకు దొరికిపోయిన అమెరికా సైనికుడు ట్రావిస్ కింగ్ అప్పగింతపై చర్చలు మొదలయ్యాయి. యునైటెడ్‌నేషనల్స్ కమాండ్, ఉత్తరకొరియా ఈ చర్చలు చేపట్టాయి. ఈ విషయాన్ని అమెరికా నేతృత్వంలోని మల్టీనేషనల్ కమాండ్ వెల్లడించింది. కొరియా యుద్ధం సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యవస్థ ద్వారా ఈ చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. తాము సైనికుడి భద్రతపై ఆందోళన చెందుతున్నట్లు అమెరికా పేర్కొంది.



# అర్ధరాత్రి భార్య, మేనల్లుడిని చంపి.. గన్‌తో కాల్చుకున్న ఎసిపి




**పుణె, జులై 24:** మహారాష్ట్రలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఓ పోలీస్ అధికారి తన భార్య, మేనల్లుడిని సర్వీస్ రివాల్వర్‌తో కాల్చి, అనంతరం తనను తాను కాల్చుకుని చనిపో యాడు. ఈ ఘటన పుణెలో చోటు చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. వివరాల్లో వెళితే, అమరావతి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ భరత్ గైక్వాడ్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకున్నారు. అంతకంటే ముందు తన భార్య మోని(44), మేనల్లుడు దీపక్(35)లను తుపాకీతో కాల్చి చంపాడు.

సోమవారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. అయితే గైక్వాడ్ భార్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుణెలో ఉంటున్నారు. గైక్వాడ్ అమరావతి ఎసిపిగా విధులు నిర్వహించి ఇంటికి వచ్చిన తర్వాతే ఇలా జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. మరోవైపు ఈ ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించి, ఆ ముగ్గురినీ జూపిటర్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వారు చనిపోయి నట్లు వైద్యులు తెలిపారు. కాగా కాల్పులపై కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.


# కెనడాలో భారతీయ విద్యార్థిపై దాడి..చికిత్స పొందుతూ మృతి

**టొరంటో, జులై 24:** కెనడాలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో ఓ భారతీయ విద్యార్థి మృతి చెందాడు. గుర్‌విందర్ నాథ్ (24) ఒంటారియో ప్రావిన్స్‌లో పిజ్జా డెలివరీబాయ్‌గా పని చేస్తున్నాడు. జులై 9న మిస్సిసాగా ప్రాంత్రంలో పిజ్జా డెలివరీ చేసేందుకు వెళ్లిన గుర్‌విందర్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి, అతడి వాహనాన్ని దొంగిలించారని పలు సంస్థలు తెలిపాయి. ఈ దాడిలో గుర్‌విందర్ తల, శరీర భాగాల్లో తీవ్ర గాయాలు కావడంతో అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ జులై 14న మృతి చెందినట్లు టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం తెలిపింది.' గుర్‌విందర్ మృతి ఎంతో బాధాకరం. అతడి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాం' అని టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ సిద్ధార్థ్ నాథ్ ప్రకటించారు. గుర్‌విందర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు స్థానిక పోలీస్ అధికారి ఫిల్ కింగ్ తెలిపారు.' గుర్‌విందర్ నుంచి వాహనాన్ని దొంగిలిం చాలనే ప్రణాళికతోనే నిందితులు పిజ్జా ఆర్డర్ చేసి నట్లు విచారణలో వెల్లడైంది. దాడి అనంతరం నింది తుల్లో ఒక వ్యక్తి గుర్‌విందర్ వాహనాన్ని తీసుకుని అక్కడినుంచి పరారైనట్లు గుర్తించాం. దాడి జరిగిన ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో నిందితుడు వాహనాన్ని విడిచి వెళ్లాడు. ప్రస్తుతం వాహనాన్ని ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపించాం. నిందితుల్ని త్వరలోనే పట్టుకుంటాం' అని ఫిల్ కింగ్ తెలిపారు. జులై 27న గుర్‌విందర్ మృతదేహాన్ని భారత్‌కు తరలించనున్నారు. ప్రస్తుతం చివరి సెమిస్టర్ పరీక్షల కోసం గుర్‌విందర్ కెనడాలో ఉన్నాడని, చదువు పూర్తి కాగానే సొంతంగా పిజ్జా ఔట్‌లెట్ ఓపెన్ చేయాలని కలలు ఉన్నాడని, అంతలోనే ఇలా జరగడం ఎంతో బాధాకరమని అతడి స్నేహితులు తెలిపారు. గుర్‌విందర్‌పై దాడిని ఖండిస్తూ, అతడికి నివాళిగా సుమారు 200 మంది భారతీయ విద్యార్థులు మిస్సిసాగాలో క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారు.



# ఇండోనేసియాలో ఘోర ప్రమాదం

# పడవ బోల్తా పడి 15 మంది దుర్మరణం



**జకార్తా, జులై24:** ఇండోనేషియాలోని సులవెసి ద్వీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సామర్థ్యాన్ని మించి ప్రయాణికులను ఎక్కించడంతో ఓ పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో 15 మంది దుర్మరణం చెందారు. ఈ బోటు ఆగ్నేయ సులవెసి ప్రావిన్స్‌లో లాంటో గ్రామం నుంచి మరో గ్రామానికి వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. చెక్కతో చేసిన ఈ బోటులో కేవలం 20 మంది ప్రయాణికులు మాత్రమే వెళ్లగలరు. కానీ బోటు నిర్వాహకులు దాదాపు 50 మంది వరకు ప్రయాణికులను ఎక్కించినట్లు అధికారులు తెలిపారు. దీంతో బయల్దేరిన కాసేపటికే పడవ బోల్తా పడింది. సమాచారమందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో 15 మంది మృతదేహాలను గుర్తించారు. నీటిలో పడిపోయిన ఆరుగురిని సహాయక సిబ్బంది కాపాడగా మరో 27 మంది ఈదుకుంటూ బయటకు రాగలిగారు. ఇండోనేషియా 17 వేలకు పైగా దీవుల సముదాయం. ఇక్కడ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడానికి ఫెర్రీలు, పడవలనే ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే భద్రతా ప్రమాణాలు సరిగా పాటించకపోవడం, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి కారణాలతో తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతుంటాయి. 2018లోసామర్థ్యానికి మించి ఓ పడవలో 200 మంది ప్రయాణించడంతో అది బోల్తా పడింది. ఆ ఘటనలో 167 మంది ప్రాణాలు కోల్పోయారు.

# రష్యా ఆక్రమణ నుంచి సగం భూభాగానికి విముక్తి: అమెరికా విదేశాంగ మంత్రి

**వాషింగ్టన్, జులై 24:** యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్‌లోని చాలా భూభాగాన్ని రష్యా ఆక్రమించుకొంది. అయితే రష్యా ఆధీనంలో ఉన్న సగం భూభాగాన్ని ఉక్రెయిన్ తిరిగి సొంతం చేసుకున్నట్లు అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ వెల్లడించారు. ఓ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.' ఉక్రెయిన్ నుంచి రష్యా ఇప్పటి వరకు ఆక్రమించిన సగం భూభాగాన్ని విడిపించుకోగలిగింది. ఆ భూభాగాన్ని తిరిగి దక్కించుకునేందుకు ఉక్రెయిన్ ఎంతో శ్రమించింది. ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఈ ఎదురుదాడి ఇలానే కొనసాగుతుంది. ఇది రోజులు, వారాల్లో ముగిసేది కాదు. చాలా నెలల పాటు కొనసాగవచ్చు. ఉక్రెయిన్ దక్షిణాన ఉన్న కొన్ని గ్రామాలతో పాటు తూర్పున శిథిలమైన బఖ్ముత్ నగరం చుట్టూ ఉన్న భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది' అని అన్నారు. అమెరికా తయారు చేసిన ఎఫ్-16 యుద్ధ విమానాలను ఉక్రెయిన్ పొందుతుందా? అని అడిగిన ప్రశ్నకు ఆంటోనీ స్పందిస్తూ ఎఫ్-16 యుద్ధ విమానాలు ఉక్రెయిన్‌కు అందుతాయని నమ్ముతున్నాను. కానీ అవి చేరే లోపు వారి పైలట్లు సరైన శిక్షణ పొంది, వాటిని సమర్థంగా వినియోగించుకోవడానికి సిద్ధంకావడం ముఖ్యం' అని తెలిపారు. ఆగస్టులో 11 దేశాల సంకీర్ణ కూటమి ఉక్రెయిన్ పైలట్‌లకు డెన్మార్క్‌లో ఎఫ్-16 యుద్ధ విమానాలను నడిపేందుకు శిక్షణ ఇవ్వనుంది. రొమేనియాలో కూడా ఈ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఎఫ్-16 యుద్ధ విమానాల కోసం ఉక్రెయిన్ చాలా కాలం గా అమెరికాకు విజ్ఞప్తి చేస్తోంది. అయితే గత నెలలో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవన్ తుది నిర్ణయం తీసుకోలేదు. యుద్ధ విమానాల పంపిణీ, శిక్షణకు కనీసం 18 నెలల సమయం పడుతుందని అమెరికా అధికారులు అంచనా వేశారు.




# ఆర్‌ఆర్‌టిఎస్‌కు రూ.415 కోట్లు ఇవ్వాల్సిందే: ఢిల్లీ సర్కార్‌కు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, జులై 24:** రీజనల్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ (ఆర్‌ఆర్‌టిఎస్)కు రెండు నెలల్లో రూ. 415 కోట్లు చెల్లించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. ఆమ్ ఆద్మీ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం గత మూడేళ్లలో ప్రకటనల కోసం రూ.1000 కోట్లు ఖర్చు చేయగలిగినప్పుడు తప్పనిసరిగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సైతం నిధులు సమకూర్చవచ్చు అంటూ జస్టిస్ ఎస్‌కె కౌల్, జస్టిస్ సుధాన్షు ధులియా ధర్మాసనం మందలించింది. గత విచారణలో అయితే ఆర్‌ఆర్‌టిఎస్ ప్రాజెక్టు కోసం నిధులను ఖర్చుచేయలేమని ఢిల్లీ ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టుకు తెలిపింది. దీంతో ధర్మాసనం గత మూడేళ్లలో చేసిన ప్రకటనల జారీ కోసం చేసిన ఖర్చులకు సంబంధించిన వివరాలను రెండువారాల్లోగా ఇవ్వాలని గతంలో ఆప్ సర్కార్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది. రీజనల్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ అనేది ఢిల్లీ, ఘజియాబాద్, మీరట్ నగరాలను కలుపుతూ నిర్మిస్తున్న రైలు కారిడార్. దీని పొడవు 82 కిలోమీటర్లు, ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.31,632 కోట్లు, ఈ మార్గంలో సెమీ హైస్పీడ్ రైళ్లు నడవనున్నాయి. ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు సాగుతున్నాయి. ర్యాపిడ్ ఎక్స్ ప్రాజెక్ట్ ఫేజ్ 1 కింద ఉన్న మూడు ర్యాపిడ్ రెడ్‌కారిడార్లలో ఇదీ ఒకటి. అయితే ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించేందుకు ససేమిరా అనడంతో సుప్రీంకోర్టు మందలించింది.



# మద్యం తాగి కారు నడిపిన న్యూజిలాండ్ మహిళా మంత్రి రాజీనామా

**వెల్లింగ్టన్, జులై 24:** ఆమె ఓ దేశ న్యాయశాఖ మంత్రి. మద్యం తాగి కారు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదానికి కారణం అయ్యారు. అక్కడికి చేరుకున్న పోలీసులు బ్రీతింగ్ పరీక్ష నిర్వహించగా ఆమె మోతాదుకు మించి మద్యం తాగినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆమెను అరెస్టు చేయబోగా తీవ్రంగా ప్రతిఘటించారు. కానీ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. విషయం గుప్పుమనడంతో చివరికి పదవికి రాజీనామా చేశారు. ఈ ఘటన న్యూజిలాండ్‌లో చోటు చేసుకుంది. న్యూజిలాండ్ న్యాయశాఖ మంత్రి కిరి అలెన్‌ను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఆమె పదవికి రాజీనామా చేశారు. మద్యం తాగి కారును అతివేగంగా నడిపారు. దీంతో ఓ పార్కింగ్‌లోని వాహనాలను ఆమె కారు ఢీకొంది. వెంటనే పోలీ సులు అక్కడకు చేరుకుని పరీక్షించగా ఆమె మద్యం తాగినట్లు తేలింది. దీనికి తోడు ఆమె అరెస్టుకు సహకరించ లేదు.చివరికి ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తరలించి నాలుగుగంటలపాటు ఉంచారు. తాజాగా ఆమె కోర్టులో కేసును ఎదు ర్కోవాల్సి ఉంది. ఈ కారణంగా మంత్రి సోమ వారం పదవికి రాజీనామా చేశారు.



## ఐఐటి విద్యార్థి కార్తిక్ అదృశ్యం


కార్తిక్ (ఫైల్)

**కంది, జులై 24, ప్రభాతవార్త:** ఐఐటి హైదరాబాద్‌లో రెండో సంవత్సరం విద్యను ఆర్జిస్తున్న విద్యార్థి కార్తిక్ (21) క్యాంపస్ నుంచి అదృశ్యమైనట్లు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రాజేష్‌నాయక్ తెలిపారు. ఎస్ఐ రాజేష్‌నాయక్ కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా మిర్యాలగూడ వాటర్‌ట్యాంక్ తండాకు చెందిన విద్యార్థి కార్తిక్ ఐఐటి హైదరాబాద్‌లో రెండో సంవత్సరంలో విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ నెల 19న కార్తిక్ తల్లిదండ్రులు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వస్తుండటంతో ఆదరాబాదరగా అతడి తల్లిదండ్రులు క్యాంపస్‌కు వచ్చి పరిశీలించారు. అయితే ఈ నెల 17న కార్తిక్ క్యాంపస్ నుంచి బయటకు పోయి తిరిగిరాలేదని తెలుసుకుని తల్లిదండ్రులు నివ్వెరపోయారన్నారు. విద్యార్థి కార్తిక్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా పరిశీలిస్తే విశాఖ వైపు వెళ్లినట్లు తెలుసుకుని పోలీసుల సహకారంతో తల్లిదండ్రులు విశాఖ వెళ్లినట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ వివరించారు.

## స్మితాసభర్వాల్‌కు ఎమ్మెల్యే రఘునందన్‌రావు కౌంటర్

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి ఆ తరువాత వారిపై సామూహికంగా అత్యాచారానికి పాల్పడటం దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఐఎఎస్ అధికారి స్మితాసభర్వాల్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. చరిత్రలో ఎలాంటి కలహాలు జరిగినా మహిళలు నిస్సహాయ స్థితిలో నిలుస్తున్నారంటూ ఆవేదన వ్యక్తంచేస్తూ ఈ ట్వీట్‌ను రాష్ట్రపతికి కూడా ట్యాగ్ చేశారు. ఈ ట్వీట్‌పై బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు కౌంటర్ ఇచ్చారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరిగే ఘటనపై స్మితాసభర్వాల్ సత్వరమే స్పందిస్తుంటారని, మీరు తెలంగాణలో జరిగిన దుర్ఘటనపై కూడా స్పందించాలన్నారు. నల్గొండ జిల్లాలో ఒక దళిత మహిళా సర్పంచ్‌పై రక్తం వచ్చేలా దాడి చేశారని, దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు.

## విలాసాలకు రాష్ట్ర సంపద దుబారా

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** రాష్ట్ర సంపదను విలాసాలను వాడుకుంటూ, ఒక్కొక్కరి నెత్తిపైన రెండు లక్షల రూపాయల అప్పు పెట్టిన మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. సోమవారం ఈ మేరకు ట్వీట్ చేశారు. రాష్ట్రం పేరుతో అప్పులు చేసి దొర పప్పుకూడు తింటూ ప్రజలకు చిప్ప చేతిలో పెడుతున్నారన్నారు. బంగారు తనకలాంటి ధనిక రాష్ట్రాన్ని తన ధన దాహానికి బలి చేసాడన్నారు. అప్పుపుట్టనిదే, ఉన్న భూములు అమ్మనిదే రాష్ట్రం ముందుకు పోలేని దీనస్థితికి తీసుకుని వచ్చాడన్నారు. రూ.5లక్షల కోట్లు అప్పులు తెచ్చినా రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వలేకపోయే అన్నారు. స్కాములతో నిధులన్ని స్వాహా చేసి, స్కీములను కాం చేశాడన్నారు. ఇంతకాలం దోచుకుతిన్నది చాలక ఎన్నికలకు మూడు నెలల ముందు, పథకాలకు అప్పులు కావాలని కేంద్ర వద్ద కొత్త డ్రామాకు తెర లేపుతున్నాడన్నారు. మరో లక్ష కోట్ల అప్పులకు తంటాలు పడే కెసిఆర్, తెచ్చిన ఐదు లక్షల కోట్ల అప్పులతో రుణామాఫీ కింద 21లక్షల కోట్లు ఎందుకు మాఫీ చేయలేదన్నారు. 12లక్షల మంది పక్కా ఇండ్లకు దరఖాస్తు పెట్టుకుంటే ఎందుకు కట్టలేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఎందుకు కొన్నియ్యలేదన్నారు. 50లక్షల మంది నిరుద్యోగులకు రూ.3016 రూపాయల నిరుద్యోగ భృతి, కాంట్రాక్టర్లుకు రూ.37వేల కోట్ల రూపాయలను విడుదల చేయలేదన్నారు. చేసిన అప్పులను సొంత ఖజానాకు మళ్లించి రాష్ట్ర సంపదను విలాసాలకు వాడుకుంటున్నారన్నారు.



బిసి మహిళా ధర్నాలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, డా. పద్మలత తదితరులు

## పార్లమెంట్‌లో మహిళా బిల్లు పెట్టి బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలి

### జంతర్‌మంతర్ ధర్నాలో ఎం.పి. ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, జులై 24,ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో మహిళా బిల్లుపెట్టి ,బిసిమహిళలకు సబ్‌కోటా కల్పించాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద బిసి మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు డా.ఏ పద్మలత ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. దీనికి ఏపీ,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈకార్యక్రమానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగిస్తూ పార్లమెంట్‌లో బిసి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళా బిల్లుకు సార్థకత లేదన్నారు. ఇప్పటికే మహిళా బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని, లోక్‌సభలోనూ బిల్లు ప్రవేశపెట్టి పూర్తి చేయాలన్నారు.మహిళాబిల్లు గురించి గొంతులు చించుకుని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బిసి మహిళల గురించి వారికి జరుగుతున్న అన్యాయాలగురించి,అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మహిళల రక్షణకు ఇప్పటికే అనేక చట్టాలు ముఖ్యంగా వరకట్న నిషేదచట్టం, అత్యాచార నిరోధచట్టం, నిర్భయ ,బాల్యవివాహాల నిరోదకచట్టం, దిశాచట్టం లాంటి 19చట్టాలు వచ్చినా హత్యాచారాలు తగ్గడం లేదన్నారు. ముఖ్యంగా ఇలాంటి ఘటనలకు మద్యపానం కారణమవుతుందని కావున సంపూర్ణ మద్యపాన నిషేదం విధించాలన్నారు. బిసి సంక్షేమసంఘం అధికారప్రతినిధి,ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో మహిళా నాయకులు కే.సుభాషిని, ఏలూరు విజయలక్ష్మి, బిసి యువసేన శరత్‌కుమార్, పితాని ప్రసాద్, ఎన్ఆర్ఐ తాతా కృష్ణారావు, భార్గవి, మట్ట వీరబాబు ,గురుదేవ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేయాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ రైతు సంఘాల నేతలు డిమాండ్

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులకు 24గంటల ఉచిత కరెంట్ అందించాలని వివిధ రైతుసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ ఆధక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. దీనికి తెలంగాణ రాష్ట్రరైతుసంఘం,తెలంగాణ ప్రగతిశీల రైతుసంఘం ,అఃలభారత రైతు సమాఖ్య తెలంగాణ రైతుకూలి పోరాట సమితి ,అఃలభారత విప్లవ రైతుసంఘం ,మైదానప్రాంత గిరిజన సంఘం తదితర రైతు సంఘాల నాయకులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నసమయంలో ప్రకటించారని అతర్వాత 7గంటల ఉచిత విద్యుత్ అమలువుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014నుంచి 24గంటల ఉచిత విద్యుత్ వల్ల రైతాంగం సంతోషంగా ఉందని ఏసమయంలోనైనా విద్యుత్‌ను వినియోగించుకోవడానికి ఏర్పడిన వసతిపట్ల ఊరటగా భావించిందన్నారు. అయితే ఇటీవల సిఎండీ ప్రభాకర్‌రావు చేసిన ప్రకటన సింగ్ ఫేస్‌ద్వారా వ్యవసాయానికి ఉచిత కరెంట్ అందిస్తున్నామని మాట్లాడారని.. వ్యవసాయానికి సింగిల్ ఫేస్‌సరిపోదని త్రీఫేస్ ద్వారా 24గంటల కరెంట్‌ని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి 3 లేదా 8గంటలు కరెంట్ వ్యవసాయానికి సరిపోతుందని చేసిన ప్రకటన పట్ల రైతాంగం ఆందోళనలో పడిందన్నారు.

# టిఎస్ ఐపాస్ వల్ల ఒనగూరిన ప్రయోజనాలేమిటి?

> సర్కారుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సూటి ప్రశ్న

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు, తద్వారా ఆయా ప్రాంతాలలో ఏర్పడ్డ పరిశ్రమలలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిం చేందుకు ఏర్పాటు చేసిన టిఎస్ ఐ పాస్ వల్ల ఒనగూరిన ప్రయోజనాలు ఏమిటో...? సర్కారు స్పష్టం చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవరెన్స్ డిమాండ్ చేసింది. ఈ మే రకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సోమవారం నాడు ఐటి, పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌కు ఒక లేఖ రాశారు. టిఎస్ ఐ పాస్ ఏర్పాటు చేయడం అనేది మంచి సంకల్పమేనని అయితే దీనివల్ల సర్కారు చెబుతున్నట్లుగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాలేదని, ఏదో కొంతమేర వచ్చాయని, దీనివల్ల లక్షల సం ఖ్యలో ఉద్యోగాలు వచ్చాయనడం కూడా పూర్తిగా అబద్ధమని ఆయన తెలిపారు.

గత జనవరి నెలలో పరిశ్రమల మంత్రి కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో టిఎస్ ఐ పాస్ ఏర్పాటయ్యాక 3.30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని, దీని వల్ల ఆయా ప్రాంతాలలో 22.50 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగా లు లభించాయని చెప్పారని పద్మనాభ రెడ్డి తెలిపారు. స్వయంగా మంత్రి కెటిఆర్ టిఎస్ ఐ పాస్ వల్ల భారీ ప్రయోజనాలు కలిగాయని వెల్లడించడంతో తమ సంస్థ స మాచార హక్కు చట్టం కింద పరిశ్రమల శాఖకు లేఖ రాయగా అక్కడి నుంచి అందిన సమాచారంలో మంత్రి వెల్లడించిన వివరాలన్నీ పచ్చి అబద్దాలుగా తేలాయని ఆయన తెలిపారు. టిఎస్ ఐ పాస్ ఏర్పాటయ్యాక 2.67 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చే అవకాశం వుందని, దీనివల్ల 17.82 లక్షల కోట్ల ఉద్యోగాలు వచ్చే వీలు ఒదని మాత్రమే పరిశ్రమల శాఖ చెప్పిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో ఇప్పటి వరకు ఎన్ని లక్షల కోట్ల రూపాయలు నికరంగా వచ్చాయో...? ఎన్ని లక్షల మ ందికి ఉద్యోగాలు లభించాయో...? పరిశ్రమల శాఖ చెప్పలేక పోయిందని పద్మనాభ రెడ్డి తెలిపారు. సర్కారు గణాంకాలు పరిశీలిస్తే ఆలు లేదు...చూలు లేదు...కొడుకు పేరు సోమలింగం అన్న చందాన వుందని ఆయన తెలిపారు. మంత్రి కెటిఆర్ మాత్రం రాని పెట్టుబడులను వచ్చినట్లు రాని ఉద్యోగాలు వచ్చేసినట్లు మీడియాకు ఊదర గొట్టడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు.

తమ సంస్థ చేసిన పరిశీలనలో టిఎస్ ఐ పాస్ వల్ల ఇప్పటి వరకు కేవలం పది పరిశ్రమలకు అనుమతి లభించాయ ని, వీటికి సుమారు 18 కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చి వుంటాయని, వీటివల్ల కేవలం 26 మందికి ఉద్యోగాలు వచ్చి వుంటాయని ఆయన తెలిపారు. టిఎస్ ఐ పాస్ వల్ల అనుమతులు పొందిన పరిశ్రమల్లో చాలా వరకు పిండిమరలు, వెల్డింగ్ పనులు, ఇటుక పనులు, స్టోన్ క్రషర్ వంటివే వున్నాయని, ఈ తరహా పరిశ్రమలు ఇ ంతకు ముందు కూడా వున్నాయని ఆయన వెల్లడించారు.

పెద్ద పరిశ్రమలు వచ్చాయని సర్కారు చెబుతున్నా ఇప్పటి వరకు ఒక్కటి కూడా రాలేదని ఆయన తెలిపారు. టిఎస్ ఐ పాస్ నుంచి అనుమతులు వచ్చినట్లుగా చెబుతున్న మెట్రో రైల్, జిఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లు, బిడిఎల్ వున్నాయని, ఇవన్నీ ప్రభుత్వ రంగ సంస్థలనీ వీటికి కేంద్రం అనుమతులు ఇవ్వాల్సి వున్నాయని పద్మనాభరెడ్డి తెలిపారు.

దీంతోపాటు రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన కంపెనీలకు కూడా టిఎస్ ఐపాస్ అనుమతులు ఇచ్చిందని చెప్పడం విడ్డూరంగా వుందని ఆయన ఎద్దేవా చేశారు.

## మైనారిటీలను మోసగించేందుకు సిద్ధమైన సిఎం

### బిజెపి నేత మర్రి శశిధర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న మైనార్టీలను మోసం చేసేందుకు సిఎం కెసిఆర్ సిద్ధమయ్యారని బిజెపి నేత మర్రి శశిధర్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఓట్ల కోసమే మైనార్టీలకు ఆర్థిక సాయం జిఓ అన్నారు. ప్రభుత్వ జిఓలు తేదీలు ఎందుకు ప్రకటించలేదన్నారు. ప్రభుత్వం జిఓపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని, గతంలో ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించలేదన్నారు. రెండున్నర లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అప్లికేషన్ పేరుతో దరఖాస్తులపై ఒక్కోరి నుంచి రూ.2500 నుంచి రూ.5000 వరకు వసూలు చేస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీలకు ఆర్థిక సాయం చేస్తే క్రిస్టియన్, బుద్ధిష్ట్, సిక్ వంటి మైనార్టీలకు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. నిరుద్యోగ భృతి, వృద్ధాప్య పెన్షన్ల వయస్సు 57 సంవత్సరాలకు తగ్గిస్తామన్నారు. ఇచ్చిన హామి ఏమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అందరికి సాయం చేస్తుందన్నారు. పస్మందా ముస్లింలకు బిజెపి సాయం చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసమే మైనార్టీలకు జిఓ అన్నారు.


సోమవారం బిజెపి రాష్ట్రష కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ నేత శశిధర్‌రెడ్డి

## దివ్యాంగుల సంక్షేమంపై సిఎం కెసిఆర్ చర్చకు రావాలి

### టిపిసిసి దివ్యాంగుల విభాగం చైర్మన్ ఎం వీరయ్య

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశుసంక్షేమశాఖలో విలీనం చేసి గత తొమ్మిదేళ్ళుగా క్షోభకు గురిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వికలాంగుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలపై చర్చకు రావాలని టిపిసిసి వికలాంగుల విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య పత్రికా ప్రకటనలో సవాల్ చేశారు. వికలాంగులకు రూ. 4016 పెన్షన్ రావడానికి కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం పోరాటఫలితమే అని ఆయన పేర్కొన్నారు. వికలాంగులకు బడ్జెట్‌లో 5శాతం కేటాయింపులు చేయడంలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 10,46,822 మంది వికలాంగులు వుండగా మీరు ఇపుడు కేవలం ఐదులక్షల మందికి మాత్రమే పింఛన్లు ఇస్తున్నారని ఆయన ప్రకటనలో వివరించారు. 2011లో ఏడు రకాల వికలాంగులు వుండేవారని ఇపుడు 21రకాల వికలాంగులు వున్నారని 2023 వరకు సుమారు 16లక్షల వరకు వికలాంగులు పెరగివుంటారని ఆయన ఉజ్జాయింపుగా సూచించారు. సుమారు పదకొండున్నర లక్షల మందికి వికలాంగుల పింఛన్ ఇవ్వడంలేదని ఆయన ఆరోపించారు. వికలాంగులకు 150 రోజులు ఉపాధిహామి పథకం ద్వారా ఉపాధికల్పించాలని 25శాతం అదవనంగా వేతనం ఇవ్వాలని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో వుండగా చట్టం చేసి ఆచరించినది ఇపుడు కెసిఆర్ తుంగలో తొక్కారని ఆరోపించారు. దళితబంధులో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ కలిపించాలని కోరారు.

## బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లకు చెల్లుచీటీ

### ప్రజలను మోసగించడంలో కెసిఆర్ దిట్ట

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** ప్రజలను మోసం చేయడంలో తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మించిన నాయకుడు లేరని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నిందించారు. సోమవారం శాసనసభ సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తానని హామి ఇచ్చిన కెసిఆర్ నిలుపుకోలేదని విమర్శించారు. దళిత మూడెకరాల భూమి హామిని ప్రశ్నిస్తే కొనేందుకు భూమి దొరకడంలేదని సాకులు చూపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ హాయాంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకొని రాగా దానిని కెసిఆర్ ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్ గా పేరు మార్చి దానిని అటుకెక్కించాడని ఆరోపించారు. ఇక 'దళితబంధు' పథకం హుజురాబాద్ ఉప ఎన్నికవరకు మాత్రమే పరిమితం అయిందని జీవన్ ఎకసెక్కాలు చేశారు. గత ఆర్థిక యేడాది రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 1500 మందికి దళితబంధు ఇస్తామని చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరం దళితబంధు కోం 17,700 కోట్లు కేటాయింపులు చేసినట్లు ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంది. ఆర్థిక ముగిసి నాలుగు నెలలు గడిచినా ఇప్పటికి దళితబంధు ఇవ్వలేదు. 2023-24లో దళిత బంధుకు 17700 కోట్లు కేటాయించాడని కానీ గతంది అమలు చేయలేదు కొత్తది అమలు చేయడంలేదని విమర్శించారు.

రాష్ట్రంలో ఏ ఒక్క బిసికి నయాపైసా ఆర్థిక సహాయం చేయని ప్రభుత్వం ఏదైనా వుందంటే అది ఏకైక కెసిఆర్ ప్రభుత్వం మాత్రమే అని ఆయన విమర్శించారు. బిసిలలో కొన్ని సామాజిక వర్గాలకు మాత్రమే ఆర్థిక సహాయం అని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి వరకు ఎంతమంది బిసిలకు ఆర్థిక సహాయం అందించారో చెప్పాలని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. మైనార్టీబంధు ఇస్తామని జీవో జారీ చేసింది. గడచిన ఐదేళ్ళలో మైనార్టీ కార్యాచరణప్రణాళిక ఏమైనా ఆచరించారాఅని ఆయన నిలదీశారు. మైనార్టీలకు 80వేలు ఇస్తామని జీవో ఇచ్చారు. ఇపుడు లక్షరూపాయలని జీవో తెచ్చారు. తెలంగాణ వస్తే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని భావించాం. తెలంగాణ కోసం కెసిఆర్ ఒక్కరే త్యాగం చేశారా?నిరుద్యోగులు, యువత పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చింది. మైనార్టీలను కెసిఆర్ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్ రద్దుచేస్తామని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని ఆయన గుర్తు చేశారు.

ముస్లిం రిజర్వేషన్లు మతపరమైనవి కావని గుర్తించాలని కేంద్రమంత్రి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డికి జీవన్‌రెడ్డి అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. మైనార్టీలలో కూడా సామజికంగా ఆర్థికంగా వేదనకు గురయ్యే వారు ఉన్నారని అలాంటి అణగారిన వర్గాలకు మాత్రమే ఈ రిజర్వేషన్‌లు దోహదపడుతాయని జీవన్‌రెడ్డి భాష్యం చెప్పారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే బలహీనవర్గాల రిజర్వేషన్ పెంచుతామని జీవన్ రెడ్డి వెల్లడించారు. గిరిజనులకు రిజర్వేషన్ పెంపు కోసం కేంద్రం సహకరించడంలేదని చెప్పే కెసిఆర్ మరి మోడీతో 2020 వరకు ఎందుకు అలాయ్‌బలాయ్ తీసుకొన్నాడని ప్రశ్నించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లులు అన్నింటికి ఎందుకు మద్దతు తెలిపారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎందుకు జాతీయ హోదాసాధించలేదని నిలదీశారు.

## మహిళలను మోసం చేసిన సిఎం కెసిఆర్

### కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి



**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలోని 50 లక్షల మంది మహిళలను మోసం చేశారని కేంద్రమాజీ మంత్రి రేణుకచౌదరి ఆరోపించారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, చేసిన అవినీతి వల్ల ఈ ప్రభుత్వం పతనం అవుతుందని ఆమె జోస్యం చెప్పారు. అభయహస్తం, బంగారు తల్లి పథకాలను నిలిపివేసి మహిళలకు అన్యాయం చేశారని ఆరోపించారు. డ్వాక్రా రుణాలు చెల్లించని మహిళలను ఇబ్బంది పెడుతున్నారని ఆమె విమర్శించారు. ఐదులక్షల పొదుపుసంఘాలను మోసం చేసిన ఘనత కెసిఆర్‌ది అని ఆమె ఎకసెక్కాలు చేశారు. ప్రభుత్వం నుంచి తెలంగాణ మహిళలకు ఏలాంటి సహాయం అండడంలేదు. కెసిఆర్ మొదటి క్యాబినెట్ లో మహిళా మంత్రి లేరని ఆయనకు మహిళల పట్ల వున్న గౌరవం తెలుస్తుందని అన్నారు. పాల్వంచ కెటిపిఎస్ అభివృద్ధి చేసింది కాంగ్రెస్ అని స్వోత్కర్షలు చెప్పుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నీరు రాలేదని కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతోనే నీరు వస్తుందని ఆమె చెప్పారు. కాళేశ్వరం వల్ల కొత్తగా సాగులోకి వచ్చిన ఎకరాలు ఎన్నో వారు గుండెల మీద చెయ్యివేసుకొని చెప్పాలని సవాల్ విసిరారు గిరిజనుల హక్కులు కాలరాసినది బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం అని ఆమె అన్నారు.

## జనచైతన్యం, సమాజహితాన్ని కోరేవి కవితాక్షరాలు

### ● తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు


మధుకవనం కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న టి.కిషన్‌రావు, మధుసూదన్‌రెడ్డి, బైసాదేవదాసు, హరిదాసు తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 24, ప్రభాతవార్త :** భాష ఏదైనా ప్రజలను జాగృత పరుస్తూ సమాజ హితాన్ని కోరేవే కవితాక్షరాలు, అసలైన కవిత్వమని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అన్నారు. సోమవారం సాయంత్రం తెలంగాణ తెలుగుభాషా సంరక్షణ సమితి సౌజన్యంతో తన కార్యాలయంలో జరిగిన డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి రచించిన మధుకవనం కవితా సంపుటి ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ ఈ సంపుటిలో గ్రామీణ వాతావరణం, బడుగుల బతుకు వెతలు, యువచైతన్య అంశాలనే కవితా వస్తువుగా చేసుకొని పామరులకు సహితం సులువుగా అర్థమయ్యేలా కవితలను అద్భుతంగా పండించారని కొనియాడారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత కవి, కాలమిస్టు డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి తన తీపి చేదు జీవన అనుభవాలను పునాదులుగా సమాజ అవలక్షణాలు, సుగుణాలను తనదైన శైలిలో కవితలను వ్రాయడం జరిగిందని, పాఠకులకు ఆకర్షించే గ్రంథానికి ప్రయోజనం ఒనగూరుతుందని అన్నారు. విశిష్ట అతిథులు దాస్యం సేనాధిపతి, బైపా దేవదాసులు మాట్లాడుతూ వస్తు ఎంపికలో వైవిధ్యాన్ని పాటిస్తూ రచయిత కవిగా శిల్పంలో చతురత ప్రదర్శించారని, మధుకవన కవిత్వంలో మనసును రంజింపజేసే భావాలు దర్శనమిచ్చాయని కొనియాడారు. ఆత్మీయ అతిథి డా. ఎం.హరిదాసు మధుసూదన్‌రెడ్డి సాహిత్య తృష్ణ కొనయాడదగిందని, కవిత్వంతోపాటు కాలమిస్టుగా తెలుగురాష్ట్రాల్లో పేరుపొందడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఐనంపూడి శ్రీలక్ష్మి, పి.జయ, రాజేశ్వరరావు, బి.కిషన్, ఎ.దయాకర్, విశ్వవిద్యాలయ సిబ్బంది, సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు. చివరిగా మచ్చ హరిదాసు రచించిన మచ్చవీరయ్య భక్తితత్వ ప్రకాశిక గ్రంథాన్ని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు టి.కిషన్‌రావు ఆవిష్కరించి ఆయన్ను అభినందించారు.

## సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో సిఐడి మరో ఘనత

### ● సిఇఐఆర్ పోర్టల్‌తో 95 రోజుల వ్యవధిలో 4,083 ఫోన్లు బాధితులకు అందజేత



**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో సిఐడి మరో ఘనతను అందుకుంది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఈఐఆర్)ను వాడి గడచిన 95 రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 49,621 సెల్‌ఫోన్ చోరీల కేసులు నమోదుకాగా ఇందులో 9720 ఫోన్లను గుర్తించే వీలుండడ ంతో వాటిపై దృష్టి సారించారు. ఇందులో 4083 సెల్‌ఫోన్లను బాధితులకు అంద చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ సోమవారం మీడియాకు వెల్లడించారు. సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందుకు సిఈఐఆర్‌ను గత ఏప్రిల్ నెలలో ప్రారంభించడం తెలిసిందే. దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను ఏప్రిల్ 18వ తేదీన అందజేశారు. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ మహేష్ భగవత్ వ్యవహరిస్తున్నారు. ఈ పోర్టల్ అమలు వల్ల ఇప్పటి వరకు సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 49,621 సెల్ ఫోన్లు చోరీ లేదా మిస్సింగ్ అయినట్లు గుర్తించారు. ఇందులో గుర్తించేందుకు అవకాశం వున్నవి 9720 తేలింది. ఇదే సమయంలో 4083 ఫోన్లను ఆయా ప్రాంతాలలో స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. మొత్తం మీద సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా సెల్‌ఫోన్ చోరీ లేదా మిస్సింగ్ కేసుల పరిష్కారం 42 శాతంగా వుంది. మొత్తం సెల్‌ఫోన్ రికవరిలో సైబరాబాద్‌లో 554 వుండగా, రాచకొండలో 321 వరంగల్‌లో 300, హైదరాబాద్‌లో 265 వున్నాయి. కాగా సిఈఐఆర్ పోర్టల్ రాష్ట్రంలో సమర్థవ ంతంగా అమలులో సెక్యూరిటీ డిజి కె.రాజశేఖర్, డైరక్టర్ మురళీకృష్ణ, అదనపు డైరక్టర్ రాఘవరెడ్డి కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో సిఈఐఆర్ పోర్టల్ పక్కాగా అమలవుతున్నందుకు డిజిపి అంజనీ కుమార్ సిఐడి బృందాన్ని అభినందించారు.

రూ.3 కోట్ల విలువైన టమాటా పంట పండించిన

## రైతు దంపతులను అభినందించిన సిఎం కెసిఆర్

### డిమాండ్ అదిరిపోతున్న సమయంలో జాక్‌పాట్ కొట్టేసిన మెదక్ జిల్లా రైతు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 24:** గత కొన్నివారాలుగా కూరల్లో టమాటాలు తగినన్ని వేసుకోలేక సగటు జీవి ఎన్ని అవస్థలు పడుతున్నాడో ప్రత్యేకంగా చెప్పనక్కరల్లేదు. అందుకు కారణం అకాశాన్నంటుతున్న టమాటా ధరలే. దేశ వ్యాప్తంగా టమాటా ధర కిలో ఒక్కంటికి రూ.150కి అటు ఇటుగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఓ తెలంగాణ రైతు జాక్‌పాట్ కొట్టాడు. మెదక్ జిల్లా మహ్మద్‌నగర్‌కు చెందిన బాన్సువాడ మహిపాల్‌రెడ్డి వేసిన టమాటా పంట కచ్చితంగా ధరలు మండిపోతున్న సమయంలో చేతికొచ్చింది. ఇంకేముందీ... మహిపాల్‌రెడ్డి లక్షాధికారి కాదు, ఏకంగా కోటీశ్వరుడయ్యాడు. భారీ విస్తీర్ణంలో మహిపాల్‌రెడ్డి టమాటా పంట వేయగా, పంట విరగ్గాసింది. దానికితోడు అదిరిపోయే డిమాండ్. పంట విలువ అంచనా వేస్తే రూ.3 కోట్లు అని తేలింది. ఈ నేపథ్యంలో సిఎం కెసిఆర్ రైతు బాన్సువాడ మహిపాల్‌రెడ్డి దంపతులను ప్రగతి భవన్‌కు పిలిపించారు. టమాటాకు ఎప్పుడు మార్కెట్ అధికంగా ఉంటుందో గమనించి వ్యూహాత్మకంగా పంట పండించిన ఆ దంపతులను సిఎం కెసిఆర్ మనస్ఫూర్తిగా అభినందించారు. వారికి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లడుతూ,వాణిజ్య పంటల సాగు విషయంలో తెలంగాణ రైతులు సరికొత్తగా ఆలోచిస్తే పంటల సాగు లాభదాయకంగా ఉంటుందని వివరించారు. రైతు మహిపాల్‌రెడ్డి స్పందిస్తూ ఇప్పటికే తాను రూ.2 కోట్ల విలువైన టమాటా పంటను విక్రయించానని, మరో రూ.1 కోటీ విలువైన పంట కోతకు వచ్చిందని వివరించారు. ప్రగతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి హాజరయ్యారు.



ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద

## వరద ఉధృతి

### 9 లక్షల 28వేల 218 క్యూసెక్కుల వరద సముద్రంలోకి

**ధవళేశ్వరం,జూలై 24, (ప్రభాతవార్త):** ధవళేశ్వరం బ్యారేజీ వద్ద అఖండ గోదావరి వరద ఉధృతి గత నాలుగు రోజులుగా నిలకడగా కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, దుమ్ముగూడెం, భద్రాచలంలో నది నీటి వర్షాలు ప్రస్తుతం నెమ్మదిగా తగ్గుతున్నట్లు ఇక్కడికి సమాచారం అందుతుంది. అయితే ప్రస్తుతం గోదావరి ఎగువ పరవాహక ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా గత రెండు రోజులుగా కుండపోత వర్షం కురుస్తోంది. రాబోయే 48 గంటల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న సమయంలో సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు గోదావరికి మరల పెద్ద ఎత్తున వరద వచ్చే సూచనలు ఉన్నాయంటూ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి బేసిన్ ఏరియాలో కూడా ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తుండటంతో భద్రాచలంలో ప్రస్తుతం తగ్గుతూ వస్తున్న నది నీటిమట్టం మరో 12 గంటల్లో పెరిగే అవకాశం కనిస్తోంది. గోదావరి ప్రస్తుత వరదల సీజన్ మొదలైన తర్వాత గత 23న ఉదయం 10గంటల సమయంలో 43.60 అడుగులుకు చేరుకుని మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి పెరిగింది. ఈ సీజన్‌లో అత్యధిక నీటిమట్టం ఇదే.

ఈ రోజు సోమవారం సాయంత్రం 6గంటలకు 36.8 అడుగులుగా నమోదైంది. సోమవారం ఉదయం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద తొమ్మిది లక్షల 12వేల 324 క్యూసెక్కులు సముద్రంలోకి నేరుగా ప్రవహించింది. సాయంత్రం ఏడుగంటల సమయంలో పదివేలక్యూసెక్కులు పెరిగి 9,28, 218 క్యూసెక్కులు వరద సముద్రంలోకి నేరుగా ప్రవహిస్తోంది. గోదావరి ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరంలో సోమవారం ఉదయం నది నీటిమట్టం 9.750 మీటర్లు కాగా సాయంత్రానికి 10.730 మీటర్లుగా నమోదైంది. పేరూరులో 14.560 నుంచి 13.940కి తగ్గింది. అదేవిధంగా దుమ్ముగూడెంలో 11.750 నుంచి 10.460కి, భద్రాచలంలో 41.90 నుంచి 36.80 , కూనవరంలో 18పాయింట్ 00 నుంచి 17.40కి తగ్గుతోంది. ఇక పోలవరం కాఫర్ డ్యాం దగ్గర 33.060 నుంచి 32.930కి తగ్గింది. డౌన్ స్ట్రీమ్ డిశ్చార్జ్ 9లక్షల 32వేల సున్నా 44 నుంచి 9లక్షల 45వేల 079 క్యూసెక్కులకు తగ్గింది. డెల్టా కాలువలకు 11,400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఆయకట్టు ప్రాంతమంతా భారీగా వర్షాలు కురుస్తుండటంతో డెల్టా కాలువలను మూసివేయాలని రైతాంగం ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణ అప్పులు రూ.3,66,306 కోట్లు

### రాష్ట్రాల రుణాలు వెల్లడించిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 24:** దేశంలోని రాష్ట్రాల వారీగా 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు రాష్ట్రాలు చేసిన అప్పులను కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. తెలంగాణ రాష్ట్ర అప్పుల వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లిఖిత పూర్వకంగా వెల్లడించారు. లోక్‌సభలో బిఆర్‌ఎస్ పార్లమెంటరీ పక్ష నేత నామా నాగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం ఇచ్చారు.

2023 మార్చి నాటికి బడ్జెట్ అంచనాల ప్రకారం రాష్ట్ర అప్పులు మొత్తం రూ.3,66,306 కోట్లు ఉన్నట్లు తెలిపారు.

2019 మార్చి నాటికి తెలంగాణ రాష్ట్ర అప్పు రూ.1,90,203 కోట్లు. 2020 మార్చి నాటికి రూ.2,25,418 కోట్లు, 2021 మార్చి నాటికి రూ.2,71,259 కోట్లు, 2022 మార్చి నాటికి రూ.3,14,136 కోట్లుగా ఉంది. 2023 మార్చి నాటికి తెలంగాణ రాష్ట్రం అప్పు రూ.3,66,306 కోట్లుగా ఉంది.

తెలంగాణ సర్కార్ డ్రింకింగ్ వాటర్ సప్లయి కార్పొరేషన్ పేరిట రూ.1,407,97 కోట్లు,హార్టికల్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరిట రూ.526.26 కోట్లు, కాళేశ్వరం ప్రాజెక్టు కార్పొరేషన్ పేరిట రూ.6,528.95 కోట్లు, క్రెడిట్ ఫెసిలిటీ ఫెడరేషన్స్ నుంచి టిఎస్‌సిఎస్‌సిఎల్ రూ.15,643 కోట్లు, టిఎస్ మార్క్‌ఫెడ్ రూ.483 కోట్ల అప్పు చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లిఖితపూర్వకంగా వివరించారు. వీటితో కలిపి తెలిపిన వాటితో కలిపి 2023 మార్చి నాటికి మొత్తం రాష్ట్ర ప్రభుత్వం అప్పు రూ.3,66,306 కోట్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## సిబిఐ కోర్టులో రహస్య సాక్షి వాంగ్మూలం

**వివేకా హత్య కేసు..**

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ ఓవైపు సాగుతుండగానే మరో వైపు ఈ కేసుకు సంబంధించి గత జూన్ నెల 30వ తేదీన నాంపల్లి సిబిఐ కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్‌లోని వివరాలు బయటకు రావడం కొనసాగుతూనే వున్నాయి. ఇప్పటికే ఈ ఛార్జిషీట్‌లో వివేకా తనయ డాక్టర్ సునీత రెడ్డి, ఆమె సోదరి షర్మిల, సునీత రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డిల వాంగ్మూలం వెలుగు చూడడం తెలిసిందే. దీంతో పాటు వివేకా హత్యకు కడప ఎం పి అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిలు కుట్ర పన్నారని సిబిఐ వెల్లడించిన విషయం సైతం వెలుగు చూడడం విదితమే. ఇక తాజాగా సోమవారం నాడు వివేకా హత్య కేసులో రహస్య సాక్షి వాంగ్మూలం బయటకు వచ్చింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ సందర్భంగా రహస్య సాక్షిగా వున్న పులివెందుల వైసిపి నేత కొమ్మ శివ చంద్రా రెడ్డి వాంగ్మూలాన్ని సిబిఐ అధికారులు రహస్య సాక్షిగా చెబుతూ కోర్టుకు సమర్పించారు. ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన హైదరాబాద్‌లో సిబిఐ అధికారులకు శి వచంద్రా రెడ్డి వాంగ్మూలం ఇచ్చారు. కడప ఎంపిగా అవినాష్ రెడ్డి పోటీ చేయరని, విజయమ్మ లేదా షర్మిల పోటీ చేస్తారని వివేకా తనతో చెప్పారని శివచంద్రా రెడ్డి సి బిఐ అధికారులకు ఇచ్చి వాంగ్మూలంలో వుంది. 2018 అక్టోబర్ ఒకటవ తేదీన వివేకా తన ఇంటికి వచ్చారని, వైకాపాను వీడవద్దని తనను కోరారని, అవినాష్ రెడ్డి, శి వశంకర్ రెడ్డిలతో కలిసి పనిచేయలేనని వివేకా తనతో చెప్పారని శివచంద్ర రెడ్డి తన వాంగ్మూలంలో వెల్లడించారు. అవినాష్ రెడ్డికి జమ్మల మడుగు ఎంఎల్‌ఎ టికెట్ ఇ వ్వనున్నట్లు వివేకా తనకు చెప్పారని, దీనిపై జగన్‌తో మాట్లాడినట్లు ఆయన తనకు చెప్పినట్లు శివచంద్రా రెడ్డి తెలిపారు. తాను 2018 అక్టోబర్ ఒకటవ తేదీ వరకు వై కాపా సింహాద్రిపురం మండల కన్వీనర్‌గా వున్నానని, 2018 అక్టోబర్ రెండవ తేదీన తెలుగు దేశంలో చేరానని ఆయన తెలిపారు. తిరిగి 2020 జూన్ నెలలో తెలుగు దేశం పార్టీని వీడి వైకాపాలో చేరారని శివచంద్రా రెడ్డి తన వాంగ్మూలంలో తెలిపారు. 2019 డిసెంబర్ ఏడవ తేదీన శివచంద్రా రెడ్డి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు అధికారికంగా రికార్డు చేయగా ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన మరోసారి శివచంద్రా రెడ్డిని విచారించి జూన్ 30వ తేదీన నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు ఛార్జిషీట్ రూపం లో సమర్పించారు. కాగా తాను సిట్‌కు ఇచ్చిన వాంగ్మూలంపై కట్టుబడి వుంటానని శివచంద్రా రెడ్డి తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయం నిత్యకళ్యాణం, పచ్చతోరణం

**శ్రీకాళహస్తి,జులై 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం నిత్యకళ్యాణం పచ్చతోరణంలా మారింది. ఓ వైపు వరుణుడు కరుణించి వర్షం కురిపిస్తుండగా అదేరీతిలో భక్తులు కూడా హాజరయ్యారు. ఉదయం నుంచి ఆలయంలో అభిషేకాలకు భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఓ వైపు నిత్యకళ్యాణం, మరో వైపు మృత్యుంజయ అభిషేకాలతో కళ కళ లాడింది. సోమవారం పలువురు విఐపిలు రావటంతో పాలకులు బిజీగా కనబడ్డారు. శ్రీకాళహస్తి పైపుల పరిశ్రమకు చెందిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సురేష్ కండేవాల, రిటైర్డ్ హైకోర్టు జడ్జి ఎపి ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషనర్ నాగార్జున్ రెడ్డి, బళ్లారి మాజీ శాసనసభ్యుడు గాలి సోమశేఖర్‌రెడ్డి తదిరులు స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు.అందరికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రోటోకాల్‌మేరకు ఏర్పాటు చేసారు.

**ఎనలేని అనుభూతి:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచు గడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకల్యాణోత్సవానికి విశేష స్పందనవచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవీతపూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయినికి ప్రత్యేకాలంకారాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలునిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుం జయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలురకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణాలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులుఅధికసంఖ్యలోపాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**రికార్డు స్థాయంలో పూజలు: అభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు జరిగాయి. సుమారు 25వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఆలయంలో రికార్డు స్థాయిలో పూజలు జరిపించుకున్నారు. సోమవారం కావటంతో స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 170 మందిని అనుమతించారు.

## భూగర్భ విద్యుత్ కేబుల్ సాంకేతిక పరీక్ష విజయవంతం

### పరిశీలించిన నాగార్జున్‌రెడ్డి


**శ్రీకాళహస్తి,జులై 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రతిష్టాత్మకంగా రూ.15కోట్లతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు మొదటి దశ పూర్తి అయ్యింది.ఈ పనుల పరిస్థితిని సోమవారం ఎపిఇఆర్‌సి చైర్మెన్ జస్టిస్ సివి నాగార్జున్‌రెడ్డి పరిశీలించారు. గత ఏడాది నవంబర్‌లో ప్రారంభమైన పనులు ఫిబ్రవరిలో జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకే పూర్తి చేసి ప్రారంభించాలనిశాసనసభ్యుడు మధుసూధనరెడ్డి విద్యుత్ అధికారులను కోరారు.అయితే పనుల నిర్వహణ ఆలస్యం జరుగుతుంది.మొదటి విడత పనులు 11కెవి లైన్‌కు సంబంధించినవి పూర్తి అయ్యాయి.

**పనులు,ప్రయోగం సక్సస్:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన సమయంలో రథోత్సవం సందర్భంగా రథానికి విద్యుత్ వైర్లు తగలటం ఉత్సవానికి అవాంతరం ఏర్పడింది. దాంతో 2020 బ్రహ్మోత్సవాల్లో ఓ చిన్న సంఘటన చోటు చేసుకోవటంతో శాసనసభ్యుడు ఇటు దేవస్థానం అటు విద్యుత్‌శాఖ అధికారులతో చర్చించారు. పైఅధికారులను ఒప్పించారు. రూ.15కోట్లతో నాలుగు మాడ వీధులతో పాటు అనుబంధ వీధుల్లో కూడా భూగర్భ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసారు.ఈ పనులను త్వరితంగా పూర్తి చేయాలని పలుమార్లు ఎంఎల్‌ఏ అభ్యర్థించారు. సోమవారంసాంకేతిక పరీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటుచేసిన నియంత్రికలు, భూగర్భ కేబుల్‌ల సామర్థ్యా లను సాంకేతికలను నాగార్జున్‌రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. కేబుల్ పనులను త్వరగాపూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు.

**వైర్లు,స్థంభాల తొలగింపు:**

ఈ సందర్భంగా నాగార్జున్‌రెడ్డి పలుసూచనలు చేస్తూ ప్రస్తుతం విద్యుత్ దీపాలు రోడ్డుకు ఇరువైపుల ఉన్నాయని వాటిని తొలగించాల్సి ఉందని స్థానిక పర్యవేక్షకులు నాగార్జున్‌రెడ్డికి వివరించారు. ఇక స్థంభాలు తొలగించి కొత్తగా విద్యుత్ దీపాలను అమర్చాల్సి ఉందన్నారు.శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి అభ్యర్థనతో ప్రయోగాత్మకంగా పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఈకేబుల్ వ్యవస్థను అత్యాధునిక పద్ధతిలోచేపట్టినట్లు వివరించారు.దీని వలను ప్రజలకు ఎలాంటి అంతరాయం లేదన్నారు.



భారీ వర్షం కారణంగా సోమవారం హైదరాబాద్‌లో అత్యధికంగా ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

## 15 మంది నాన్‌కేడర్ ఎస్పీల బదలీ

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పలుచోట్ల పనిచేస్తున్న 15 మంది నాన్ కేడర్ ఎస్పీలను బదిలీ చేస్తూ హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా సో మవారం ఆదేశాలు జారీ చేశారు. వెయిటింగ్‌లో వున్న అనోన్యను సిఐడికి బదిలీ చేయగా అక్కడ వున్న రవీందర్ ను వరంగల్ కమిషనరేట్‌లో నియమించారు. వెయిటిం గ్‌లో వున్న అశోక్ కుమార్‌ను సైబరా బాద్ ఎస్‌బికి బదిలీ చేయగా గుండు చంద్రమోహన్‌ను కమాండ్ కంట్రోల్‌లో నియమించారు. వెయిటింగ్‌లో వున్న గంజి కవితను ఇంటెలిజెన్స్‌లో నియమించగా, నర్మదను టిఎస్‌పిఎలో బదిలీ చేశారు. టిఎస్‌పిఎలో వున్న రాధేష్ మురళిని కమాండ్ కంట్రోల్‌లో నియమించగా, వెయిటింగ్‌లో వున్న ప్రసాద్‌ను సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో వున్న మహమ్మద్ అబ్దుల్ రషీద్‌ను మాదాపూర్ ఎస్ఓటిలో నియమించగా సాయిశేఖర్‌ను యాంటి నార్కోటిక్ బ్యూరోలో బదిలీ చేశారు. వెయిటింగ్‌లో వున్న శిరీషను ఇంటెలిజెన్స్‌లో నియమించగా, సుంకరి శ్రీనివాస్‌ను కరీంనగర్ పిటిసిలో బదిలీ చేశారు. వెయిటింగ్ లో వున్న శృతకీర్తిని పోలీసు కంప్యూటర్ సైన్స్‌లో నియమించగా ఉషారాణిని రాచకొండ మహిళా భద్ర తా విభాగం డిసిపిగా బదిలీ చేశారు.



భారీ వర్షానికి రోడ్డు అప్రోచ్ కొట్టుకుపోయిన దృశ్యం

ప్రమాదపు అంచుల్లో

## కల్లేరు వద్ద ఎన్‌హెచ్ 326

### భారీ వర్షానికి కొట్టుకుపోయిన అప్రోచ్

**చింతూరు, జులై 24 ప్రభాతవార్త :** ఎపి-ఒడిశాను కలిపే ఎన్.హెచ్ 326 చింతూరు మండలం కల్లేరు సమీపంలో ప్రమాదపుటంచుల్లో ఉంది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి ఎపి నుండి చింతూరు మండలం కల్లేరు మీదుగా ఒడిశాను కలిపే జాతీయ రహదారి ఎన్.హెచ్.326పై నుంచి వరద భారీగా పారడంతో రోడ్డు అప్రోచ్ కొట్టుకొని పోవటంతో పాటు రోడ్డు కిందభాగం సైతం కోతకు గురైంది. చింతూరు నుంచి 8 కిలోమీటర్లు ఉండే ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రెండు రాష్ట్రాల మధ్య తిరుగుతుంటాయి. ఈ రహదారి నిర్మాణ సమయంలో చేసిన చిన్న పొరపాటుకు ప్రతి ఏడాది మూల్యం చెల్లించుకోవల్సి వస్తుంది. రోడ్డు దెబ్బతిన్న ప్రాంతంలో చిన్న కాలువ ఉంది. ఆ కాలువలోకి వచ్చే వరద నీరు పక్కనే ఉన్న శబరి నదిలోకి కలవాల్సి ఉండగా అక్కడ చిన్న కల్వర్టు మాత్రమే నిర్మించారు. వరద నీటి డిచార్జికి కల్వర్టు కెపాసిటి సరిపోక వరదనీరు రోడ్డును ముంచెత్తి మరి శబరి నదిలోకి పారుతుంది. దాంతో రోడ్డు అప్రోచ్‌తో పాటు రోడ్డు సైతం దిబ్బతింటుంది. 2012-13 మద్యలో ఆ రోడ్డు నిర్మాణ సమయంలోనే భారీ వర్షాలకు ఒకసారి రోడ్డు కొట్టుకొని పోయింది. అయినా దానికి తాత్కలిక మరమ్మత్తులు చేసి మమ అనిపించారు. నేటికి ఆ పరిస్థితి అలనే కొనసాగుతుంది. ఆ ప్రాంతంలో పెద్ద కల్వర్టు నిర్మించడంతో పాటు తక్షణం మరమ్మత్తులు చేయకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఏదేని వాహనదారులు రోడ్డు బావుందని ఆదమరిచారా అంతే సంగతులు. సో అధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**ఒడిశా బస్సుకు తప్పిన ముప్పు, 40 మంది ప్రయాణికులు క్షేమం**

ఒడిశా నుంచి హైద్రాబాద్ వెళ్లే గుప్తా ట్రావెల్స్‌కు చెందిన బస్సు తెల్లవారుజామున ఒడిశా నుంచి హైద్రాబాద్‌కు వెళ్తుంది. చింతూరు మండలం కల్లేరు నుంచి ఎన్.హెచ్ 326పై ప్రయాణిస్తుండగా రెండు ప్రాంతాల్లో రోడ్డు నీటమునిగి ఉంది. అయినా డ్రైవర్ ధైర్యం చేసి వరదను దాటే ప్రయత్నం చేయగా కుయుగూరు వాగు వద్ద బస్సు పక్కకు ఒరిగింది. దాంతో ఆహాకారాలు చేసిన ప్రయాణికులు వెంటనే బస్సు దిగి సురక్షితంగా బయటపడ్డారు. తెల్లవారిన తరువాత జేసిబి సహాయంలో బస్సును బయటకు తీశారు.

## తిరుమల మొదటి ఘాట్‌లో ఆగని ప్రమాదాలు

**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగివెళ్లే మొదటిఘాట్‌లో యాత్రి కుల వాహనాలు ప్రమాదాలకు గురవుతూనే ఉన్నాయి. వాహనాల డ్రైవర్లు అవగాహన లేక ఘాట్‌లో దిగే సమయంలో వేగంగా వాహనాలు నడపడం, మలుపుల వద్ద అనుభవం లేక నియంత్రించలేకపోతుండటంతో వరుసగా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. అదుపుతప్పి కొండ గోడను ఢీ కొట్టడమో, రోడ్డుపక్కన రైలింగ్‌లను ఢీకొని కాల్వలోకి ఒరిగిపోవడం, ఇంకా ఏకంగా ఘాట్‌లో రోడ్డుకు పక్కన చిన్నపాటి లోయల్లోకి వాహనాలు దూసుకెళ్లడం బోల్తాపడటం జరిగి పోతోంది. తాజాగా సోమవారం మధ్యాహ్నం ఓ యాత్రికుల కారు మొదటిఘాట్‌లో 6వ మలుపు వద్ద అదుపుతప్పి చిన్నపాటి లోయలోకి బోల్తా పడింది.

## ఇక కాషన్‌డిపాజిట్ సులభతరం!

### యుపిఐ విధానంలో డిపాజిట్‌కు గది ఖాళీచేసిన వెంటనే రిఫండ్

### క్రెడిట్, డెబిట్‌కార్డుతో చెల్లిస్తే 72 గంటల్లో తిరిగి చెల్లింపు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు వసతి పొందడానికి గదుల కు చెల్లించే కాషన్‌డిపాజిట్ నగదును తిరిగి భక్తులు పొందే విధానం తిరుమల తిరుపతి దేవస్థానం మరింత సులభతరం చేసింది. గతంలో గదుల కేటాయింపుకు అద్దె మాత్రమే వసూలుచేసిన టిటిడి వసతి కల్పన విభాగం ఆ తరువాత దాదాపు మూడేళ్ళుగా తిరుమలలో గదుల కేటాయింపు విచా రణ కార్యాలయాల వద్ద భక్తులు తాము పొందిన గదికి అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్ చెల్లించడాన్ని తిరిగి పునరుద్ధరించారు. అప్పట్లో నగదును స్వీక రించి గది ఖాళీచేసిన వెంటనే డిపాజిట్ మొత్తాన్ని భక్తులకు తిరిగి ఇచ్చేవారు. అయితే ఇందులో కొంత సమస్యలు ఎదురవడంతో టిటిడి అధికారులు డిజి టల్ విధానంలో చెల్లింపులు లావాదేవీలు జరిపేలా చర్యలు తీసుకున్నారు.

భక్తులు తిరుమలకు వస్తే సిఆర్‌ఓ, ఎంబిసి, పద్మా వతి విచారణ కార్యాలయాల వద్ద కౌంటర్లలో గది అద్దెతోబాటు కాషన్ డిపాజిట్‌ను క్రెడిట్, డెబిట్ కార్డులు ద్వారా చెల్లించాల్సి ఉంది. ఈ విధానం అమలుచేసిన తొలిరోజుల్లో భక్తులు గది ఖాళీ చేసిన తరువాత టిటిడితో అనుబంధమైన ఫెడరల్‌బ్యాంకు ద్వారా భక్తుల అకౌంట్ ఉన్న బ్యాంకుఖాతాకు జమఅవుతుంది. ఈ విధానంలో సాంకేతిక కారణా లతో చాలారోజులు సమయం పడుతుండటం, భక్తులనుంచి ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. కాషన్ డిపాజిట్ రీఫండ్‌కోసం కొంతమంది భక్తులకు 20 రోజులుపైగానే సమయం పట్టేది. ఈ విధానం వల్ల భక్తులు అసహనానికి గురవుతున్నారు. గదిని ఖాళీ చేసిన తరువాత కాషన్‌డిపాజిట్ తిరిగి చెల్లించడాన్ని సులభతరం చేసే దిశగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్ర నాథ్, భాస్కర్‌తో కలసి ఐటి విభాగంతో సమీక్షించారు.

**యుపిఐ విధానంలో చెల్లింపులకు అనుమతి:**

గదుల కాషన్‌డిపాజిట్ ఆలస్యమవుతోందనే ఫిర్యా దులు భక్తుల నుంచి వెల్లువెత్తడంతో టిటిడి అధికా రులు నూతనవిధానం అమలుచేశారు. భక్తులు తమ తమ అకౌంట్లలో ఉన్న నగదును యుపిఐ విధానంలో ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం ద్వారా టిటిడి అకౌంట్‌కు స్కాన్‌చేసి గదుల కేటాయింపు కౌంటర్లవద్ద ఈవిధానంలో నగదుచెల్లించేలా మార్గం సుగమం చేశారు.

నూతన విధానంలో యుపిఐ ద్వారా భక్తులు తమ చరవాణుల నుంచి చెల్లింపులు చేసిన భక్తులు గదిని పొంది తిరిగి ఖాళీ చేసిన వెంటనే కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోంది. ఈ విధానాన్ని దాదాపు 40శాతం మంది వరకు భక్తులు వినియోగించుకుంటున్నారు. మిగిలిన భక్తులు డిజిటల్ విధానం క్రెడిట్‌కార్డు, డెబిట్‌కార్డుల ద్వారానే గదులకు చెల్లింపులు చేసు ్తన్నారు. తిరుమలలో మొత్తం 7వేల పైచిలుకు గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతంలోనే దాదాపు 700పైగా గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్‌ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తు న్నారు. 50,100,500 రూపాయల లోపు అద్దె ఉన్న గదులకు 500 రూపాయలు కాషన్‌డిపాజిట్ వసూలుచేస్తున్నారు.

వెయ్యిరూపాయలు పైగా అద్దె ఉన్న మిగిలిన అన్ని గదులకు అంతే మొత్తంలో కాషన్ డిపాజిట్ చెల్లిం చాల్సి ఉంది. యుపిఐ విధానంలో చెల్లింపులకు గది ఖాళీఅయిన వెంటనే డిపాజిట్ రీఫండ్ జరుగుతుండగా క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులకు కాషన్ డిపాజిట్ 72గంటల్లోనే రీఫండ్ జరుగుతుంది. సాంకేతిక కారణాలు, బ్యాంకుల సెలవుల సమయంలో వారంరోజులు లోపు రీఫండ్ అవుతుందని టిటిడి అధికారుల వెల్లడి.

# అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు..



బాలీవుడ్ బాద్‌షా, షారూక్‌ఖాన్ లేటెస్ట్ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ జవాన్.. ఈసినిమాలో ఆయన చేసిన ఫైట్స్ ఫ్యాన్స్, ప్రేక్షకులను కట్టిపడేయటం ఖాయం.. ఆయన తనదైన నటనతో ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురి చేయనున్నారు. ఈ యాక్షన్ సన్నివేశాలను రేపు భారీ స్క్రీన్‌పై చూసినపుడు ప్రేక్షకులకు ఓ విజువల్ ఎక్స్‌పీరియన్స్ రావటం పక్కా, హాలీవుడ్‌లో ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్, కెప్టెన్ అమెరికా వంటి టాప్ మోస్ట్ యాక్షన్ మూవీస్‌కి యాక్షన్ సన్నివేశాలను డిజైన్ చేసిన ప్రముఖ యాక్షన్ డైరెక్టర్ స్పిరో రజటోస్. జవాన్.. సినిమాకు యాక్షన్ సీక్వెన్సు లను కంపోజ్ చేశారు. స్పిరో రజటోస్ జవాన్ సినిమాకు కళ్లు చెదిరే, వావ్ అని ఆశ్చర్యపోయేలా యాక్షన్ సన్నివేశాలను డైరెక్టుచేశారు. మల్టీ టాలెంటెడ్ స్టంట్ మ్యాన్, స్టంట్ కో ఆర్డినేటర్, డైరెక్టర్‌గా పేరున్న స్పిరో రజటోస్ హాలీవుడ్‌లో తనదైన ముద్ర వేశారు.. ఆయన యాక్షన్ సన్నివేశాలకు బేస్ట్ స్టంట్ కో ఆర్డినేటర్‌గా టారస్ అవార్డులతోపాటు 2004లో విడుదలైన బ్యాడ్ బాయ్స్ 11కి మూడు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఆయన అనుభవం క్రియేటివిటీతో జవాన్ సినిమాను నెక్ట్స్ రేంజ్‌లో చూడొచ్చనటంలో సందేహంలేదు. ఈచిత్రంలో ఫైట్స్ అద్భు తంగా వావ్ అన్పించేలా ఉండబోతున్నాయి. రేపు వెండితెరపై జవాన్ సినిమాను చూస్తున్నపుడు స్పిరో రజటోస్ చేసిన యాక్షన్ సన్నివేశాలను షారూఖ్ స్క్రీన్‌ప్లే అద్భుతంగా ప్రదర్శిస్తున్నపుడు ప్రేక్షకులు తెలియని ఉద్వేగానికి లోనవుతారు.. వీరిద్దరి కలయికలో రానున్న జవాన్ యాక్షన్ సీన్స్ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్రను వేస్తుంది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్ సమర్పణలో అట్లీ దర్శ కత్వంలో గౌరీ ఖాన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గౌవర్ వర్మ ఈసినిమాకు సహనిర్మాత. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 7న భారీ స్థాయిలో రిలీజ్ అవుతుంది.

**పవన్‌కళ్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలయికలో పి.సముద్రఖని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'బ్రో'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. థమన్ సంగీతం సమకూరుస్తున్నారు.. ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి.. ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి.. ఈ నేపథ్యంలో తాజాగా దర్శకుడు సముద్రఖని మీడియాతో మాట్లాడారు.**

**ఒక చిన్న ఆర్టిస్టుగా మొదలై ఇపుడు పెద్దస్టార్‌ను డైరెక్టు చేసే స్థాయికి ఎదిగారు. మీ ప్రయాణం గురించి చెప్పండి?**

నేను ఏదీ ప్లాన్ చేయలేదు.. దర్శకుడిగా ఇది నా 15వ సినిమా.. ఈ 15 సినిమాలకు నేనేది ప్లాన్ చేయలేదు.. 1994లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా నా ప్రయాణం మొదలైంది.. అప్పటి నుంచి నా పని నేను చూసుకుటూ జయాపజయాలతో సంబంధం లేకుండా ముందుకు సాగుతున్నాను.. బుల్లితెర మీద నా ప్రతిభ చూసి ఎస్‌పి చరణ్‌గారు నాకు మొదటి సినిమా అవకాశ మిచ్చారు.. మన పని మనం సరిగ్గా చేస్తుంటే అవకాశాలు వాటంతకు అవే వస్తాయి.. వచ్చిన అవకాశాలను మనం సద్వినియోగం చేసుకోవాలి

**రీమేక్ చేయటానికి కారణం?**

ఈ కథని అన్ని భాషలకు చేరువ చేయాలి.. 12 భాషల్లో చేయాలని సన్నాహాలు చేస్తున్నాం.. వినోదయ సిత్తం చేయకముందు తర్వాత ఏంటి అనే దానిపై స్పష్టత లేదు. వినోదయ సిత్తం చేశాక జీవితంలో సంగతం సాధించమనే భావన కలిగింది. ఇక ఇపుడు బ్రో చేశాక ఇంతకంటే సాధించటానికి ఏం లేదు.. ఇప్పటి నుంచి జీవితంలో వచ్చేదంతా బోనస్ అన్పిస్తుంది.



# నేను చేసిన సినిమాల్లో ఇదే ఉత్తమ చిత్రం...

**పవన్‌కళ్యాణ్ అంటే బిగ్‌స్టార్‌తో సినిమా అంటే ఏమైనా ఆందోళన చెందారా?**

అవన్నీ ఏం అలోచించలేదు. కాలమే అన్నీ నిర్ణయిస్తుంది.. అప్పటికి వినోదయ సిత్తం విడుదలై పది రోజులే అవుతుంది. ఒక 73 ఏళ్ల పెద్దాయన సినిమా చూసి బాగా ఎమోషనల్ అయ్యి, నా ఫోన్ నెంబర్ సంపాదించి మరీ నాతో మాట్లాడారు.. అంతలా మనుషులను ప్రభావితం చేసే చిత్రమిది.. తమిళ్‌లో చేసినపుడు కోవిడ్ సమయం కావటంతో ఎవరూ ముందుకు రాకపోవటంతో నేనే నటించాను అని చెప్పారు. ఈ కథని ఎక్కువ మందికి చేరువ చేయాలని, కళ్యాణ్‌గారితో చేస్తే బాగుంటుందని త్రివిక్రమ్ గారు చెప్పగానే ఒక్కసారిగా మాటల్లో చెప్పలేని ఆనందం కలిగింది.. పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ కలయికలో కొన్ని మార్పులతో చేస్త బాగుంటుందని ఆయనే చెప్పారు.. అలా కళ్యాణ్‌గారికి కథ నచ్చటంతో వెంటనే సినిమా పని మొదలైంది.. కాలమే త్రివిక్రమ్‌గారిని కళ్యాణ్‌గారిని ఈ ప్రాజెక్టులోకి తీసుకొచ్చింది..

**ఈ సినిమాకు స్ఫూర్తి ఏంటి?**

మా గురువుగారు బాలచందర్‌గారితో కలిసి 2004 సమయంలో ఒక డ్రామ చూశాను.. ఎలా ఉందని గురువుగారు ఆడిగితే,, బాగుంది సార్ కానీ సామాన్యులకు చేరువయ్యేలా చేస్తే బాగుంటుందని అన్నాను.. అప్పటినుంచి ఈ కథ నాతో పయనిస్తూనే ఉంది.. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని 17 ఏళ్ల తర్వాత సినిమాగా తీశాను.. అదే వినోదయ సిత్తం.. ఆ స్టేజ్ ప్లే రచయిత డబ్బు ఇస్తానన్నా తీసుకోలేదు.. సమాజానికి మనం మంచి సందేశం ఇవ్వాలని ప్లాన్ చేస్తే, సమాజం మనకి మంచి చేస్తుంది.. ఈ సినిమా విషయంలో అదే జరిగింది.

**మార్పులు చేయటం వల్ల మాతృక స్థాయిలో బ్రో ప్రేక్షకులకు అనుభూతిని పంచగలదు అనుకుంటున్నారా?**

కచ్చితంగా అందరినీ నచ్చుతుంది.. మాతృకలోని ఆత్మని తీసుకుని పవన్‌కళ్యాణ్ గారి స్టార్డం కి తగ్గట్టుగా కొన్ని మార్పులు చేశాం... మాతృక కంటే గొప్పగా 'బ్రో' ఉంటుంది.

**మీరు రచయిత అయ్యుండి త్రివిక్రమ్‌గారి సహకారం తీసుకోవటానికి కారణం?**

నేను సమిష్టి కృషిని నమ్ముతాను.. ఇక్కడ నేటివిటీ మీద త్రివిక్రమ్ గారికి ఉన్న పట్టు నా కుండదు.. పైగా నన్ను నమ్మి ఇంత పెద్ద బాధ్యత నాకు అప్పగించటం నాకే ఆశ్చర్యం కల్గించింది.. నేను ఆయనతో అల వైకుంఠపురములో నుంచి ట్రావెల్ అవుతున్నాను.. కానీ ఆయనకు సునీల్ వల్ల నా గురించి ముందే తెలిసింది.. శంభో శివ శంభో సమయంలో నా గురించి సునీల్ చెప్పేవారట.. అలా దర్శకుడిగా త్రివిక్రమ్ నన్ను ముందు నుంచే నమ్మారు.

**విజువల్‌గా ఎలా ఉండబోతుంది?**

విజువల్ ఫీస్ట్‌లా ఉంటుంది.. ఇది 53 రోజుల్లో చేశాం.. కానీ విజువల్స్ చూస్తుంటే చాలా రోజులు చేసినట్టు ఉంటుంది.. 53 రోజులు ఒక్క సెకన్ కూడ వృథా చేయకుండా పనిచేశాం... 150 రోజులు షూట్ చేసిన సినిమాలా అవుట్‌పుట్ ఉంటుంది.. ఇప్పటిదాకా నేనుచేసిన 15 సినిమాల్లో ఇదే నా బెస్ట్ మూవీ... ఈ సినిమా విషయంలో త్రివిక్రమ్ అన్నయ్య నాకు ఒక తండ్రిలా అండగా నిలబడ్డారు.

**పవన్‌కళ్యాణ్, సాయిధరమ్‌తేజ్‌ల కాంబినేషన్ ఎలా ఉండబోతుంది?**

వాళ్ల ఇద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరింది... మనం ప్రత్యేకంగా ఏం చేయనక్కర్లేదు. కెమెరా పెడితే చాలు. వాళ్లు స్క్రీన్ మీద మ్యాజిక్ చేసేస్తారు.

**పవన్ కళ్యాణ్ గురించి?**

పవన్ కళ్యాణ్‌గారిని కలిసి మొత్తం స్క్రిప్టు అంతా విన్పించాక.. షూటింగ్ ఎప్పటి నుంచి అనుకుంటున్నారు అని అడిగారు.. మీరు రెడీ అంటే రేపటి నుంచే సార్ అనగానే ఆయన షాక్ అయ్యారు. అలా ఆయన్ని కలిసిన మూడు రోజులకే షూటింగ్ స్టార్ట్‌చేశాం.. ఆయన సెట్‌లో అడుగుపెట్టగానే మొదట ఏం జరుగుతుందోనని మొత్తం గమనిస్తారు.. దర్శకుడిగా నేను ఎంత క్లారిటీగా ఉన్నాను అనేది ఆయనకు మొదటి రోజే అర్థమైంది.. ఆయన ఈసినిమా కోసం ఎంతో చేశారు.. సమయం వృథా చేయకూడదని సెట్‌లోనే కాస్ట్యూమ్స్ మార్చుకున్నారు.. షూటింగ్ జరిగినన్ని రోజులు ఉపవాసం చేశారు. ఎంతో నిష్టతో పనిచేశారు.

**నిర్మాతల గురించి?**

ఈసినిమా విషయంలో నిర్మాతల సహకారం అసలు మర్చిపోలేను.. సినిమాకు ఏది కావాలంటే అది సమకూర్చారు.. వాళ్లు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని అనుకుంటున్నాను.

# యష్ హీరోగా 'ఆకాశం దాటి వస్తావా'

ప్రముఖ నిర్మాత శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నెం2గా రూపొందుతున్న సినిమాకు ఆకాశం దాటి వస్తావా..అనే టైటిల్‌ను ఖరారు చేశారు.. కొరియోగ్రాఫర్ యష్ ఈసినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు.. కార్తీక మురళీధరన్ హీరోయిన్.. ఈమూవీ టైటిల్ పోస్టర్‌ను సోమవారం మేకర్స్ విడుదల చేశారు.. శశికుమార్ ముతులూరి దర్శకత్వంలో హర్షిత్, హన్షిత ఈసినిమాను నిర్మిస్తున్నారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు మాట్లాడుతూ,



ఓ సందర్భంలో కొరియోగ్రాఫర్ యష్‌ను చూడగానే బావున్నాడన్పించిందని, నా సినిమాలో కొరియోగ్రాఫర్‌గా అవకాశం ఇస్తానని అన్నానని. బలగం సినిమా సెట్స్‌పై ఉన్న సమయంలో శశిని పిలిచి బలగం తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌లో అందరూ కొత్తవాళ్లతో సినిమాచేయాలని అన్నానని అన్నారు. అలా అనుకున్నపుడు కొరియోగ్రాఫర్ యష్‌ను ఈసినిమాతో హీరోగా పరిచయం చేస్తున్నామని అన్నారు. శశి, యష్, హర్షిత్, హన్షితలకే ఈ క్రెడిట్ దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో రైటర్ మహేష్, కార్తీక్ మురళీధరన్, దర్శకుడు శశికుమార్, హీరో యష్ తదితరులు మాట్లాడారు. యష్ మాట్లాడుతూ,ఇదంతా నాకొక కలలాగానే ఉందన్నారు. రాజుగారికి థాంక్స్ అన్నారు.

# నారా రోహిత్.. 'ప్రతినిధి-2'



హీరో నారా రోహిత్ కమ్‌బ్యాక్ మూవీ కొన్ని రోజులక్రితం ఆసక్తిని రేకెత్తించే ప్రీలుక్ పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. తాజాగా ఈసినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. వానర ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై మూర్తి దేవగుప్తపు దర్శకత్వం వహించారు.. ఈచిత్రానికి ప్రతినిధి-2 అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు.. దీంతో ఇది ప్రతినిధి సిరీస్ నుంచి రెండో ఫ్రాంచైజీ కానుంది.. పొలిటికల్ థ్రిల్లర్ ప్రతినిధి మూవీ సంచలన విజయం సాధించింది. యూనిక్ కథ, గ్రిప్పింగ్ కథనంతో అందరి ప్రశంసలు అందుకుంది.. ప్రతినిధి-2 కోసం మరింత బిగ్‌స్పాన్ ఉన్న కథను ఎంచుకు న్నారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్ మైండ్ బ్లోయింగ్ కాన్సెప్ట్.. ప్రెజెంటేషన్‌తో అందరినీ ఆకట్టుకుంది.. నారా రోహిత్ చేయి పైకెత్తి కన్పిస్తున్నారు. అతని జుట్టు నుంచి ముఖం వరకు ప్రతిదీ వార్తా పత్రికలతో డిజైన్ చేయబడింది.. ఫస్ట్‌లుక్ సూచించినట్టుగా ప్రతినిధి2 సోషల్ ఇష్యూస్‌ను డీల్ చేయనుంది.. ఫస్ట్‌లుక్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచింది. కుమార్‌రాజా బత్తుల, అంజనేయులు శ్రీతోట, కొండకళ్ల రాజేందర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 25న రిపబ్లిక్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.




న్యూ ఫొటోలుక్ ప్రియా ప్రకాష్ వారియర్

# శరవేగంగా షూటింగ్: సదా 'నంద'



సదా సినిమా, స్కై ఆర్ట్స్ పతాకాలపై గోణుగుంట్ల విజయ్‌కుమార్ సమర్పణలో సదా హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'నంద'.. కళ్యాణ్ ఎర్రగుంట్ల నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఈసందర్భంగా ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను లాంచ్ చేశారు.. చిత్ర కథానాయకుడు, దర్శ కుడు మాట్లాడుతూ, నేను హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నంద చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నా నని అన్నారు.. మదర్ సెంటిమెంట్ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రమిది.. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా తెరకెక్కిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం మా చిత్రం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. చరణ్ అరునఓజన్ మా చిత్రానికి నాలుగు అద్భుతమైన పాటలు అందించారని అన్నారు. త్వరలో పూర్తివివరాలు తెలియజేస్తా మన్నారు.

# పూర్తి వినోదాత్మకంగా 'స్లమ్ డాగ్ హజ్బెండ్'

సంజయ్ రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్నచిత్రం స్లమ్‌డాగ్ హజ్బెండ్., చిన్న సినిమాగా మొదలైన ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్ మెంట్ లాంటి పూఎద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈచిత్రానికి డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహించారు.. అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి నిర్మించిన ఈచిత్రాన్ని ఈనెల 29న రిలీజ్ చేయబోతున్నారు.. ఈసందర్భంగా నిర్మాతలు మీడియాతో మాట్లాడారు. మాది సూర్యాపేట జిల్లా.. మాకు ఊర్లో థియేటర్ కూడ ఉండేది.. అలా సినిమాల మీద ఇంట్రెస్ట్ ఏర్పడింది.. వ్యాపారరీత్యా విదేశాలకు వెళ్లాం... మేం అక్కడే ఓ హాలీవుడ్ సినిమాను కూడ నిర్మించాం.. 2016లో ఈసినిమాను నిర్మిం చాం.. ఈచిత్రానికి జురాసిక్ పార్క్ డిఓపి పనిచేశారు.. 2017కి ఇండియాకు వచ్చేశాం... స్లమ్ డాగ్ హజ్బెండ్ అనేది పూర్తి వినోదాత్మక చిత్రం. అంతర్లీనంగా ఓ సందేశాన్ని కూడ ఇస్తాం.. మూఢ నమ్మకాల మీద సెటైర్‌లా ఉంటుంది.. మ్యూజికల్ ఎంటర్‌టైనర్ అని చెప్పొచ్చు. ఈ కథ చాలా కొత్తగా అన్పించింది.. అందరూ హాయిగా నవ్వుకునేలా ఉంటుంది. తెలుగమ్మాయినే హీరోయిన్‌గా



పెట్టాలని అనుకు న్నాం... ఇద్దరి ముగ్గురిని ఆడియెన్స్ చేశాం... చివరకు ప్రణవిని తీసుకున్నాం. జార్జిరెడ్డి స్టోరీ చిన్నపుడు బాగా అన్పించింది.. రెబల్ లాంటి స్టోరీ చెప్పాలని ఆ సినిమాచేశాం.. మా సంస్థను దీర్ఘదృష్టితో ప్రారంభించాం... మంచి సినిమాలు తీయాలని పెట్టాం.. మా సంస్థలో ఇంకో ఆరు ప్రాజెక్టులు రెడీగా ఉన్నాయి... కొత్త దర్శకులతోనే సినిమాలు తీస్తున్నాం.. కొన్ని స్టోరీలు పెద్ద హీరోలకు చెప్పించాలని చూస్తున్నాం.. సంజయ్ డాగ్ లవర్,. ఈసినిమానే ఆయన్ని కోరుకుంది (నవ్వుతూ). ప్రతి శుక్రవారం కొత్త సినిమాలు వస్తూనే ఉంటాయి.. బ్రో శుక్రవారం వస్తోంది.. మేం శనివారం వస్తున్నాం.. సినిమా ఆద్యంతం నవ్వుకునేలా ఉంటుంది. సంగీతం బాగుంటుంది ఓ రెండు గంటలపాటు ప్రేక్షకులను నవ్విస్తాం. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఈనెల 27న నిర్వహిస్తు న్నామని తెలిపారు. శ్రీలీల, సుకుమార్ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు.

# 'నచ్చినవాడు' ట్రైలర్ విడుదల

స్ట్రీట్ డాగ్ సమర్పణలో ఏనుగంటి ఫిల్మ్ జోన్ పతాకంపై లక్ష్మణ్ చిన్నా మరియు కావ్య రమేష్ హీరోహీరోయిన్‌గా వెంకటరత్నంతో కలిసి లక్ష్మణ్ చిన్నా స్వీయ దర్శకత్వం వహించినతొలి చిత్రం 'నచ్చినవాడు'.. ఈచిత్రానికి సంగీత దర్శకుడు మిజో జోసెఫ్.. ఈ చిత్రం ట్రైలర్‌ను పాత్రి కేయుల సమక్షంలో విడుదల చేశారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో హీరో, దర్శక, నిర్మాత లక్ష్మణ్ చిన్నా మాట్లాడుతూ, నచ్చినవాడు స్త్రీ సెల్ఫ్ రెస్పెక్ట్ కథాంశంగా చేసుకుని అల్లిన ప్రేమకథా చిత్రం. విజువల్‌గా మరియు క్యారెక్టరైజేషన్ చాలా కొత్తగా ఉంటుంది.. కతకి అనుగుణం గా అందరిని కొత్తవాళ్లను తీసుకున్నాను.అందరూ బాగా నటించారు.. మ్యూజిక్ డైరెక్టర్ మెజ్జో జోసెఫ్ అద్భుతమైన పాటలు ఇచ్చారు.. ప్రేక్షకులు ఈచిత్రంచూశాక మంచి ఫీల్‌తో ఇంటికి వెళ్లాడు. సినిమా కచ్చితంగా అందరికీ నచ్చుతుంది.. ఆగస్టు 18న విడుదలకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ కావ్య రమేష్, నటి లలిత నాయక్, నటుడు ఏబి ఆర్‌పి రెడ్డి, దర్శన్, కెమెరా మెన్ అనిరుధ్, సాహిత్యం అందించిన హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.



# మా కృషిని ప్రధాని మెచ్చుకున్నారు !



హైపర్‌లూప్.. ప్రస్తుతానికి మనదేశంలో పెద్దగా వినిపించని పేరు. కానీ **2026** కల్లా మన రవాణా వ్యవస్థలో పెనుమార్పులని తీసుకొచ్చే సునామీ. అమెరికాలాంటి అగ్రరాజ్యాలతో పోటీపడుతూ మనదేశంలోనూ హైపర్‌లూప్ నిర్మాణం కోసం పరిశోధనలు సాగుతున్న క్రమంలో తెలుగమ్మాయి మేధా కొమ్మాజొస్యుల వాటిలో కీలకపాత్ర పోషిస్తోంది. ఈ అద్భుత సాంకేతిక ప్రయోగం గురించి తెలుసుకుందాం.

పొడవాటి ఖాళీ ట్యూబ్‌లో ఒక గోళీ వదిలారనుకోండి. అందులో గోళీ చాలా వేగంగా దొర్లుతుంది కదా! హైపర్‌టూప్ సాంకేతిక పరిజ్ఞానం కూడా అలాంటిదే. దీంట్లో కూడా టన్నెల్, పాడ్ ఉంటాయి. ఈ పాడ్‌లోని మనం ప్రయాణిస్తాం. సుమారు గంటకు 1000-12000 కి.మీ. వేగంతో విమాన వేగంతో. తక్కువ ఖర్చులో అత్యంత వేగంగా దూసుకుపోవడమే ఈ రవాణా వ్యవస్థ ప్రత్యేకత. అయితే ఇది చెప్పినంత సులభం కాదు. అగ్రదేశాల్లోనే ఇంకా అందుబాటులోకి రాలేదు. అలాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో నాయకత్వ హోదాలో ఉన్నందుకు తెలుగమ్మాయిగా గర్వపడుతున్నా.

**తొలి అవకాశం అందుకున్నా...** మాది హైదరాబాద్. నాన్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, యూఎస్, ముంబయి, హైదరాబాద్‌ల్లో నా చదువు సాగింది. 2020లో ఐఐటి మద్రాస్‌లో సీటు సాధించా. ఆటోమోటివ్ ఇంజినీరింగ్ మూడో ఏడాది చదువుతున్నా. కార్లు, ఇతర వాహనాల్లో ఆధునాతన సాంకేతికత తీసుకురావాలన్నది చిన్ననాటి కల. అందుకే హైపర్‌లూప్ ఆలోచన నన్ను ఎక్కువగా ఆకట్టుకుంది. ఇప్పటికే దీనికోసం 'ఆవిష్కార్' పేరుతో ఓ విద్యార్థి పరిశోధక బృందం పనిచేస్తోంది. నా పనితీరు, ఆలోచనలు నచ్చడంతో దానికి టీమ్ లీడర్‌ని చేశారు. మొత్తం ముగ్గురు లీడర్లుంటారు. కానీ ఒక అమ్మాయికి ఈ అవకాశం దక్కడం ఇదే తొలిసారి. ప్రయాణికులు కూర్చునే 'పాడ్'ని రూపొందించడానికి ఒక లీడర్, వాక్యూమ్ ట్యూబ్‌తో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో లీడర్ ఉన్నారు. ఈ మొత్తం సాంకేతికతను ఎలా సౌకర్యవంతంగా తయారు చేయాలి, వాణిజ్యపరంగా ఎలా మలచాలి. ఇందుకోసం ఇతర కంపెనీలు, ప్రభుత్వాలతో సంప్రదింపుల బాధ్యతలను నేను చూస్తున్నా.

**అయ్యే పనికాదన్నారు...** మా బృందంలో 50 మంది ఉన్నాం. ఈ ప్రాజెక్టుని వాస్తవ రూపంలోకి తీసుకురావడానికి పగలూ, రాత్రి కష్టపడుతున్నాం. ఓ చిన్న పాడ్‌ను తయారుచేసి 30 మీ ట్రాక్‌పై ట్రయల్ చేసి విజయం సాధించాం. దీన్ని మరింత వృద్ధి చేసేందుకు చాలా సంస్థల్ని సంప్రదించాం. మనదేశంలో దీన్ని తీసుకురావడం అసాధ్యం అన్నారు చాలామంది. మా సాంకేతికత పరిజ్ఞానంపై నమ్మకంతో కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాం. స్వదేశీ హైపర్‌లూప్‌లో దమ్ముందని నిరూపించేందుకు మాకు ఆర్నెల్లు పట్టింది. కేంద్ర రైల్వేమంత్రి అశ్వనీ వైష్ణవ్ మా క్యాంపస్‌కు వచ్చి ఈప్రాజెక్టు కోసం రూ.8.34 కోట్లు ప్రకటించారు. భారతీయ రైల్వే, భారత్ బెంజ్, ఎల్‌అండ్ టీ, టిఐఐ లాంటి దిగ్గజ కంపెనీలతో కలిసి పనిచేస్తున్నాం. ఇదో గొప్ప విజయం మాకు. ఐదో ప్రొటోటైప్ పాడ్‌ను తయారు చేశాం. దీన్ని 400మీ పొడవైన వాక్యూమ్ ట్యూబ్‌లో ప్రయోగించబోతున్నాం. ఇందులోనూ విజయం సాధిస్తే ఇక నిజమైన ప్రాజెక్టు ట్రయల్స్‌కు వెళ్లడమే.

**నగరాల్ని కలిపేలా...** లూప్ సామర్థ్యాన్ని పెంచేందుకు ఎలక్ట్రో మాగ్నటిక్ సాంకేతికత. బ్రేకింగ్ మెకానిజం. వాక్యూమ్ ట్యూబ్ అంతా మా బృందం సొంతంగా చేసుకున్నవే. మా సత్తాను నిరూపించుకునేందుకు అంతర్జాతీయ పోటీల్లోనూ పాల్గొన్నాం. 2021లో యూరోపియన్ హైపర్‌లూప్ వీక్‌లో మోస్ట్ స్కేలబుల్



డిజైన్ అవార్డు దక్కింది. మాకు. 2022 నెదర్లాండ్స్‌లో జరిగిన పోటీల్లో గ్లోబల్ టాప్-5లో స్థానం సాధించాం. ఈ పోటీలతో ప్రపంచస్థాయి కంపెనీలు, వారి ఆలోచనలు తెలుసుకోగలిగాం. త్వరలో చెన్నై, బెంగూరు మధ్య అరగంట ప్రయాణం సాధ్యం చేయాలనే లక్ష్యంతో ఉన్నాం. ఇలా దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్ని కలిపేలా హైపర్‌లూప్ తేవాలనేది ప్రభుత్వ ఆలోచన. మా కృషిని చూసి ప్రధాని మోదీ చెన్నై వచ్చి మమ్మల్ని మెచ్చుకున్నారు. మీమీద దేశం ఎన్నో ఆశలు పెట్టుకుందని అన్నారు. ఆడపిల్లగా టీమ్‌ను లీడ్ చేస్తున్నందుకు నన్నెంతో గౌరవించారాయన. ఆ క్షణాలు మర్చిపోలేను. నాతో పాటు మరో 7గురు అమ్మాయిలున్నారు బృందంలో. ఈ తరహా పరిశోధనల్లో అమ్మాయిలకు మంచి అవకాశాలున్నాయి. ఎంత కష్టపడితే అన్ని అవకాశాలు. ❑

# పనిలో ఉన్నతంగా ఎదగాలని..




చేసే పనిలో ఉన్నతంగా ఎదగాలని ఎవరికి మాత్రం ఉండదు. అయితే, చాలామంది అమ్మాయిలు చేరిన కొత్తల్లో చూపిన ఉత్సాహం తర్వాత కొనసాగించలేరు. కారణాలు ఏవైనా.. అవాంతరాలు దాటుకుని నాయకత్వ బాధ్యతలు తీసుకునే స్థాయికి ఎదగాలంటారు. కెరియర్ నిపుణులు. అందు కోసమే ఈ సూచనలు చేస్తున్నారు.

- మొదట ఉద్యోగంలో ఉత్సాహంగానే చేరతాం. కానీ, క్రమంగా ఆ ఆసక్తి సన్నగిల్లుతుంది. ఎప్పటికప్పుడు ఉత్సాహంగా ముందు కెళ్లాలంటే కొత్త విషయాలు నేర్చుకోవాలి. మీ రంగంలో అత్యున్నత హోదా ఏదో గమనించుకుని మీ లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి. ఒక్కో మెట్టూ ఎలా ఎక్కాలో తెలుసుకుంటూ ప్రణాళికలు వేసుకుంటే కొత్త విషయాలు నేర్చుకోవాలన్న ఆసక్తి పెరుగుతుంది. మీదైన ప్రణాళికతో ముందుకు సాగగలుగుతారు. ఆ అడుగులే మిమ్మల్ని విజయం వైపు నడిపిస్తాయి.
- ఒక్క రోజులో ఎవరికీ విజయం వచ్చేయదు. దానికి స్వల్ప, దీర్ఘకాలిక ప్రణాళిక ఉండాలి. వాటిని కచ్చితంగా పూర్తి చేయాలన్న పట్టుదల కావాలి. అంతేకాదు. మారే పరిస్థితుల్ని అంచనా వేసుకోగల సమయస్ఫూర్తి, చొరవని అలవరుచుకోవాలి. అప్పుడు ఎవరి తోడూ అవసరం లేకుండానే ముందడుగు వేయగలరు.
- సహోద్యోగుల మధ్య పోటీ వాతావరణం ఉంటుంది. అప్పుడప్పుడూ అసూయ కూడా తొంగిచూస్తుంది. అయినంత మాత్రాన అందరినీ ప్రతికూలంగా చూడటం, చిన్న చిన్న విషయాలకు వాదులాడటం వంటివి వద్దు. ఏదయినా సమస్య ఉంటే దాన్ని వ్యక్తం చేసేటప్పుడు కాస్త సౌమ్యంగా చెప్పగలగాలి. ఎప్పుడూ అవతలివారిలో లోపాలు ఎత్తి చూపడమే కాదు..మంచినీ మెచ్చుకోండి అప్పుడే మీ బంధం బలపడుతుంది.
- మహిళలు సవాళ్లు తీసుకునేందుకు భయపడతారనే అభిప్రాయం చాలామందికి ఉంటుంది. ఆ పరిస్థితిని అధిగమించడానికి మీరే ముందడుగు వేయండి. చొరవ తీసుకోండి. కొత్త విషయాలు తెలుసుకునేందుకు ప్రయత్నించండి. మీకు పనిచేయాలనే ఉత్సాహం పెరుగుతుంది. మీ మార్గంలో మీకెదురైన సమస్యల్ని మెంటార్ సాయంతో సులువుగా అధిగమించొచ్చు. ❑

# ఇన్ఫెక్షన్లతో జాగ్రత్త ...

ఈ కాలం మేనిని తాకే చల్లగాలి.. శరీరాన్ని సేదతీర్చే చినుకులకే కాదు. ఆనారోగ్యాలకీ నెలవే ముఖ్యంగా మనకి వెజైనల్ ఇన్ఫెక్షన్ల బెడద ఎక్కువ. అందుకే.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి.



- జననాంగాల శుభ్రతకు సబ్బు వాడొద్దు. ఇంటిమేట్ వాష్‌లని దొరుకుతున్నాయి. వాటిని తరచూ వాడండి. ఇది చర్మంలోని పిహెచ్ స్థాయులను సమన్వయం చేసి, ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. కాటన్ లోదుస్తులనే వాడండి. సింథటిక్ రకాలు తేమను పీల్చుకోవు. దీంతో ఇన్ఫెక్షన్లకి అవకాశం ఉంటుంది. కాటన్‌వి గాలిప్రసరణ బాగా జరిగేలా చేయడమేకాదు. తేమనీ త్వరగా పీల్చుకుంటాయి.
- నెలసరి సమయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. శానిటరీ ప్యాడ్లను ప్రతి 4-5 గంటకోసారి మార్చుకోవడంతోపాటు తరచూ శుభ్రపరచుకోవాలి. అయితే ముందుగా చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. అప్పుడే బ్యాక్టీరియా వ్యాప్తిని ఆపొచ్చు.
- ఈ కాలం వర్షాలు ఎప్పుడు పలకరిస్తాయో తెలియదు. తడిస్తే.. వెంటనే దుస్తులు మార్చేసుకోండి. ఉబ్బకి చెమటలు పోసినా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఎక్కువసేపు తడితోఉన్న వస్త్రాలూ బ్యాక్టీరియా, వైరస్‌లకు నెలవే. స్నానం చేశాక హడావుడిగా దుస్తులు చుట్టేసుకోక పూర్తిగా తడిపోయేలా తుడుచుకోండి. లేదంటే తేమ దుస్తులను అలాగే పట్టి ఉండి, సూక్ష్మజీవులకు అవాసంగా మారగలవు.
- చినుకుల వేళ త్వరగా దప్పికేయదు. అలాగన ఇనీటిని తాగకుండా ఉండొద్దు. తగినత నీరు తీసుకుంటేనే శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోతాయి. అప్పుడిక యూరిన్ ఇన్ఫెక్షన్ల బెడదా ఉండదు. ❑

# ఓట్స్ ఊతప్పం



కావసలినవి : .. ఓట్స్- అరకప్పు, బియ్యప్పిండి- పావుకప్పు, పెరుగు-రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు-రుచికి సరిపడా, ఉల్లిపాయ ముక్కలు-రెండు టేబుల్ స్పూన్లు, క్యారట్ ముక్కలు- రెండు టేబుల్ స్పూన్లు, టొమాటో తరుగు- రెండు టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి తరుగు, కొత్తిమీర తరుగు-రెండేసి టేబుల్ స్పూన్లు.

**తయారీ :** ముందుగా ఓట్స్‌ను మిక్సీజార్‌లో వేసి పొడి చేసుకోవాలి. 2. ఓట్స్ పొడిలో ఉప్పు, పెరుగు, కొద్దిగా నీళ్లు పోసి గరిటజారుగా కలుపు కోవాలి.,3 పాన్‌పై నూనె వేసి పిండిని మరీ పలుచగా కాకుండా, మందంగా కాకుండా మీడియం దోసెలా వేసుకోవాలి. 4. ఇప్పుడు క్యారట్, పిచ్చిమిర్చి, ఉల్లిపాయ, టొమాటో ముక్కలు, కొత్తిమీర తరుగుని ఒకగిన్నెలో వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. 5. ఊతప్పం ఒకవైపు కాలిన తరువాత క్యారట్ ముక్కల మిశ్రమాన్ని ఊతప్పం మిఒత్తం చల్లుకుని రెండో వైపు కూడా చక్కగా కాల్చుకోవాలి. 6. పిండిమొత్తాన్ని ఇదే విధంగా వేసుకుని ఏదైనా చట్నీతో సర్వ్‌తత చేసుకోవాలి.❑

# మర్యాద ఇచ్చిపుచ్చుకోవాలి..

దంపతుల మధ్య మర్యాద ఇచ్చిపుచ్చుకొనేవిధానాన్ని మొదట్నుంచే అలవరుచుకోవాలంటున్నారు నిపుణులు. ఎదుటివారి కోసం వ్యక్తిగతమైన కొన్ని విషయాలను మాత్రం ఇరువురూ వదులు కోకూడదంటున్నారు.

వైవాహిక బంధంలో భార్యాభర్తలు పరిస్థితులకు తగ్గట్లు సమస్యలను ఆరోగ్యకరమైన విధానంలో సమన్వయం చేసుకోగలగాలి. సమస్య ఏదైనా కొన్నిసార్లు కారణాన్ని విధానం కాదు. ఇలాంటప్పుడు సమస్యను మాత్రమే చూడకూడదు. భాగస్వామి తన వల్ల జరిగిన పొరపాటును ఎదుటివారిపై వేసే ప్రయత్నం వెనుక కారణాన్ని గుర్తించాలి.



ఎదుటివారిపై మరొకరు నెట్టివేస్తుంటారు. సమస్య పెద్దదవుతుందనే భయంతో తమ పొరపాటు లేకపోయినా అవతలివారు దాన్ని స్వీకరిస్తారు. ఇది సరైన దాన్ని ప్రోత్సహించకుండా మృదువుగా ఆ పొరపాటు తమది కాదని అవతలివారికి చెప్పగలగాలి. లేదంటే ఇదే పునరావృతమవుతుంది. అవతలివారు వేసే అర్థరహితమైన నిందలను భరించకుండా ఉండాలంటే మొదట్లోనే మృదువుగా ఖండించి, వాస్తవాన్ని అవతలివారితో ఒప్పించగలగాలి. అప్పుడే దాంపత్యంలో ఒకరికొకరిపై మర్యాద ఉంటుంది.

**త్యాగం...** ఆరోగ్యకరమైన బంధంలో ఇరువురూ ఒకరికోసం మరొకరు త్యాగం చేసే స్థాయిలో ఉంటారు. అయితే కొందరు మాత్రం ఏ విషయనికైనా ఎదుటివారే త్యాగం చేయాలని ఎదురుచూస్తారు. ఇది సరైనది కాదు. ఎంతో ముఖ్యమైన విషయమైతే తప్ప, చిన్నచిన్నవాటికి తమని తాము త్యాగం చేయడానికి ఎదుటివారు సిద్ధపడకూడదు. అలాగే దంపతులు తమ వ్యక్తిగత లక్ష్యాలు, ఆకాంక్షలను వదిలేయకూడదు. ఒకరికొకరు ప్రోత్సహించుకుంటేనే కలకాలం సంతోషంగా ఉండొచ్చు. ❑

# అందానికి బొప్పాయి..



కాలం ఏదయినా చర్మం జిడ్డుగానే కనిపిస్తుంటుంది కొందరికి.. ఇలాంటి వారి మోము మెరిసిపోయేలా చేయడంలో బొప్పాయి ఎంతో కీలకంగా పనిచేస్తుంది. అదెలాగంటే..

- జిడ్డు చర్మతత్వం ఉన్నావారు బొప్పాయి గుజ్జులో రెండు చుక్కల నిమ్మరసం కలిపి ముఖానికి రాసుకుంటే సరి. చర్మంపై మురికి, టాన్ వంటివి తొలగి పోతాయి. ముఖం నిగారిస్తుంది. 2. విటమిన్ సి, ఎతో పాటు మరెన్నో పోషకాలు పుష్కలంగా దొరికే వాటిల్లో బొప్పాయి ఒకటి. జిడ్డు చర్మతత్వం ఉన్నవారు బొప్పాయి ముక్కల్ని కాసేపు ఫ్రిజ్‌లో పెట్టి ఆపై దాంతో సున్నితంగా మర్దన చేస్తే సరి. కాలుష్యం, ఎండ తదితర కారణాలతో కాంతిని కోల్పయిన చర్మం పునరుత్తేజితమవుతుంది.
- బొప్పాయి గుజ్జులో కొద్దిగా తేనెకలిపి ముఖానికి పూతలా వేసుకుని అరగంటయ్యాక కడిగేస్తే చాలు. జిడ్డు తొలగిపోతుంది. మొటిమలూ తగ్గుతాయి.

❑

# గోరింటాకు ఆరోగ్యానికీ మంచిదే..



'గోరింట పూసింది కొమ్మ లేకుండా.. మురిపాల అరచేత మొగ్గ తొడిగి.. 'అన్న చందంగా మహిళల చేతుల్లో గోరింటాకు విరబూస్తుంది. పండుగలు, వేడుకల్లో అతివల చేతులు, కాళ్లు గోరింటాకుతో నిండిపోయి, పండిపోతాయి. ఇంక ఆషాడ మాసంలో చాలామంది తమ చేతులకు, పాదాలకు గోరింటాకు పెట్టుకోవడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. ఆషాఢంలో వచ్చే వాతావరణ మార్పుల ప్రభావం శరీరంపై పడకుండా ఉండి.. ఎలాంటి చర్మ వ్యాధులు రాకుండా చేసేందుకు గోరింటాకు ఎంతగానో ఉపకరిస్తుంది. అంతేకాదు.. దీనిలో పలు ఆరోగ్య రహస్యాలు సైతం దాగున్నాయకని చెబుతున్నారు నిపుణులు.

**ఈ సమస్యలకు చెక్...**

- కాలేయ సంబంధిత సమస్యల్ని నివారించడానికి, కామెర్ల వ్యాధి చికిత్సకు గోరింటాకు చెట్టు బెరడును ఉపయోగిస్తారు.
- చర్మంపై వచ్చే అలర్జీలను తొలగించడానికి గోరింటాకు ఉపయోగపడుతుంది.
- గోరింటాకు చేతులకు పెట్టుకోవడం వల్ల.. ఇది శరీరంలో ఉండే అధిక ఉష్ణోగ్రతను గ్రహిస్తుంది. ఫలితంగా శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉంటుంది.
- కొంతమంది చేతులు నీళ్లలో ఎక్కువగా నానడం వల్ల గోళ్లలో పుండ్లలా తయారవుతుంటాయి. ఇలాంటి ఇన్ఫెక్షన్లను దూరం చేయడానికి గోరింటాకు బాగా ఉపయోగపడుతుంది.
- గాయలైనప్పుడు, ఆటలమ్మ వ్యాధి సోకినప్పుడు శరీరంపై మచ్చలు ఏర్పడతాయి. వీటిని పోగొట్టడానికి కూడా గోరింటాకు మంచి ఔషధంగా పని చేస్తుంది.
- పూర్వకాలంలో గోరింటాకును వివిధ ఆరోగ్య సమస్యలకు ఔషధంగా వాడేవారు. ఉదాహరణకి.. తలనొప్పి, కడుపునొప్పి, కాలిగాయాలు.. ఇలా ఏ సమస్య అయినా సరే. ఆ పదేశంలో గోరింటాకుపేస్ట్‌ను రాసేవారు. దీంతో క్రమంగా నొప్పి క్షీణించి సమస్య తగ్గిపోయేది. ఇది సహజసిద్ధమైంది కాబట్టి ఎలాంటి దుష్ప్రభావాలు కూడా ఉండవు.
- శరీరంలో ఏర్పడే వేడి గడ్డలను తగ్గించడంలోనూ గోరింటాకు తోడ్పడుతుంది.



## గోరింట ఎర్రగా పండాలంటే..

- గోరింటాకుని రుబ్బేటప్పుడు కొంచెం చక్కెర, రెండు లవంగాలు వేయాలి. రుబ్బిన తర్వాత ఆ మిశ్రమానికి నాలుగైదు చుక్కల యూకలిప్టస్ ఎసెన్షియల్ ఆయిల్ కలిపి పక్కన పెట్టాలి. ఓ అరగంట అయ్యాక గోరింటాకు పెట్టుకుంటే ఎర్రగా పండుతుంది.
- అలాగే పెట్టుకున్న గోరింటాకు ఆరిపోయిన తర్వాత చక్కెర నిమ్మరసం కలిపిన మిశ్రమంలో ముంచి దూదితో చేతిపైన అద్దాలి. అదేవిధంగా పెనంపై కొద్దిగా ఇంగువ వేడి చేసి, ఆ పొగను చేతలకు తగలనిచ్చినా గోరింటాకు ఎర్రగా పండుతుంది.
- ఇక గోరింటాకు తీసేశాక లవంగ నూనెను చేతికి రాసుకోవడం వల్ల కూడా చక్కగా పండుతుంది.❑

## చెలి చిట్కా



వంటింటిని శుభ్రపరచడానికి రసాయనాలతో కూడిన క్లీనర్లే అవసరం లేదు. కాస్త వైట్ వెనిగర్ చల్లి శుభ్రమైన వస్త్రంతో తుడిచినా మురికి, సూక్ష్మక్రిములు దూరమవుతాయి. ❑

## ఆధ్యాత్మికం

# సజ్జనులను రక్షించుటకు..




ధర్మము క్షీణించినపుడు, అధర్మము వృద్ధి చెందినప్పుడు, సజ్జనులను రక్షించుటకు, దుర్మార్గులను వినాశమొనర్చుట కొరకు ప్రతి యుగములో నేను అవతరిస్తాను అని శ్రీకృష్ణపరమాత్ముడు చెప్పినట్లు భగవద్గీత 4వ ఆధ్యాయనం 7,8 శ్లోకాల ద్వారా తెలుస్తుంది. ప్రతి యుగంలో లక్షల సంవత్సరాలుంటాయని మన పురాణాలు చెబుతాయి. ప్రపంచంలో లక్షల ఊర్లుండటం నిజం. ప్రతి గ్రామంలో ప్రతి సమయంలో ఏదీ ఒక దుర్మార్గుడుండటం, ప్రజలను పీడించటం నిత్యమూ చూస్తూనే ఉన్నాము. అంటే ఒక యుగంలో లక్షలమంది కాదు, కోట్ల మంది దుష్ట జనులు పుట్టి, ధర్మాన్ని మంటగలిపి, జనాన్ని పీడించి నూరేండ్లు జీవించి ఆ తర్వాత చస్తున్నారన్నమాట. మొత్తం యుగంలో ఎక్కడో ఒక్కచోట ఒక్క దుర్మార్గుడుంటే ఆ ప్రత్యేక సమయంలో ఆ దుర్మార్గుడిని సంహారించి సాధుజనులను సంరక్షించటానికి భగవంతుడు నరుని రూపంలో నరసింహుని రూపంలోనే అవతరిస్తే సరిపోతుంది. మరి ఇప్పుడు పల్లె పల్లెలో, దిన దినమూ దుర్మార్గుడు రెచ్చిపోతుంటే భగవంతుడు అలా అవతరించి అంతమొందించటం సాధ్యమా? అట్లని భగవద్గీతను తప్పని అనగలమా? మనిషి రూపంలోనే ఆయన అవతరించాల్సిన పని లేదు. రోగాల రూపంలో, ప్రమాదాల రూపంలో, ప్రకృతి వైపరీత్యాల రూపంలో, కరువు కాటకాల రూపంలో ఆయన తన పనిని తాను నిత్యమూ, వేలమందిని అంతమొందిస్తూనే ఉన్నాడన్నది ప్రత్యక్షముకదా. చేసుకొన్నవానికి చేసుకొన్నంత అన్నట్టు ఆయన నిష్పక్షపాతంగా కర్మఫలాన్ని అందిస్తూనే ఉన్నాడు. కర్మఫల రూపంలో ప్రత్యక్షమై ఎప్పటికప్పుడూ, ఎక్కడికక్కడ సజ్జనులకు సత్ఫలితాన్ని, దుష్టులకు దుష్ఫలితాన్ని ఇవ్వటం జరుగుతూనే ఉన్నది. ఆ దేవుడు ఎప్పుడో అవతరిస్తాడట. అంతదాక మనముంటేగా! అని దుర్మార్గులు విర్రవీగరాదు సజ్జనులు నిరాశ చెందరాదు. అందరూ జాగరూకత కలిగి జీవించాలి.

- రాచమడుగు శ్రీనివాసులు.

ఆట

# హర్మన్‌ప్రీత్ మ్యాచ్ ఫీజులో 75% కోత

## అంపైర్లను విమర్శించిన భారత్ మహిళా కెప్టెన్‌పై కఠిన చర్యలు తీసుకున్న ఐసిసి




**ముంబయి, జులై 24:** బంగ్లాదేశ్ మూడో వన్డేలో తనను ఎల్‌బిడబ్ల్యుగా ఔటిచ్చిన అంపైర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బ్యాట్‌తో స్టంప్స్‌ను కొట్టిన భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌పై ఐసిసి కఠిన చర్యలు తీసుకుంది. ఆ మ్యాచ్‌లో అంపైరింగ్ చెత్తగా ఉందంటూ బహిరంగంగా మాట్లాడటాన్ని తీవ్రంగా పరిగణించింది. హర్మన్ మ్యాచ్ ఫీజులో 75 శాతం కోత విధించింది. క్రమశిక్షణ ఉల్లంఘన కింద మూడు డీమెరిట్ పాయింట్లను భారత కెప్టెన్ ఖాతాలో జమచేస్తున్నట్లు ఐసిసి ప్రకటించింది. దాంతో ఆమెపై నిషేధం కత్తి వేలాడుతోంది. రాబోయే 24 నెలల్లో మరో డీమెరిట్ పాయింట్ హర్మన్ ఖాతాలో చేరితే ఒక టెస్టు మ్యాచ్ లేదా రెండు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడకుండా ఆమెపై నిషేధం వేటు పడుతుంది. ఇరు జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ టై అయింది. దాంతో మూడు వన్డేల సిరీస్‌ను ఇరు జట్టు పెంచుకున్నాయి. అయితే అంపైరింగ్ నాసిరకంగా ఉందని మ్యాచ్ తర్వాత జరిగిన ప్రెజెంటేషన్ సెర్మనీలో హర్మన్ చెప్పడం చర్చనీయాంశమయింది. అలాగే ఇరు జట్ల క్రికెటర్లు ట్రోఫీతో ఫొటోలు దిగుతుండగా అంపైర్లను కూడా పిలవండి. వాళ్లు కూడా మీ జట్టులో భాగమే అంటూ బంగ్లాదేశ్ కెప్టెన్ నిగర్ సుల్తానాతో అనడం విమర్శలకు తావిచ్చింది. హర్మన్ మాటలకు నొచ్చుకున్న నిగర్ అసహనంతో తమ క్రికెటర్లను డ్రెస్సింగ్ రూమ్‌కి తీసుకెళ్లింది.

# 146 యేళ్ల టెస్ట్ చరిత్రలో ఒకే ఒక్కడు

## రోహిత్ అరుదైన ఘనత!



**న్యూఢిల్లీ:** భారత కెప్టెన్ రోహిత్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. విండీస్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అదరగొట్టాడు. మొదటి టెస్టులో సెంచరీ, ఇప్పుడు రెండో టెస్టులోని రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు బాదాడు. ఈ క్రమంలో అరుదైన ఘనత తను తన ఖాతాలో వేసుకున్నాడు. వరుసగా 30 ఇన్నింగ్స్‌ల్లో డబుల్ స్కోరు చేసిన తొలి బ్యాటర్లగా రికార్డు సృష్టించాడు. ఇప్పటి వరకు ఈ జాబితాలో శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్ధనె ఉండేవాడు. అతడు వరుసగా 29 ఇన్నింగ్స్‌ల్లో రెండంకెల స్కోరు నమోదు చేశాడు. ఇప్పుడా రికార్డును రోహిత్ అధిగమించాడు.

విండీస్‌తో టెస్టు సిరీస్‌కు ముందు రోహిత్ శర్మ డబ్ల్యుటిసి ఫైనల్, ఆసీస్‌తో బోర్డర్, గవాస్కర్ ట్రోఫీ ఇలా వరుసగా టెస్టులు ఆడాడు. గత 30 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో అతడి స్కోర్లు 12, 161, 26, 66, 25, 49, 34, 30, 36, 12, 83, 21, 19, 59, 11, 127, 29, 15, 46, 120, 32, 12, 35, 15, 43, 103, 80 57 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, అయిదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి అద్భుతమైన భాగస్వామ్యాలను నిర్మిస్తున్నాడు. వీరిద్దరూ కలిసి విండీస్‌పై 466 పరుగులను జోడించారు. అంతర్జాతీయంగా ఇది మూడో అత్యధిక ఓపెనింగ్ పార్టనర్‌షిప్ కావడం విశేషం. దక్షిణాఫ్రికా ఆటగాళ్లు గ్రేమ్‌స్మిత్, నీల్ మెకంజీ 2008లో బంగ్లాపై 479 పరుగులు జోడించారు. అత్యుత్తమ సగటుతో పరుగులు సాధిస్తున్న అయిదో ఓపెనర్‌గానూ రోహిత్ శర్మ నిలిచాడు.

టెస్టుల్లో కనీసం 1000కి పైగా పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా టాపర్ కావడం గమనార్హం. వెస్టిండీస్‌తో రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత్ కేవలం 24 ఓవర్లలోనే 181, 2 స్కోరు సాధించి డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ కూడా బజ్‌బాల్ క్రికెట్ బాటలోకి వచ్చిందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడగా అభిమానులు మాత్రం అది బజ్‌బాల్‌కాదు ద్రవ్‌బాల్‌గా అభివర్ణించారు. కోచ్ మెక్‌కల్లమ్ మార్గనిర్దేశంలో ఇంగ్లాండ్ దూకుడుగా ఆడటంతో దానికి బజ్‌బాల్ క్రికెట్‌గా పేరొచ్చింది. అయితే భారత్ జట్టుకు ప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ఉండటంతో విండీస్‌పై దూకుడైన ఇన్నింగ్స్‌ను అభిమానులు ద్రవ్‌బాల్‌గా పేర్కొంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పెట్టారు.

# సిఎస్‌కె తదుపరి కెప్టెన్ అతనే

## -అంబటిరాయుడు



**న్యూఢిల్లీ:** చెన్నై సూపర్‌కింగ్స్ తదుపరి కెప్టెన్ రుతురాజ్‌గైక్వాడ్ అని ఆ జట్టు మాజీ ప్లేయర్, తెలుగు తేజం అంబటిరాయుడు అన్నాడు. ప్రస్తుత చెన్నై జట్టులో ధోనీ వారసుడిగా జట్టును నడిపించే సత్తా అతనికే ఉందని చెప్పాడు. అయితే ధోనీ మరో సీజన్ ఆడే అవకాశం ఉందని, ఆ తర్వాతనే రుతురాజ్ గైక్వాడ్‌కు సారథ్య బాధ్యతలు దక్కే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాయుడు సిఎస్‌కెకు సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. నాకు తెలిసి ధోనీ భాయ్ మరో సీజన్ ఆడుతాడు. కాబట్టిచెన్నై సూపర్‌కింగ్స్ భవిష్యత్తు సారథి ఎవరు? అనే చర్చ అనవసరం. కానీ ఫ్యూచర్‌లో చెన్నై సారథ్య పగ్గాలను రుతురాజ్ గైక్వాడ్ అందుకోవచ్చు. ఇప్పటికే ధోనీ కెప్టెన్సీలో అతను నాలుగు సీజన్లు ఆడాడు. దేశవాళీ టోర్నీల్లోను కెప్టెన్‌గా సత్తా చాటుతున్నాడు. అతనిలో అసాధారణమైన టాలెంట్ ఉంది. నాకు తెలిసి సిఎస్‌కెను మరో పదేళ్లపాటు నడిపించగల సత్తా రుతురాజ్ గైక్వాడ్‌కు మాత్రమే ఉంది. త్వరలోనే రుతురాజ్ గైక్వాడ్ టీమిండియా మూడు ఫార్మాట్ల ప్లేయర్‌గా ఎదుగుతాడు. రుతురాజ్ గైక్వాడ్‌లో నాయకత్వ లక్షణాలు ఉన్నాయని బిసిసిఐ కూడా గుర్తించింది. ఆసియా క్రీడల్లో రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా సక్సెస్ అయితే, సిఎస్‌కె ఫ్యూచర్ కెప్టెన్ రేసులో మిగిలిన అందరినీ అతను దాటేస్తాడు అని రాయుడు అభిప్రాయపడ్డాడు. వెస్టిండీస్ పర్యటనకు ఎంపికైన రుతురాజ్ గైక్వాడ్ తుది జట్టులో మాత్రం చోటు దక్కించుకోలేకపోయాడు. బ్యాకప్ ప్లేయర్‌గా బెంచ్‌కే పరిమితమమయ్యాడు. పరిమిత ఓవర్ల సిరీస్‌లో అతనికి చోటు దక్కలేదు. అయితే ఆసియా గేమ్స్‌లో పాల్గొనే భారత జట్టుకు రుతురాజ్‌ను బిసిసిఐ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. ఈ టోర్నీలో రుతురాజ్ సత్తా చాటితే ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్సీ కూడా అందుకోనున్నాడు. భారత జట్టులో కూడా చోటు దక్కించుకోనున్నాడు. కుడిచేతి వాటం బ్యాటర్ కావడంతోనే రుతురాజ్ వెస్టిండీస్‌తో టీమిండియా తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. ధోనీకి బ్యాకప్ కెప్టెన్‌గా తీర్చిదిద్దాలని బెన్ స్టోక్స్‌ను కొనుగులో చేసినా ఐపిఎల్ 2023 సీజన్‌లో అతను అట్టర్‌ఫ్లాప్ అయ్యాడు. ఐపిఎల్ 2022 సీజన్‌లో రవీంద్రజడేజా కెప్టెన్సీ ఒత్తిడిని తట్టుకోలేకపోయాడు. ఈ క్రమంలోనే రుతురాజ్ గైక్వాడ్ తదుపరి కెప్టెన్ అవుతాడనే ప్రచారం జరుగుతోంది.




# ఫ్లాట్ పిచ్‌పై 5 వికెట్లు తీయడం పట్ల సిరాజ్ స్పందన

**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో రెండో టెస్టులో టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్ 5 వికెట్లు తీయడం తెలిసిందే. ఒకప్పుడు వెస్టిండీస్‌లో పిచ్‌లు బౌలర్లకు స్వర్గధామం అనదగ్గ విధంగా ఉండేవి. ప్రస్తుతం కరీబియన్ దీవుల్లోని పిచ్‌లు జీవంలేక నిస్సారంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండో టెస్టుకు వేదికగా నిలుస్తున్న ట్రినిడాడ్ పిచ్ కూడా ఆ కోవలోకే వస్తుంది. అలాంటి ఫ్లాట్ పిచ్‌పై నిప్పులు చెరిగే బౌలింగ్ చేసిన హైదరాబాదీ ఫాస్ట్ బౌలర్ సిరాజ్ విండీస్ లోయరార్డర్‌ను హడలెత్తించాడు. తన ప్రదర్శనపై సిరాజ్ సంతృప్తి వ్యక్తం చేశాడు. నాలుగో రోజు ఆట ముగిసిన అనంతరం సిరాజ్ మాట్లాడుతూ ఫ్లాట్‌గా ఉన్న పిచ్‌పై 5 వికెట్లు తీయడం చాలా కష్టం అని, అయితే తాను ఫిట్‌గా ఉండటంతో మరింత మెరుగ్గా బౌలింగ్ చేయగలిగానని వివరించాడు. తాను ఇంత ఫిట్‌గా ఉండటానికి కారణం ఫిట్‌నెస్ ట్రైనర్ సోహెమ్ దేశాయ్ అని తెలిపాడు. తాను మ్యాచ్‌కు తగిన విధంగా ఫిట్‌గా ఉండేలా చూసుకునే బాధ్యత దేశాయ్‌దేనని సిరాజ్ పేర్కొన్నాడు. తాను విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీయడం వెనుక అతడి శ్రమ కూడా ఉందని తెలిపాడు. బౌలర్లకు సహకరించని పిచ్‌లపై బౌలింగ్ చేయడాన్ని తాను సవాల్‌గా భావిస్తానని, విండీస్‌పై వికెట్ టు వికెట్ బౌలింగ్ చేశానని, అది సత్ఫలితాలను ఇచ్చిందని సిరాజ్ వెల్లడించారు.

# రిషబ్ పంత్ ఫిట్‌నెస్‌పై ఇషాంత్ కీలక వ్యాఖ్యలు!



**డొమినికా:** గతేడాది రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన రిషబ్ పంత్ వేగంగా కోలుకుంటున్నాడు. మెకాలికి శస్త్రచికిత్స అనంతరం సొంతంగా బరువులు ఎత్తడం, స్టిక్ అవసరం లేకుండా నడవడం చేస్తున్నాడు. ఈ వీడియోలను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే భారత జట్టులోకి పంత్ వస్తాడని అభిమానులు భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో టీమిండియా సీనియర్ ఆటగాడు, ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ ఇషాంత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇచ్చే ఐపిఎల్ సీజన్ నాటికి పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించి ఆడటం కష్టమేనని వ్యాఖ్యానించాడు. రిషబ్ పంత్ వచ్చే ఐపిఎల్ సీజన్‌లో బరిలోకి దిగడం కష్టమే. ఎందుకంటే అతడికేమీ చిన్న గాయం కాలేదు. అదొక భారీ ప్రమాదం. అతడు కోలుకుని బ్యాటింగ్, వికెట్ కీపింగ్, పరుగెత్తడం అంతేలికేంకాదు. అయితే పంత్ రెండో సర్జరీకి వెళ్లకపోవడం మంచిదైంది. అలా జరిగి ఉంటే మరింత కాలం క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు కొద్దికొద్దిగా కోలుకుంటున్న పంత్ ప్రపంచకప్‌లో ఆడటం కష్టమే. వచ్చే ఏడాది జరగనున్న ఐపిఎల్ నాటికి ఫిట్‌నెస్ సాధిస్తే అద్భుతమే అవుతుంది అని ఇషాంత్ తెలిపాడు. రిషబ్‌పంత్ గాయపడటంతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను డేవిడ్ వార్నర్ నడిపించాడు. వార్నర్ ఫర్వాలేదనిపించినా ఆ జట్టు పేలవ ప్రదర్శనతో విమర్శలపాలైంది. దీంతో పాయింట్ల పట్టికలో ఢిల్లీ 9వ స్థానంతో సరిపెట్టుకుంది. దీంతో వచ్చే ఏడాది కూడా పంత్ అందుబాటులోకి రాకపోతే ఢిల్లీకి కష్టాలు తప్పవు అంటూ అభిప్రాయడ్డాడు.

# ఇపిఎఫ్ఒ వడ్డీరేటు 8.15%

**న్యూఢిల్లీ, జులై 24:** ఉద్యోగుల నిధి ఖాతాల్లో ఉండే సొమ్ముపై ఇచ్చే వడ్డీరేటు ఖరారైంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 8.15శాతం వడ్డీ ఇవ్వాలని సెంట్రల్ బోర్డ్ ట్రస్టీ (సిబిటి) తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు ఇపిఎఫ్ఒ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.15 శాతం వడ్డీ ఇవ్వాలని ఈ యేడాది మార్చిలో ఇపిఎఫ్ఒ సెంట్రల్ బోర్డ్ ట్రస్టీ నిర్ణయం తీసుకుంది. 2021-22లో ఇచ్చిన 8.10శాతంతో పోలిస్తే ఇది 0.05శాతం అధికం. ఈ నిర్ణయాన్ని సిబిటి కేంద్ర ఆర్థిక శాఖకు పంపించింది. తాజాగా ఆర్థికశాఖ కూడా ఇందుకు అనుమతించడంతో వడ్డీరేటుపై ఇపిఎఫ్ఒ ప్రకటన చేసింది. కేంద్రం నుంచి ఆమోదం లభించడంతో ఇపిఎఫ్ఒ ఫీల్డ్ అధికారులు త్వరలోనే ఈ వడ్డీ మొత్తాన్ని కోట్ల మంది చందాదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. 2022 మార్చిలో ఇపిఎఫ్‌పై వడ్డీరేటును నాలుగు దశాబ్దాల కనిష్టస్థాయికి తగ్గించిన విషయం విదితమే. 8.5శాతంగా ఉన్న వడ్డీ రేటును 2021-22 యేడాదికి 8.1శాతానికి తగ్గించాఇంది. 1977-78 ఆర్థిక సంవత్సరంలో 8శాతం వడ్డీ ఇవ్వగా, ఆ తర్వాత 2021-22 యేడాదిదే అత్యంత తక్కువ వడ్డీరేటు. 2015-16 ఆర్థిక సంవత్సరానికి ఇపిఎఫ్ వడ్డీరేటు 8.8శాతం ఉండగా, అప్పటి నుంచి ఒక్క యేడాది మినహా వడ్డీరేటు క్రమంగా తగ్గించారు. తాజాగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి వడ్డీరేటును స్వల్పంగా పెంచడం విశేషం.




# రుణ వసూళ్లలో సున్నితత్వం అవసరం: నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జులై 24:** రుణాలు తిరిగి వసూలుచేసే విషయంలో రుణ గ్రహీతల పట్ల సున్నితంగా వ్యవహరించాలని బ్యాంకులకు సూచించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు, ప్రైవేట్ రంగ బ్యాంకులకూ ఈ నిబంధన వర్తిస్తుందన్నారు. పార్లమెంట్‌లో శూన్య గంటలో ఓ సభ్యుడు లేవనెత్తిన ప్రశ్నకు ఈ మేరకు నిర్మలా సీతారామన్ సమాధానం ఇచ్చారు. చిన్న మొత్తంలో రుణాలు తీసుకుని చెల్లించని వారి విషయంలో బ్యాంకులు కఠినంగా వ్యవహరిస్తున్నాయంటూ శివసేన ఎంపి ధైర్యశీల్ శంబాజీరావు లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందో సమాధానం చెప్పాలన్నారు. దీనిపై మంత్రి కలగజేసుకుని ఇది చాలా సున్నితమైన అంశం. కొన్ని బ్యాంకులు రుణ వసూళ్ల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందుకే ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు అలా వ్యవహరించొద్దని చెప్పాం. రుణాన్ని తిరిగి వసూలు చేసే విషయంలో మానవత్వంతో సున్నితంగా వ్యవహరించాలని సూచించాం' అని నిర్మలా సీతారామన్ అన్నారు. ఎంపి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి భగవంత్ ఖరాడ్ సమాధానం ఇచ్చారు. రుణాలకు ఏ వడ్డీ విధించాలన్నది బ్యాంకు బోర్డులు నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోబోదని చెప్పారు. పేదలు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా పిఎం స్వనిధి యోజక పథకం కేంద్రం అమలుచేస్తోందని గుర్తు చేశారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, జులై 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, వడ్డీరేట్ల నిర్ణయంపై అంతర్జాతీయంగా కేంద్ర బ్యాంకులు ఈ వారంలోనే సమావేశం కానుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. ముఖ్యంగా మన మార్కెట్లో ఐటిసి, రిలయన్స్, బ్యాంకు షేర్లలో అమ్మకాలు జోరందుకోవడంతో కూడా సూచీలు నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 299.48 పాయింట్లు క్షీణించి 66,384.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 72.65 పాయింట్లు క్షీణించి 19,672.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.82గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రాఅండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్‌మహీంద్రా, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రముఖ వ్యాపార సంస్థ ఐటిసి తన హోటల్ వ్యాపారాన్ని వేరు చేస్తూ కొత్తగా ఐటిసి హోటల్స్ సంస్థను నెలకొల్పింది. ఈ మేరకు జులై 24 సోమవారం బోర్డు డైరెక్టర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. హోటళ్లు, హాస్పిటాలిటీ వ్యాపా రాన్ని ఇకపై ఐటిసి హోటల్స్ లిమిటెడ్ పేరిట నిర్వ హించనున్నారు. ఈ సంస్థకు దేశవ్యాప్తంగా 70కిపైగా ప్రాంతాల్లో 120 హోటళ్లు ఉన్నాయి. వ్యాపార విభజన నేపథ్యంలో ఐటిసి షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది.


# దివాలా కేసు ఎదుర్కొంటున్న కాఫీ డే

**బెంగళూరు, జులై 24:** బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ కాఫీ రిటైల్ చైన్ కేఫ్ కాఫీడే ఇబ్బందులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా సిద్ధార్థ కంపెనీ మరో చిక్కుల్లో పడింది. కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ పరిస్థితి 2019 నుంచి దిగజారింది. కేఫ్ కాఫీ డే చైన్ ఆపరేటర్ అయిన కాఫీ డే గ్లోబల్ కార్పొరేట్ దివాలా తీసినట్లుగా గత వారం అంగీకరించింది. ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం ఇండస్ ఇండ్ బ్యాంకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేయడంతో ఇది జరిగినట్లు ఒక నివేదిక వెల్లడించింది. జనవరిలో సెబి నిధుల మళ్లింపుపై రూ.26 కోట్ల భారీ పెనాల్టీ విధించిన విషయం విదితమే. దివాలాకోర్టు బెంగళూరు బెంచ్ కార్పొరేట్ దివాలాకోసం కంపెనీని అంగీకరించింది. రెండు వారాల క్రితం కంపెనీ తన ఆర్థిక పరిస్థితి గురించి స్టాక్ మార్కెట్లకునివేదించింది. బ్యాంకులు, ఇతర రుణదాతలకు రూ.220,.48 కోట్లు బకాయిలు ఉన్నాయని పేర్కొంది. ఇందులో కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ రూ.189.70 కోట్లు చెల్లించడంలో విఫలం కాగా, ఇదే సమయంలో కంపెనీ ఇప్పటి వరకు రూ.5.78 కోట్ల వడ్డీని చెల్లించలేకపోయింది. 2019లో దాని వ్యవస్థాపకుడు విజి సిద్ధార్థ మరణించినప్పటి నుంచి కంపెనీ ఇబ్బందుల్లో వ్యాపారాన్ని ముందుకు తీసుకెళుతోంది. అయినప్పటికీ కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఇప్పటికీ డిఫాల్ట్ నుంచి కోలుకోలేక పోయింది. తమ ఆస్తుల్లో కొన్నింటిని విక్రయించి రానున్న రోజుల్లో చెల్లింపులు చేస్తామని, బాకీ ఉన్న రుణాన్ని తగ్గించుకుంటామని కంపెనీ చెబుతోంది. అయితే దివాలాకు సంబంధించి ఇప్పటి వరకు కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.




# పెరగనున్న నందిని పాల ధరలు

**బెంగళూరు, జులై 24:** కర్ణాటకలో పాల ధరలు ఆగస్టు 1 నుంచి పెరగనున్నాయి. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్) బృందం అండ్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మధ్య జరిగిన సమావేశం తర్వాత ప్రముఖ పాల బ్రాండ్ నందిని ధరలు లీటరుకు రూ.3 పెంచాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉత్పత్తి వ్యయం పెరుగుతున్న కారణంగా పాల ధరలను పెంచాల్సి వచ్చినట్లు కెఎంఎఫ్ ప్రతినిధి తెలిపారు. కెఎంఎఫ్ చైర్మన్ భీమా నాయక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రభుత్వానికి చేసిన అభ్యర్థనను ఆమోదించింది. కావున కొత్త ధరలు ఆగస్టు 1, 2023 నుంచి అమల్లోకి రానున్నాయి. ధరల పెరుగుదల కేవలం



పాలకు మాత్రమే వర్తిస్తుందని, పెరుగు, ఇతర పాల పదార్థా లకు వర్తించే అవకాశం లేదని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో నందిని టోన్డ్ మిల్క్ ధర రూ.39గా ఉండగా, ఆగస్టునుంచి ఇది రూ.42కి చేరుతుంది. పాలపొడి ధరలు కూడా పెంచాలన్న బృందం విజ్ఞప్తిని ప్రభుత్వం తిరస్కరించినట్లు తెలిసింది. ధరల పెరుగుదల వల్ల పాడి పరిశ్రమ కూడా అదనపు ఆదాయాన్ని పొందుతుందని ప్రభుత్వం భావిస్తోంది. కాగా ఇది ప్రజలమీద ఎలాంటి ప్రభావం చూపిస్తుందనేది తెలియాల్సి ఉంది.

# వాణిజ్యం

## జిఎంఆర్‌కు రూ.7,593కోట్ల స్మార్ట్‌మీటర్ ప్రాజెక్ట్

**న్యూఢిల్లీ,జులై 24:** జిఎంఆర్ గ్రూప్‌నకు ఉత్తర ప్రదేశ్ నుంచి కీలక స్మార్ట్‌మీటర్ల ప్రాజెక్ట్ దక్కింది. జిఎంఆర్ పవర్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ అనుబంధ సంస్థ జిఎంఆర్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ రూ.7,593 కోట్ల విలువైన ఈ స్మార్ట్‌మీటర్ ప్రాజెక్ట్‌ను దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల పునర్వ్యవస్థీకరణకార్యక్రమం కింద (ఆర్‌డిఎస్‌ఎస్) ఈ ప్రాజెక్ట్ లభించింది. ఇందులో భాగంగా మొత్తం 75.69 లక్షల ప్రీపెయిడ్ మీటర్లను జిఎంఆర్ గ్రూప్ అమర్చాల్సి ఉంటుంది. యుపిలోని దక్షిణాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్, పూర్వాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్ డిస్కమ్‌ల పరిధిలో స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు జిఎంఆర్‌కు కాంట్రాక్టు దక్కింది. డిఎఫ్‌ఒఒటి (డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) ప్రాతిపాదికన ఈ ప్రాజెక్ట్ కింద వినియోగదారుల ఇళ్లకు ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్లను అమర్చడంతో పాటు వాటి నిర్వహణ బాధ్యతలు జిఎంఆర్ చూడాల్సి ఉంటుంది. ఈ రెండు డిస్కమ్‌ల పరిధిలో 22 జిల్లాలున్నాయి. అందులో వారణాసి, ప్రయగ్‌రాజ్, ఆగ్రా, మధుర, అలీగఢ్ వంటి కీలక ప్రదేశాలు ఉన్నాయి.

## మరో బ్యాంకు లైసెన్స్ రద్దు

**న్యూఢిల్లీ, జులై 24:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల మహారాష్ట్ర, కర్ణాటక బ్యాంకుల బ్యాంకింగ్ లైసెన్సులను రద్దు చేసినట్లు అధికారికంగా ప్రకటించిన విషయం విదితమే. అయితే ఇప్పుడు తాజాగా ఉత్తరప్రదేశ్ కేంద్రంగా పనిచేస్తున్న 'యునైటెడ్ ఇండియా కోఆపరేటివ్ బ్యాంకు' లిమిటెడ్ బిజ్నోర్ లైసెన్స్ క్యాన్సిల్ చేసినట్లు తెలిసింది. నివేదిక ప్రకారం, 'యునైటెడ్ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ బిజ్నోర్' వద్ద తగినంత మూలధనం లేని కారణంగా లైసెన్స్ క్యాన్సిల్ చేసినట్లు ప్రకటించింది. బ్యాంకు ప్రస్తుతం డిపాజిటర్లకు డబ్బు ఇచ్చే పరిస్థితిలో లేదని ఆర్‌బిఐ తెలిపింది. ఈ సమయంలో కస్టమర్లుతప్పకుండా ఆందోళన చెందే అవకాశం ఉంటుంది. కావున బ్యాంకింగ్ కార్యకలాపాలకు అనుమతిస్తే కస్టమర్ల మీద ప్రభావం చూపే అవకాశం లేదని సంబంధిత సంస్థ నివేదించింది. కాగా ఆర్‌బిఐ ఈ బ్యాంకులో ఎవరూ డిపాజిట్ చేయకూడదని సూచించింది. బ్యాంకు అందించిన డేటా ప్రకారం, ఇప్పటికి 99.98 శాతం మంది కస్టమర్లు డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డిఐసిజిఐ) నుంచి తమ పూర్తి మొత్తం తీసుకునే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.